ఆంధ్ర సచిత్ర వారపత్రిక



31 మే-6 జూన్, '85

రు. 2/-


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
THE REFRESHING SOAP
గులాబి మఱియు అకుపచ్చ
రంగులలో లభించును.
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ



జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికి, చల్లదనానికీ, దానికదే సాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి

రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును



ముఖచిత్రం

3-9 ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం నటి శ్రీదేవి మా హృదయాల్ని రంజింప చేసింది

జిట్టా మణిమాల, జిట్టా రమణిమోహన్, కడప

ముఖచిత్రం

"శ్రీదేవి ముఖచిత్రం'తో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది

పీరంశెట్టి శ్రీనివాస్, గణపవరం

బాగుంది

'చిరంజీవి" ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో "బాధ్యత" కథ చాలా బాగుంది రచయిత్రి కాకాని కమల గారికి అభినందనలు

ఆచంటి శ్రీవల్లీదేవి, పొందూరు

కథలు

12-4-85న వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రికలో కాకాని కమలగారు వ్రాసిన బాధ్యత కథ అమర్‌మోహన్ వ్రాసిన రమ్య కథ చాల బావున్నవి.

బి. వి. రమణమ్మ, విశాఖపట్నం

సీరియల్స్


ది 3-9-85 తేది సంచికపై నటి "శ్రీదేవి" ముఖచిత్రం చాలా బాగుంది "మల్లిక" సీరియల్ నన్ను మొదట్లోనే ఆకట్టుకుంది రచయిత్రి "యార్లగడ్డ కిమీర' గార్కి నా అభివందనలు

యర్రబోలు చిట్టిబాబు, ఆకివీడు

* * *

3-9 మే శ్రీదేవి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక రమణీయముగా ఉన్నది 'మల్లిక' సీరియల్ ప్రారంభంలోనే మమ్మల్ని ఆకట్టుకొన్నది అమెరికాలో విషయాలు చక్కగా వివరించారు. రచయిత (త్రి) యార్లగడ్డ కిమీర గార్కి అభినందనలు

కొర్లపాటి బాపిరాజా, ప్రదీప్‌కుమార్, అంబాజీపేట.



* * *

"మౌనవిపంచి" సీరియల్ చాలా ఆసక్తికరంగా సాగింది రచయిత్రి గారైన పద్మజాచౌదరి గార్కి మా అభివందనములు.

"ఈశ్వర అల్లా తేరేనామ్" కథ చాలా బాగుంది.

షేక్.షాజహాన్, పాతగుంటూరు

* * *

ఆంధ్రపత్రిక సీరియల్స్ "మౌనవిపంచి" "రాగసంధ్య" చాలా చక్కగా వుంది, మధురమైన అనుభూతిని కలిగిస్తున్నాయి.

ర్యాలి నారాయణరావు, మదరాసు

* * *

"రాగసంధ్య" "మౌనవిపంచి" చాలా బాగున్నాయి మౌనవిపంచి ముగింపు మనస్సున బరువుగా మిగిలి పోయింది ప్రభాతలాగ

ఎన్ సుశీలారాజారెడ్డి, తిరుపతి.

విజ్ఞానదాయకం

శ్రీదేవి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది మా మనస్సులకు ఆనందము కలిగించింది "బయోగ్యాస్ పరిచయము' శీర్షిక విజ్ఞానదాయకంగా ఉంది జీవిత సత్యాలను తెలియజేసే సుభాషితాలు శీర్షిక కూడ చాలా బాగా వుంది

ఎం. చిట్టి, యు రాధ, పి. ఎన్ మాధవి, ఎమ్మిగనూరు

(9 వపేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం . 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు.

(1938 - 1972)

శుక్రవారం 31 మే-6 జూన్, 1985

శ్రీ క్రోధన నామ సం జ్యేష్ఠ. శు ద్వాదశి

సంపుటము 77 : సంచిక 39

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-00
ఆరు మాసాల చందా	రు. 55-90
పోస్టులో ఏడాది చందా	రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

సంస్కృతిని విస్మరిస్తే సమస్యలు తప్పవు!

"ప్రతిపక్ష నాయకులంతా తాము ప్రాణాలతో ఉన్నందుకు మాకు కృతజ్ఞులై ఉండాలి. మరో దేశంలో అయితే వాళ్ళని కాల్చి చంపి ఉండేవారు."

ఈ మాటలు ఎవరు ఎప్పుడు అన్నారు?సంజయ్‌గాంధీ, లేదా అంతకన్నా పెద్ద నోరున్న, అబ్దుల్ రెహమాన్ అంతులే అయి ఉంటారని మీరు అనుకోవచ్చు కానీ వాళ్ళు కాదు. దురదృష్టవశాత్తు ఇప్పుడు మనకి కేంద్రంలో దేశీయాంగ మంత్రిగా ఉన్న ఎస్. బి చవాన్ అత్యవసర పరిస్థితిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన రోజులలో తమ జ్ఞాన సంపదని ఇలాంటి ప్రకటనల ద్వారా దేశమంతా వెదజల్లారు. మహారాష్ట్రలోని మారు మూల ప్రాంతాల నించి వచ్చిన ఈ మహాయోధుడు ఇప్పుడు అకాలీల ముందు మోకరిల్లి వారు చర్చలకి అంగీకరించి, భింద్రన్‌వాలె జ్ఞాపకార్థం గుడులు కట్టడం ఆపితే చండీఘర్‌తో పాటు కోట్లాది రూపాయల విలువగల పరిశ్రమలని వారికి ధారాదత్తం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు.

గత వారం నేను బొంబాయి వెళ్ళినప్పుడు అక్కడ మునిసిపల్ ఎన్నికలలో ఘనవిజయాన్ని సాధించిన శివసేన వారు వీధులలో నృత్యం చేస్తూ ఉండటం చూశాను అసలు తమ రాష్ట్రం అంటే ఏమిటో తెలియని మహారాష్ట్రులు బొంబాయిలో లక్షలాదిగా ఉన్నారు అలాంటి వారు శివసేన వారినీ, వారి నాయకుడు బాల్‌ఠాక్రేనీ ఎందుకూ పనికిరాని వారిగా తేలికగా తీసి పారేసే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో హెచ్. కె. ఎల్ భగత్, ఆయన మనుషుల లాంటివారే బొంబాయిలో బాల్‌ఠాక్రే, ఆయన అనుచరులు కూడా. రాజకీయంగా కానీ, మరో విధంగా కానీ ఎలాంటి పునాదీ లేని ఎస్ బి. చవాన్ వంటివారే అసలు పనికిరాని వాళ్ళు. వాళ్ళ నాయకుల ఇష్టాయిష్టాలని బట్టి దేశ రాజకీయాలలో ఎటుపడితే అటు కొట్టుకుపోతూ ఉండే ఇలాంటి వాళ్ళకే ప్రతిపక్షనాయకులని చంపుతామని ఒక రోజు బెదిరించడం ఆ మర్నాడే వాళ్ళ సహాయం కోసం వారిముందే మోకరిల్లడం చాలా తేలికైన పని. వాస్తవంగా చూస్తే శివసేన విజయం ఎస్. బి. చవాన్ వంటి వారి పరాజయమనే చెప్పాలి. ఎందుకంటే చవాన్‌లాంటివారు భారతీయ సంస్కృతిని తగ్గించడంలో నెహ్రూలకి ఎప్పుడూ సహాయపడుతూనే ఉన్నారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సామాజిక శాస్త్రవేత్త జి. ఎస్. ఘుర్యే అత్యవసర పరిస్థితి తర్వాత రాసిన "ఇండియా రిక్రియేట్స్ డెమాక్రసీ" అనే పుస్తకంలో "మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎస్. బి. చవాన్ పదవిని స్వీకరించగానే శ్రీమతి గాంధీ ఆదేశానుసారం మహారాష్ట్రలో ఉర్దూని అభివృద్ధి చెయ్యడానికి, బొంబాయిని మహారాష్ట్ర రాజధాని నగరం అనడానికి వీలులేని విధంగా మార్చడానికి పూనుకున్నారన్న విషయం స్పష్టంగా తెలుస్తున్నది. బొంబాయి నగరంలో ఉర్దూ అకాడెమీ స్థాపన కోసం తక్షణ గ్రాంటుగా కోటి రూపాయలు ప్రకటించారు అత్యవసర పరిస్థితి కాలంలో ఈ ఉర్దూ అభివృద్ధి చర్యలకి బొంబాయి టి. వి. లో బాగా ప్రచారం జరుగుతూ ఉండేది. ఎస్ బి. చవాన్ పరిపాలనలో అవి మరింత కొట్టవచ్చినట్లుండేవి.

"చవాన్‌కి ఆదేశించిన మరో కార్యక్రమం బొంబాయిని మహారాష్ట్రేతర నగరంగా రూపొందించడం. ఇది, అంతకు పూర్వం, కేంద్ర ప్రభుత్వం అనుకున్నదే. ఎందుకంటే మహారాష్ట్రులు కాని కొంతమందికి బొంబాయిని మహారాష్ట్రంలో కలపడం ఇష్టం లేదు. చవాన్ చేసిన పని ఏమిటంటే బొంబాయిని జంటనగరాలుగా అభివృద్ధి చెయ్యడం అనే ముసుగులో దానిని మహారాష్ట్రేతర నగరంగా మార్చడం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడటం. తమ మాటని నిలుపుకోడానికి ఆయన కొన్ని ప్రభుత్వ శాఖలని నౌకాశ్రయం దగ్గర ఉన్న ప్రదేశానికి మార్చడానికి ఆదేశాలు జారీ చెయ్యడం ప్రారంభించారు అంతకు 12 సంవత్సరాల క్రితం వై. బి. చవాన్ స్థాపించిన మహారాష్ట్ర సంస్కృతీ మండలి కూడా ఆయన మార్చడానికి నిర్ణయించిన సంస్థలలో ఒకటి. ఇది చాలా జాగ్రత్తగా తీసుకున్న నిర్ణయం. కొత్తగా ప్రారంభించిన ఉర్దూ అకాడెమీకి బొంబాయి నగరాన్ని అనుకూలంగా చెయ్యడానికి ఇది బాగా సహాయ పడింది. ఈ పనిలో చవాన్‌కి తోడుగా ఉన్న వ్యక్తి బొంబాయి నగర మేయర్ మురళీదేవ్‌రా. చవాన్ వదిలి పెట్టిన పనిని అయన తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. బొంబాయి నించి తరలించాల్సిన కార్యాలయాలకి సంబంధించిన జాబితాని ఆయన సమగ్రంగా తయారు చేశారు ఇదే సక్రమంగా జరిగి ఉంటే బొంబాయిని మహారాష్ట్రేతర నగరంగా మార్చే కార్యక్రమం ఎప్పుడో పూర్తి అయి ఉండేది"

మురళీ దేవ్‌రా, ఎస్ బి. చవాన్‌లు ఇప్పటికీ శ్రీమతి గాంధీ పాత ఆదేశాలని పూర్తి చెయ్యాలని తొందరపడుతూనే ఉన్నారు. వాస్తవంగా ఆ ఆదేశాలు నెహ్రూవి. ఆయన కూడా బొంబాయి నగరాన్ని మహారాష్ట్రకి చెందకుండా చేద్దామనే గట్టిగా అనుకున్నారు ఇటీవల ఎస్. ఎ. డాంగే బొంబాయిలో ఒక సభలో మాట్లాడుతూ తాము కూడా దానికి కొన్ని కారణాల వల్ల అంగీకరించినట్లు తెలియ చేశారు. నెహ్రూకి ఆయన పంపిన సందేశంలో దానికి తమ ఆశీస్సులు ఉన్నాయనీ, గుజరాతీలని బొంబాయి నించి వెళ్ళగొట్టినట్లయితే మిగతా మహారాష్ట్ర వోట్లతో అధికారంలోకి రావచ్చని ఆయన (డాంగే) అన్నట్లు చెప్పారు. ఏవో కారణాల వల్ల ఆఖరి క్షణంలో నెహ్రూ భయపడి పోవడంతో ఆ పథకం పూర్తిగా కార్యరూపం దాల్చలేదు డాంగే ఒక పెద్ద అసత్యవాది నెహ్రూ, పాటిల్ ఇప్పుడు లేరు కాబట్టి


రోజులో రెండు మధురానుభూతులు మీరు మెచ్చుకొనేలా అందిస్తోంది...
Trust DENTAL CREAM
ట్రస్ట్
ఉదయం రివ్వురివ్వున తాజాదనపు ఆహ్లాదం కలిగించి,
రాత్రి అంతా సూక్ష్మక్రిమికారకమైన దంతక్షయం బారినుంచి
రక్షణ కల్పించే ఒకేఒక్క దంతరక్షణ ప్యాకేజి.
మీరు ఆదమరచి నిద్రలో వున్నప్పుడు చిన్నచిన్న ఆహారపు అణువులు పళ్లలో చిక్కుకుని వుండి సూక్ష్మక్రిముల్ని సృష్టిస్తాయి అవి అతి వేగంగా రెట్టింపై నోరంతా వ్యాపించి గార పట్టిస్తాయి గార మూలంగా హానికరమైన ఆమ్లాలు ఉత్పత్తయి దంతక్షయానికి, పుప్పిపళ్లకు ప్రధాన కారణాలవుతాయి
ప్రతి రాత్రి నిద్రకుపక్రమించేముందు ట్రస్ట్ (నైట్) తో మీ పళ్లను బ్రష్ చేసుకోవడం అలవరచుకోండి నిద్రపోతున్నప్పుడు దంత సమస్యలు ఉత్పన్నంకావు ఒక్క ట్రస్ట్ (నైట్) లో మాత్రమే క్లోరెక్సిడిన్ అనే ప్రత్యేక రసాయనం వుండి, మీరు నిద్రిస్తున్న సమయంలో అనేక గంటలపాటు పళ్లపై గార పట్టకుండా నివారిస్తుంది.
ఉదయాన్నే మళ్లీ ట్రస్ట్ (మార్నింగ్) తో మీ దినచర్యను ఆరంభించండి ట్రస్ట్ లో చురుకైన అంతర్గత ద్రవ్యాలు మీ పళ్లను పూర్తిగా శుభ్రపరచి, తళతళ లాడిస్తాయి. ట్రస్ట్ లోని అద్భుతమైన సువాసన, దుర్గంధాన్ని నివారించి మీ శ్వాసను చల్లగా, తాజాగా వుంచుతుంది. ట్రస్ట్ నమ్మకకు మరోపేరు. ట్రస్ట్ ను అలవాటు చేసుకోండి మి దినచర్యను ప్రారంభించేందుకు ట్రస్ట్ ఒక్కటే ఉత్తమ మార్గం
ఎర్రనిరంగు ప్యాక్ ఉదయం
నీలంరంగు ప్యాక్ రాత్రి
Trust DENTAL CREAM for the flavour of freshness every morning
MORNING
Trust DENTAL CREAM With an Advanced Formula for night-long protection
NIGHT
ట్రస్ట్... మీకు అవసరం, రాత్రి -ఉదయం.

న్యూఢిల్లీ లేఖ....

మహారాష్ట్రని ముక్కలు చెయ్యడంలో నెహ్రూ పాత్ర ఎంత అన్నది సరిగా తెలియదు. ఆనాడు ఎస్ బి చవాన్ అసలు రంగంలో ఎక్కడా లేరు. నెహ్రూ కుటుంబం వారు బొంబాయి కూడా మహారాష్ట్రలో భాగమేనన్న దానికి రాజీపడక పోవడమే కాకుండా దానిని వేరు చెయ్యడానికి ఎస్. బి చవాన్, మురళీ దేవ్‌రా లాంటి వారిని ఉపయోగిస్తున్నారు.

ఏ నగరాన్ని అయినా దాని సహజమైన సామాజిక, సాంస్కృతిక జీవన పధాన్నించి వేరు చెయ్యడం ద్వారా దానిని నాశనం చెయ్యవచ్చు. రాజీవ్ గాంధీ, తదితరులు ఏమి చెప్తున్నా కలకత్తా ఇవాళ్టిదాకా బతికే ఉందంటే దానికి కారణం అది ఇంకా బెంగాలీ నగరంగా ఉండటం, బెంగాల్ జీవన స్రవంతి నించి

ఆ నగరం శక్తిని పొందుతూ ఉండటం వల్లనే కాస్మోపాలిటన్ నగరంగా దాన్ని పేర్కొనడం అన్నది కేవలం గొప్పకి మాత్రమే అనవచ్చు అలాగే బొంబాయి కూడా పారిస్ ఫ్రెంచివారి నగరం, లండన్ బ్రిటిష్ వారిది. కలకత్తా బెంగాలీల మహానగరంలాగే బొంబాయి కూడా మహారాష్ట్రుల నగరం దానికి అర్థం అక్కడ మిగతా వారికి చోటు లేదని కాదు. వారు దాని ఆత్మని హింసకి గురి చెయ్యనంత వరకూ వారికి అక్కడ చోటు

ఉంటుంది ఇది నగరాల విషయంలో నేకాక దేశాల విషయంలో కూడా వర్తిస్తుంది భారత దేశానిది హిందూ ఆత్మ ఇది తెలియని ఎంతో మంది దానికి వ్యతిరేకంగా ప్రవర్తించి కష్టాల పాలైనారు. నెహ్రూ భారత సంస్కృతిని తలక్రిందులు చేయడానికి ప్రయత్నించారు ఆధునికీ కరణ, ప్రాచీన సంస్కృతి కలిసి ఉండటం అన్నది అసాధ్యం అని ఆయన పొరపాటు పడ్డాడు ఆయన దృష్టిలో బొంబాయి

ఆధునికీకరణకి చిహ్నం మహారాష్ట్రలోని లోతట్టు ప్రాంతంనించి వచ్చే సంస్కృతీ ప్రవాహం నించి ఈ ఆధునిక మహానగరాలని కాపాడాలని ఆయన అనుకున్నారు. ఇంతకన్నా అసంగతమైనది ఉండదు. నెహ్రూ పాశ్చాత్య దేశాలని అనుకరించేవారు. వారికి ఏది మంచిదో అదే మనకి కూడా మంచిదనే ఆయన నమ్మకం యూరోప్ సంస్కృతిని ఆధునికీకరణ ఏమి మార్చలేదు అన్న విషయాన్ని ఆయన విస్మరించారు. అది ఇంకా పాత వాటినే అంటి పెట్టుకుని ఉండటం వల్లనే వినాశనకారకాలైన రెండు ప్రపంచ యుద్ధాలని తట్టుకుని నిలబడగలిగింది. సంస్కృతీరహిత వాతావరణంలో పెరిగినందువల్ల చవాన్, దేవ్‌రా వంటి వారికి ఈ విషయం తెలియదు అందుకే వాళ్ళు ఠాక్రేలకన్నా ప్రమాదకరమైన వారు □

కీ. శే. పుచ్చలపల్లి సుందరయ్య

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు, స్వాతంత్ర్య యోధుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మూత్ర పిండాలకి సంబంధించిన జబ్బు కారణంగా మే 19 ఉదయం మదరాసులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. ఈయన వయస్సు 72 సంవత్సరాలు. ఈయనకి భార్య శ్రీమతి లీల ఉన్నారు.

శ్రీ సుందరయ్య నెల్లూరు జిల్లాలోని అలగాని పాడులోని ఒక సంపన్న రైతు కుటుంబంలో 1913 మే 1వ తేదీన జన్మించారు. చిన్నతనం నించీ ఈయనకి రాజకీయాలపైన, సంఘ సంస్కరణల పట్ల ఆసక్తి ఉండేది. తమ 14వ ఏట మదరాసులో సైమన్ కమిషన్ బహిష్కరణ కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరంలో అడుగు పెట్టారు. 1930లో కాలేజీ చదువుకి స్వస్తి చెప్పి గాంధీజీ పిలుపు మేరకి భీమవరం సత్యాగ్రహంలో పాల్గొని రెండేళ్ళు శిక్షని అనుభవించారు. విడుదలైన తర్వాత గ్రామాలలో వ్యవసాయ కూలీల సంఘాల నిర్మాణానికి, అస్పృశ్యతా నిర్మూలనకి కృషి చేశారు. హరిజనోద్యమం సందర్భంగా మహాత్మాగాంధీ ఆంధ్రప్రదేశ్‌లో 1933లో పర్యటించినప్పుడు కాంగ్రెసు వాలంటీర్ల డెప్యూటీ లీడర్‌గా పనిచేశారు. 1934లో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యుడిగా, 1938–39లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యుడిగా ఎన్నికైనారు. తర్వాత ఏర్పడ్డ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ఆంధ్ర శాఖకి ప్రధాన కార్యదర్శిగా చాలాకాలం పనిచేశారు.

దక్షిణాది కమ్యూనిస్టుపార్టీని నెలకొల్పడానికి వచ్చిన శ్రీ అమీర్ హైదర్‌ఖాన్ పరిచయం అయిన తర్వాత శ్రీ సుందరయ్య కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆయన ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించి కేంద్ర కార్యదర్శి వరకు వివిధ బాధ్యతలని సమర్థవంతంగా నిర్వహించారు. 1952లో శ్రీ సుందరయ్య రాజ్యసభకి ఎన్నికైనారు. భారతదేశపు



మొదటి పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకుడిగా శ్రీ సుందరయ్య ఎన్నిక కావడం కమ్యూనిస్టులు, అభ్యుదయ వాదులకే కాక ఆంధ్రులందరికీ గర్వకారణం అయిందానాడు. 1955, 62, 78 సంవత్సరాలలో గన్నవరం నియోజకవర్గం నుంచి శాసనసభకి ఎన్నికైనారు. పార్లమెంటులో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రోజూ సైకిలుపై వెళ్ళి వస్తూ ఉండేవారు. అత్యంత నిరాడంబరంగా ఉండే ఆయన సమర్థుడైన పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారు. 1964లో భా. క. పా చీలిపోయినప్పుడు శ్రీ సుందరయ్య కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కి తొలి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. గత నాలుగేళ్ళ నుంచీ ఆయన రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు.

శ్రీ సుందరయ్య సంపన్న కుటుంబంలో పుట్టినా తమ యావదాస్తినీ అమ్మి కమ్యూనిస్టుపార్టీకి ఇచ్చారు. త్యాగనిరతికీ, నిస్వార్థ సేవకీ మారు పేరుగా ఈయన తమ రాజకీయ ప్రత్యర్థుల మన్ననలని కూడా అందుకున్నారు. సంతానం ఉంటే స్వార్థం అడ్డు వచ్చి ప్రజా సేవకి ఆటంకం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఆనాడే ఆయన వివాహానికి ముందే సంతాన నిరోధ శస్త్ర చికిత్స చేయించుకున్నారు.

తెలంగాణా సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రముఖ పాత్ర నిర్వహించారు. శ్రీ సుందరయ్య రాసిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే గ్రంథం నేటి ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి పునాది వేసింది. తెలంగాణా సాయుధ పోరాట చరిత్రని వివరిస్తూ ఆంగ్లంలో ఈయన రచించిన పెద్ద గ్రంథం తెలుగుతో సహా అనేక భారతీయ భాషలలోకి, చీనా భాషలోకి అనువదింపబడింది. ఆంధ్రప్రదేశ్‌లోని నదీజలాల వినియోగానికి సమగ్ర పథకాన్ని సూచిస్తూ ఒక చిన్న పుస్తకాన్ని ఆయన ఇటీవలే రాశారు. ఇతర రాజకీయ సమస్యలపై కూడా ఆయన ఎన్నో రచనలు చేశారు. చైనా, రష్యాలతో సహా ఎన్నో దేశాలు ఆయన పర్యటించారు. శ్రీ సుందరయ్య పబ్లిక్ ఎకౌంట్ కమిటీ అధ్యక్ష పదవిని అలంకరించిన తొలి ప్రతిపక్ష నాయకుడు.

అయిదు దశాబ్దాలకి పైగా నిస్వార్థంగా పీడిత ప్రజల సేవకి తమ జీవితాన్ని అంకితం చేసిన శ్రీ సుందరయ్య మృతికి అన్ని పార్టీలకి చెందిన రాష్ట్ర జాతీయ నాయకులందరూ తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఆయన భౌతిక కాయానికి అశేష ప్రజల అశ్రుతర్పణల మధ్య విజయవాడలో మే 20 సాయంత్రం ప్రభుత్వ, పార్టీ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

— (ఒ. వి.) □

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

మహాలక్ష్మి (పూనా) గారి లేఖ చదివాక నాకు చాల బాధ అన్పించింది. ఎందుకంటే "న్యూఢిల్లీ లేఖ" మొదటి నుండి చదువుతున్న పాఠకుల్లో నేను ఒకణ్ని. కేవలం ఆ శీర్షిక కోసమే పత్రిక కొంటున్నానంటే అతిశయోక్తి కాదేమో! మహాలక్ష్మిగారు తెలుసుకోవలసినవి ఏమి లేవు అని వ్రాసారు. పేపరులో మనం చదువుతున్న దానికన్నా, ఎంతో వివరంగా డా॥ జయదుబాషీగారు వ్రాస్తున్నారు. ఇదే పత్రికలో "మృతనగరంగా మారుతున్న కలకత్తా" గురించి ఎంత చక్కగా తెలియని విషయాలెన్నో చెప్పారు. మరి దీని గురించి మహాలక్ష్మిగార్కి తెలుసా? ఇక "ఫాలాక్షునిడైరీ"లో వన్నీ పాత వార్తలని వ్రాసారు. అందరూ పేపరు చదివేవారు ఉందరుగా? కనుక ఈ శీర్షికలు ఇలాగే ఉంచండి.

గరుగు రామం, బొబ్బిలి. □

న్యూఢిల్లీ లేఖ

రాధిక (26-2) ముఖచిత్రంతో వెలువడిన పత్రిక మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది. "మృతనగరంగా మారుతున్న కలకత్తా!", జయదుబాషిగారి "న్యూఢిల్లీ లేఖ" చాలా బాగుంది.

సింగం దత్తాత్రేయమూర్తి, రఘురామారావు, ఒంగోలు

ఇలాగే ఉంచండి

ఏప్రెల్ 26–మే 2 సంచిక ఉత్తరాల శీర్షికలో ఎం.

వ్యక్తిగతం



సానా మెహిదిల్ (16) సాహసవంతురాలైన అమ్మాయి. దక్షిణ లెబనాన్‌లోని ఇజ్రేలీ ఆక్రమిత భూభాగంలో వీరి నివాసం సంవత్సరం నించీ సిరియన్ సోషల్ నేషనలిస్ట్ పార్టీ సభ్యురాలిగా ఉన్న ఈమె ఆశయం దక్షిణ లెబనాన్ విముక్తి కావడం దాని కోసం ఈమె తన ప్రాణాలని తృణప్రాయంగా అర్పించింది. సంవత్సరం నించీ సిరియన్ సోషల్ నేషనలిస్ట్ పార్టీ సభ్యురాలిగా ఉన్న ఈమె ఏప్రిల్ 9న ఒక కారులో 200 కిలోగ్రాముల బరువు గల ప్రేలుడు పదార్థాలతో వెళ్ళి ఆగ్నేయ బీరుట్ ప్రాంతంలోని ఒక ఇజ్రాయిలీ స్థావరాన్ని ఢీకొన్నది ఈ 'కారుబాంబు' ప్రేలుడులో ఆమెతో పాటు మరో ఇద్దరు ఇజ్రాయిలీ సైనికులు కూడా మృతి చెందారు ఈ కారుబాంబు పథకం అమె స్వంత ఊహేనని ఆ పార్టీ అధికారి ఒకరు అన్నారు. సానా మరణించిన రెండు మూడు రోజులలోనే ఆమె తల్లి ఫాతిమాకి ఒక సందేశం అందింది. తన కోసం దుఃఖించవద్దనీ, దక్షిణ లెబనాన్ విముక్తం కావాలనీ ఆ సందేశంలో సానా పేర్కొన్నది అమె తన తల్లికి అత్తరు, నీలి నెక్లెస్‌లని కానుకగా పంపింది ఆ కానుకలని జీవితాంతం ప్రాణప్రదంగా దాచుకుంటామని సానా తల్లిదండ్రులు దుఃఖాన్ని దిగమింగుకుంటూ అన్నారట. సానా సాహసాన్ని, దేశభక్తినీ కొనియాడుతూ బీరుట్ పత్రికలు ఆమెని 'బ్రయిడ్ ఆఫ్ ది సౌత్'గా అభివర్ణించాయి. ఈ దాడికి ముందు సానా తాను పని చేసిన వీడియో షాపులోని ఒక టేప్‌లో తాను మిగతా మృతవీరులతో కలవబోతున్నట్లు రికార్డు చేసిన టేప్‌ని లెబనీస్ టెలివిషన్‌లో ప్రసారం చేశారు. . . □

వారఫలం

31–5–1985 శుక్రవారం మొదలు 6–6–1985 గురువారం వరకు.

★ **మేషం :** ఏ వారం చూచినా యిలాగే ఉన్నది, ఏం ప్రయోజనం? మార్పే రాదా? అనుకోకండి. ఉత్తమ ఫలదాయక దినాలు ముందున్నాయి. ఇతరుల చేత చిక్కిన డబ్బు అందటమే గగనం. వ్యాపారం యథాప్రకారం. స్త్రీలకు : చికాకులతో, ఉద్యోగమందాటంకాలతో వారం గడుస్తుంది.

★ **వృషభం :** ధన రాబడి కేమిగాని, అధిక వ్యయం సూచితవారం. అవసరమో, అనవసరమో, మొత్తానికి అధిక వ్యయం తప్పదు. కొందరకు గృహమార్పు సూచితం. స్త్రీలకు : ఒక్క ఆరోగ్య విషయంలో తప్ప తక్కిన వ్యవహారాలలో సుగుణమే, గ్రహించాలి.

★ **మిథునం :** దాయాదుల గొడవగాని, స్త్రీల మూలాన యిబ్బందులుగాని, రాజకీయ మిత్రుల వలన నిరుత్సాహతగాని, ఆశించిన ద్రవ్యం అందక పోవటంగాని సంభవం. ఏది ఏమైతేనేం? చేసికొనే ఉద్యోగంలో మాత్రం ప్రగతి సూచితవారం. స్థిర చరాస్థుల విషయంలో అనుకొన్నట్లు జరిగే మార్గం లేదు. స్త్రీలకు : గతవార ఫలమే.

★ **కర్కాటకం :** మీ యింట శుభకార్యాలు జరిగే మార్గమున్నది. యత్న కార్య విజయం. పరులచేత చిక్కిన ద్రవ్యం రాగల అవకాశాలకు లోపం లేదు. ఒకానొక విషయంలో మీ అభీష్టం నెరవేరుతుంది. రాత్రింబగళ్ళు కష్టించినా జరిగేది ఒకటే. స్త్రీలకు : సర్వ కార్యానుకూలం, గృహానందం, అప్రయత్న ధనాదాయం.

★ **సింహం :** మీ కార్యక్రమాలకు అంతరాయం రావచ్చు. చిక్కినట్టే చిక్కి కళాసాహిత్య రంగాలలోని అవకాశాలు మాయమవుతాయి. విలువగల వస్తు, వస్త్ర సేకరణకు అవకాశమున్నది, మీ యింట శుభం జరిగేమార్గం లేకపోలేదు. స్త్రీలకు : సర్వ వ్యవహారాలలో అంటే ఉద్యోగ వృత్తులందు కూడ అనుకూలత నిశ్చయం.

★ **కన్య :** ఏ రంగంలో కూడా మీకు అపజయం లేదు. మీ రచనా వ్యాసంగం ఈ వారం ఫలదాయకం. మీరు అనుకొన్నట్టే సంబంధం నిశ్చయించుకొని ముహూర్తం కూడా నిశ్చయించుకో గలరు. దూరదర్శని, ఆకాశవాణి, నాట్య నటనా రంగములందు మీ ఆశయాలు నెరవేరుతాయి. స్త్రీలకు : సర్వ విధాలా అనుకూలమని చెప్పనవసరము లేదు. యత్న కార్యానుకూలం గల వారం. గ్రహించండి.

★ **తుల :** నిబ్బరంతో మీరు గావించే కృషి వ్యర్థంగాదు. చూపరులకు మిక్కిలి ధైర్యవంతులని తోచక మానదు. స్థితి ప్రజ్ఞగల మీకు ఏ విషయంలో కూడ అంతరాయం లేదు. ఇటీవల చేసిన పొరపాట్లు సరిజేసి కోవటంతో వారం గడచి పోతుంది. స్త్రీలకు : ఆదాయం, ఆనందం, అప్పులుంటే వసూలు కావటం

★ **వృశ్చికం :** అవకాశవాదులు చుట్టు చేరటం, శని బాధ అధికం కావటం, ఆరోగ్యంలో లోపం కనిపించటం, ఒకవేళ కొందరకు "శస్త్ర చికిత్స" అవసరం కావటం, అధిక వ్యయం చెప్పదగిన అంశాలు, అంటే జాగరూకత అవసరం గదా! స్త్రీలకు : చాల మందికి ఆరోగ్య లోపం తెలియజేసే గ్రహచారం.

★ **ధనుస్సు :** నూతన మిత్రులు దాపునకు రానున్నారు. నూతనాంశాలు గ్రహించగల అవకాశాలు, నూతన వ్యాపారారంభానికి అవకాశం, నూతన రీతిలో విధి విరామం లేనిరీతిని శ్రమించటం, అంతో యింతో ధనలబ్ధికి అవకాశం చెప్పదగిన అంశాలు. స్త్రీలకు : గాఢంగా చేసిన యత్నాలు ఫలించటం, రాజకీయమునందు ప్రగతి సూచిత వారం.

★ **మకరం :** ధనాన్ని గూర్చిగాని అప్పులు వసూలు కావటాన్ని గూర్చిగాని, అవసరాలు తీరటానికిగాని, ఆందోళన పడనక్కరలేదు. వారాంతానికి అన్ని వ్యవహారాలు మీకు అనుగుణంగా నెరవేర నున్నాయి. మీరు మాత్రం వ్యాపార రీత్యా యిబ్బంది పడనున్నారు. పూర్వపుణ్యాన తప్పించుకో గలరు. స్త్రీలకు : సుఖానందాలకు లోటురాదు.

★ **కుంభం :** అప్రయత్నంగా ధనం అందుతుంది. ఏనాడో పరిష్కారం కావలసిన ఒకానొక కుటుంబ వ్యవహారం ఈ వారం సానుకూలం కావటానికి ఎలాంటి ఆక్షేపణ లేదు. స్త్రీలకు : గౌరవ ప్రతిష్ఠలు అధికమవటం, గ్రామానగాని, పట్నణానగాని అధికంగా ఆదరణ లభ్యం కావటం గమనిస్తారు.

★ **మీనం :** ఏదో చేస్తున్నాం, ఏమో అవుతుందని అనుకోరాదు. మీ శ్రమకు తగ్గ ఫలితం లభించాలంటే, మేధా సంపత్తి కావాలి, ఓర్మి కావాలి. పది మందితో మసలుకోవటం కూడా ఒక కళ అని గుర్తించాలి. వ్యాపార రంగంలో అనుభవం గడించిన వారు సాటి వారికి సాయపడాలనీ, విపరీతపు టాలోచనలకు స్వస్తి చెప్పాలనీ గ్రహించాలి. స్త్రీలకు : ఉద్యోగ మందభివృద్ధి కనిపించటం, నాలుగు రూకలు చేతిలో ఆడటం గమనింపదగిన అంశాలు.

—విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి.—



(గత సంచిక తరువాయి)

డాక్టర్ దగ్గరనుండి ఇంటికి వచ్చేస్తూ మనిషి పుట్టుకలోని అద్భుతాన్ని తలుచుకుంటూ ఆశ్చర్యపడుతున్న మల్లిక మనస్సులో, ఈ డాక్టర్ వల్ల కూడా తమకేమీ ప్రయోజనం కలగలేదన్న విషయం తాత్కాలికంగా అడుగున పడిపోయింది

'కొత్త వైద్యుడికంటే పాతరోగి నయం' అన్నట్టుగా, గత రెండు, మూడేళ్ళనుండీ డాక్టర్ల చుట్టూ తిరిగి, అనేక పుస్తకాలు చదివిన మల్లికకు ఫర్టిలిటీ – ఇన్‌ఫర్టిలిటీల గురించి చాలా మంది డాక్టర్లకంటే ఎక్కువ తెలుసుననే చెప్పవచ్చు

అసలు మనిషి జీవితంలో కెల్లా అత్యద్భుతమైన అనుభవాలు రెండే రెండు పుట్టుక – చావు! అయితే అవి అనిర్వచనీయమైనవి!

చచ్చిపోయేప్పుడు ఎట్లా వుంటుందో చెప్పలేనట్లే, ఏ మనిషినైనా నీ తల్లి గర్భంలో వున్నప్పుడు ఎలా వుండేది? అప్పటి నీ భావాలేమిటి, ఆ స్థితి ఎలాంటిదని అడిగితే అతడేమీ చెప్పలేడు. అదే చావు పుట్టుకల రహస్యం!

గమనించి చూస్తే పుట్టటం అనే విధానమే చిత్రంగా తోస్తుంది. కేవలం శరీర వాంఛ అనే సమిధ ద్వారా అతి తెలివిగా సృష్టి కార్యం అనే మహాయజ్ఞాన్ని సౌలభ్యం గావించుకున్న ఆ మేధావి ఎవరో గాని అత్యంతాభినందనీయుడు!

ప్రాయం వచ్చిన స్త్రీ పురుషుల మధ్య కలియాలనే కోరిక చెలరేగటంతో మొదలవుతుంది ఈ ప్రాసెస్!

ఆ కలయిక ద్వారా పురుషుని జననాంగంలో వుత్పత్తి అయ్యే స్పెర్మ్ (బీజకణం) స్త్రీలో ప్రవేశించి, ఆమె అండాశయంలో వుత్పత్తి అయ్యే అండంతో కలిసి ఫలదీకరణం చెంది పిండంగా మారుతుంది ఆ పిండం స్త్రీ గర్భాశయంలో తొమ్మిది నెలలు పెరిగి పెద్దదై బైటికి వస్తుంది. అదే బిడ్డ పుట్టటం అంటే, జనరల్ నాలెడ్జి వున్న చాలా మందికి ఈ మాత్రం తెలిసే వుంటుంది

కానీ, కట్టె – కొట్టె – తెచ్చె అని రామాయణాన్ని మూడు ముక్కల్లో చెప్పినటువంటిదే పైదీను! అంతర్గర్భితంగా ఎన్నో విషయాలు సానుకూలపడితే తప్ప పై కార్యం సిద్ధించదు తరచి చూసిన వారికి తప్ప ఆ విషయాలు తెలియవు.

జరిగిన కథ–4:– భార్గవ్ అమెరికాలో ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. భార్గవ్‌కు మల్లిక పరిచయం అయ్యింది. ఆమె కంప్యూటర్స్‌లో డిగ్రీ తీసుకొని ఉద్యోగంలో చేరినాక వారిద్దరు పెళ్ళిచేసుకున్నారు. భార్గవ్ మల్లికల జీవితం హాయిగా సాగిపోతోంది. మల్లికకు జీవితంలో కోరుకున్నవన్నీ ఉన్నాయి. కానీ పిల్లలే లేరు. అందుకోసం ఆ దంపతులు డాక్టర్ల చుట్టూ తిరగడం ప్రారంభించారు. వారికి పిల్లలు పుట్టకపోవడానికి కారణాన్ని డాక్టర్లు కూడా చెప్పలేకపోయారు.

ప్రాయంలో వున్న ఆరోగ్యవంతురాలైన స్త్రీకి ప్రతినెలా ఒకసారి గర్భందాల్చే అవకాశం వుంది ఎందుకంటే, సాధారణంగా ఆమె అండాశయం నెలకొక్క గ్రుడ్డుని వుత్పత్తి చేస్తుంది. ఈ గ్రుడ్డు, ఆమె మెన్‌స్ట్రువల్ సైకిల్‌లో సుమారుగా పన్నెండు నుండి పదహారు రోజుల మధ్య, పరిపక్వం చెంది ఆ సమయంలో అక్కడ స్పెర్మ్ వున్నట్లయితే దానితో కలిసి ఫలదీకరణం చెంది ఫాలోపియన్ ట్యూబ్ ద్వారా క్రిందకు వచ్చి గర్భాశయపు గోడకు అతుక్కుని పెరగటం మొదలెడుతుంది.

ఇదంతా సక్రమంగా జరగటానికి ఎస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ అనే హార్మోన్లు చాలా అవసరం.

ఏదో కారణం వల్ల గ్రుడ్డు ఫలదీకరణం చెందకపోయినా, ఫలదీకరణం చెందిన గ్రుడ్డు గర్భాశయపు గోడకి అతుక్కోకపోయినా, అతుక్కున్న గ్రుడ్డు హార్మోన్ లోపం వల్ల విడివడిపోయినా మెన్‌స్ట్రువల్ ఫ్లోద్వారా బైటికి వచ్చేస్తుంది.

ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే – ఇంటర్‌కోర్స్‌లో ఒకసారి విడుదలైన మేల్ సీమెన్ (వీర్యం)లో కొన్ని మిలియన్ల స్పెర్మ్‌వున్నా, రాజకుమారి స్వయంవరం కోసం ఏడు సముద్రాలు ఈదుకుంటూ వెళ్ళిన రాజకుమారుల్లాగా సీమెన్‌లో ఈదుకుంటూ వెళ్ళి ప్రతి ఒక్క స్పెర్మ్ నేను నేనంటూ ఆశగా గుడ్డు చుట్టూ తిరిగినా, ఆఖరికి ఆ గుడ్డు వరించేది వాటిల్లో ఒక్క స్పెర్మ్‌ని మాత్రమే!

గర్భం ధరించటానికి ఇంత కథ వుందన్నమాట! అయితే గర్భం ధరించటం చాలా కష్టతరమైనదనీ కాదు అలా అయితే ఈ ప్రపంచంలో పిల్లలు లేనివాళ్ళకంటే వున్నవాళ్ళు పదిరెట్లు ఎక్కువ ఎందుకుంటారు? కాకపోతే ముందు చెప్పినట్టుగా ఎన్నో సానుకూలపడితేనే బిడ్డ భూమ్మీద పడేది

ఇక ఏదైనా లోపాలున్న జంటల సమస్యలు ఎన్నెన్నో!

గ్రుడ్డు విడుదలయ్యే సమయానికి సెర్విక్స్ (గర్భాశయపు ద్వారం)లో వుండే మ్యూకస్ పల్చగా, క్లియర్‌గా, స్పెర్మ్ లోపలికి వేగంగా పయనించటానికి వీలుగా మారుతుంది. ఏదైనా లోపంవల్ల అలా మారకపోతే స్పెర్మ్ అక్కడే వుండిపోతుంది.

ఫాలోపియన్ ట్యూబ్స్ సరిగ్గా లేకపోయినా, అసలు లేకపోయినా గర్భధారణ అసాధ్యం.

అండాశయం, గర్భాశయం సరిగ్గా లేకపోతే పిల్లలు పుట్టే అవకాశం శూన్యం.

స్పెర్మ్ కౌంట్ చాలా తక్కువవున్నా, స్పెర్మ్ బలహీనమైనదైనా ఇంప్రెగ్నేట్ చెయ్యలేక పోవచ్చు.

ఇన్ని అవరోధాలతో కూడుకున్నది చైల్డ్ బర్త్! అయినా సెకండుకి ముప్పైమంది చొప్పున ప్రపంచంలో పుడుతూనే వున్నారు. అదే మిరకల్!

మల్లిక కారు స్లోగా పోనివ్వసాగింది. ఆ సీజన్‌లో ఆఖరి ప్రయత్నంగా తన వునికిని తెలుపుకుంటున్నట్టు, సన్నసన్నగా పడుతోంది స్నో! తెల్లటి పిండిలాంటి స్నోతో నిండిన రోడ్డు అదరాబాదరా పౌడరు పులుముకున్న నల్లటి అమ్మాయి ముఖంలా వుంది!

పొడిగావున్న స్నో గాలికి ఎగిరి వలయాలుగా కారుముందు తిరుగుతోంది. కారుని ఇంకా స్లో చేసింది మల్లిక. ఆమె మనస్సు కూడా ఆలోచనల వలయంలో చిక్కుకుని, సాలెగూటిలో తగులుకున్న సాలిపురుగులా సతమతమౌతోంది.

తను అడిగిందని డాక్టర్ హార్మోన్లు వ్రాసిచ్చాడుగాని వాటివల్ల లాభం వుండబోదని తామిద్దరికీ తెలుసు. అంటే ఇక తను నిజాన్ని ఎదుర్కొనే సమయం వచ్చేసిందా? తనకిక పిల్లలు పుట్టకపోవచ్చునే నిజం!

అన్నిటికంటే, అన్నీ బాగానే వున్నాయి అనే డయాగ్నోసిస్ అమెను తొలుస్తోంది. ఆరేళ్ళనుండి ట్రై చేస్తోంది. అంటే డెబ్భైరెండు నెలలు! అన్నీ బాగానేవుంటే డెబ్భైరెండుసార్లలో ఒక్కసారన్నా గర్భం ధరించి తీరాలిగదా?

ఏ విషయం అయినాసరే అవుతుంది, అవ్వదు అనేది, ఏదో ఒకటి, నిర్ధారణ అయితే మనస్సు దిటవు చేసుకోవచ్చు. కష్టమైనా దాన్ని ఎలాగోలా



అంగీకరించవచ్చు. అటూ ఇటూ కాని పరిస్థితే మహా దుర్భరం! ఆశా నిరాశల మధ్య వూగులాడే మనస్సు పడే నరకయాతన పగవాళ్ళకు కూడా వద్దు అనిపిస్తుంది.

ఏమై వుంటుంది? నిపుణులైన ఇద్దరు డాక్టర్లు కనిపెట్టలేని లోపం తనలో గాని, భార్గవ్‌లో గాని ఏమైనా వుందా? వుంటే, ఏమిటది? ఏమిటది?

మల్లిక మనస్సంతా ఫ్రస్ట్రేషన్‌తో నిండిపోయింది.

* * * * * *

మల్లిక ఇంటికి చేరేసరికి నాలుగయ్యింది. ఇంట్లోకి రావటంతోనే కోటైనా విప్పకుండా సోఫాలో వాలిపోయింది. మనస్సంతా శూన్యంగా వుంది. శరీరం సత్తువలేనట్లుగా వుంది. అది అచేతనావస్థ? ఏమో!

భార్గవ్ వచ్చేవరకూ ఆమె అలాగే వుంది. కళ్ళు మూసుకుని పడుకునివున్న మల్లిక దగ్గరకొచ్చి కూర్చున్నాడు భార్గవ్.

"మల్లీ! నిద్రపోతున్నావా?" తను వచ్చిన అలికిడికి కూడా లేవకపోవటంతో అడిగాడు.

మల్లిక కళ్ళు తెరవకుండానే 'లేదు' అంది.

"మరేమిటి అలా పడుకున్నావ్? ఇంటికిప్పుడే వచ్చావా? తలనొప్పా?"

లేచి కూర్చుంది మల్లిక. "నాలుగింటికే వచ్చాను. వూరికే పడుకుంటే బద్ధకంగా వుండి లేవ బుద్ధి కాలేదు." ఆమె ముఖం ఎప్పుడూ లేనంతగా వాడిపోయి వుంది.

మల్లిక

"అలా వున్నావేం? ఒంట్లో బాగా లేదా?" నుదుటి మీద చెయ్యేసి చూశాడు.

"ఒంట్లో బాగానే వుంది." సోఫాలో నుండి లేస్తూ అంది.

"మరి?" అని కాస్సేపాగి, ఆమె జవాబేమీ ఇవ్వకపోవటంతో, "ఇవ్వాళ డాక్టర అపాయింట్‌మెంట్ వుంది కదూ? ఏమన్నాడు?" అనుమానంగా అడిగాడు.

"ఏమంటాడు? మామూలు పాటే! మనకు తెలియందేమీ లేదు." కోటు హేంగర్‌కి తగిలిస్తూ అంది.

"అయితే ఇతనూ మొదటి డాక్టర్‌లాగే చెప్పాడన్నమాట!" తనలో తనే అనుకుంటున్నట్టన్నాడు భార్గవ్.

"ఈ దేశంలో ఇన్ని సదుపాయాలున్నాయి. ఇంత టెక్నాలజీ వుంది! అయినా పిల్లలెందుకు పుట్టటం లేదో కనిపెట్టలేక పోయారంటే డామ్ ఇన్‌సల్ట్!" ఏదో తెలియని కసిగా వుంది మల్లికకు.

"మనుష్యులకు అంతుబట్టని విషయాలెన్నో వుంటాయి మల్లీ! అందుకే దైవబలం కూడా తోడవ్వాలంటారు" భార్గవ్‌కి దేవుడంటే నమ్మకం. అతను అన్ని మతాలకూ సంబంధించిన పురాణాలన్నీ చదివిన వాడు. రోజూ అయిదు నిముషాలైనా దైవప్రార్థన చెయ్యనిదే నిద్రపోడు.

మల్లిక కూడా పురాణాలు చదివిన మనిషే! కాని ఆమెకు భక్తికంటే మానవత్వం మీద నమ్మకమెక్కువ. ప్రతి మనిషీ, తన జీవితాన్ని తాను దిద్దుకుంటూ తోటివారికి చేతనైనంత మంచి చెయ్యగలిగితే అది దేవుణ్ణి పూజించినంత పుణ్యం అని ఆమె భావన!

ఆ విషయంలో భార్గవ్, మల్లిక అదివరకు చాలాసార్లు వాదించుకున్నా అది అప్రస్తుతం.

ప్రస్తుతం మల్లికకు వాదించటానికి ఓపిక లేదు. కోరికా లేదు. ఆమె ఏమీ మాట్లాడకుండా కిచన్‌లోకి నడిచింది.

ఒండిన వంట ఏమీలేదు. లైట్‌గా ఏమైనా చేద్దామని మొదలు పెట్టబోయేంతలో భార్గవ్ అన్నాడు "ఇప్పుడు వంటేం పెట్టుకోవద్దు మల్లీ! మనం బైటికెళ్దాం."

అంగంటలో తయారై చైనీస్ రెస్టారెంటుకి వెళ్ళారు. అది ఒక చైనీస్ కుటుంబం నడుపుతున్న చిన్న రెస్టారెంటు. తల్లిదండ్రులు, ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు అందులో స్టాఫ్! తల్లి, తండ్రి కిచెన్‌లో వంటా వార్పూ చూస్తుంటారు. కూతుళ్ళు హోస్టెస్- వెయిట్రెస్ కమ్ కాషియర్‌గానూ, కొడుకులు క్లీనర్లుగానూ చేస్తూ అవసరమైనప్పుడు ఒకళ్ళ పనులు ఇంకొకళ్ళు మార్చుకుంటారు.

అది చిన్న వూరు కాబట్టి అక్కడికొచ్చే క్లయింటేల్ తక్కువ. అందుకే స్టాఫ్ తక్కువైనా పర్సనల్ అటెన్షన్ బాగుంటుంది. ఫుడ్ కూడా హోమ్‌మేడ్‌లాగా వుండటంతో న్యూయార్క్ సిటీలో చైనా టౌన్‌లోని హైక్లాస్ రెస్టారెంట్లలో కంటే ఇక్కడ తినటానికే ఇష్టపడతారు భార్గవ్, మల్లిక.

ఇద్దరూ లోపలికి అడుగుపెట్టగానే నవ్వుతూ టేబుల్ చూపించి, వాళ్ళు కూర్చున్నాక మెన్యూ కార్డులు అందించింది హోస్టెస్ కమ్ వెయిట్రెస్.

"ముందు డ్రింక్సేమయినా తెమ్మంటారా?" నమ్రతగా అడిగింది.


"టీ చాలు దానితో పాటు ఎగ్‌రోల్సు కూడా!" అని భార్గవ్ అనగానే వెయిట్రెస్ వెళ్ళిపోయింది

భార్గవ్ మెన్యూ పైనుండి క్రిందివరకూ ఒకసారి చదివాడు "ఈ రోజు హౌస్ స్పెషల్ అంత బాగున్నట్టు లేదు. 'టేబుల్ డాట్' తీసుకుంటే అందులో ఐటమ్సన్నీ నచ్చినా, నచ్చకపోయినా తినలేక చావాలి 'అలా కార్ట్' అయితే మన కిష్టమైనవి ఆర్డర్ చెయ్యొచ్చు. ఏమంటావ్ మల్లీ?"

సరేనన్నట్టు తలూపింది మల్లిక.

వెయిట్రెస్ టీ. ఎగ్‌రోల్సు తెచ్చేసరికి వాళ్ళు ఆర్డర్ ఇవ్వటానికి సిద్ధంగా వున్నారు భార్గవ్ ఆర్డర్ ఇచ్చేలోపల మల్లిక కెటిల్లో టీ రెండు కప్పుల్లోనూ పోసి

నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.



మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే

మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది-చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన కలిగించే ఆహారపు తునకల్నీ, దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవుల్నీ తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన, తాజా శ్వాస, దాంతోటే దృఢమైన, ఆరోగ్యమైన పళ్ళూను

భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



GK&E B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

మల్లిక

...ంచదార వేసింది బాగా వీక్‌గా వుండే టీ అది వేడినీళ్ళలో టీ ఫ్లేవర్ కలిపినట్లుంటుంది మల్లికకంత ఇష్టం లేకపోయినా భార్గవ్‌కది ఫేవరెట్ టీ!

ఇద్దరూ టీ సిప్‌చేస్తూ కూర్చున్నారు ఓరియంటల్ మ్యూజిక్ సన్నగా వినిపిస్తోంది ఒక కప్పు టీ పూర్తి చేసేసరికి మల్లికకు కాస్త రిలాక్సింగ్‌గా అనిపించింది అసలు బైట తినటంలో ఆ మహత్యముందనుకుంటాను వేరే పరిసరాలు, వేరే ముఖాలు, వేరే వాతావరణం – వేరే ఆలోచనల్లో నిమగ్నమయ్యేట్లు చేస్తాయి పాత ఆలోచనల్లో నుండి తాత్కాలికంగా తప్పించుకునేందుకది మంచి సాధనం!

ఇంటికొచ్చేవరకూ వుల్లాసంగానే గడిచింది

కానీ, జీవితాన్ని అంటిపెట్టుకుని వుండే సమస్యలు రెస్టారెంట్‌లో డిన్నర్ తిన్నంతమాత్రాన పోతే ఈ డాక్టర్లూ, సైకియాట్రిస్టులూ, దేవుళ్ళూ ఎట్సెటరాలందరూ మట్టిగొట్టుకు పోవలసిందే!

ఈ రోజు డాక్టర్ ఏమన్నాడో సరిగ్గా చెప్పనే లేదే?"

అప్పుడే పళ్ళుతోముకుని వచ్చి నైట్‌డ్రెస్ వేసుకుంటున్న మల్లిక భార్గవ్ ప్రశ్నకి తలతిప్పి చూసింది

క్రొత్తగా చెప్పేందుకేం వుంది? సరే, అయితే విను! డాక్టర్ మాటల్లో చెప్పాలంటే 'ఎవ్రీథింగ్ ఈజ్ బ్యూటిఫుల్ ఇన్‌సైడ్! మే బీ, యు ఆర్ డూయింగిట్ రైట్!' అదీ డాక్టర్ పియత్‌సన్ డయాగ్నోసిస్!

కళ్ళు చిట్లించాడు భార్గవ్ 'వెధవా, వెధవ జోకులూను! బోల్డు డబ్బులు పోసి రోగమేమిటో చెప్పరా వైద్యుడూ అంటే ఇదా వాడు చెప్పేది? 'ఎలక్కి ప్రాణసంకటం – పిల్లికి చెలగాటం' అంటే ఇదే కాబోలు! అయితే ఇక చేసేదేమీ లేదంటాడా?'

అతను అన్ని మాటల్లో చెప్పకపోయినా మనం అర్థం చేసుకోవలసిందంతే పోతే ఆఖరి ప్రయత్నంగా హార్మోన్లు వ్రాసిచ్చాడు అదీ నేనడిగితే!"

మాట్లాడకుండా పడుకున్నాడు భార్గవ్ మల్లిక కూడా వచ్చి పడుకుంది

హటాత్తుగా అన్నాడు భార్గవ్ "మనకు పిల్లలు పుట్టరంటే నేన్నమ్మను మల్లీ! లేటైనా పుడతారు చూస్తూండు మా చుట్టాలలో చాలా మందికి పెళ్ళయినాక పది పన్నెండేళ్ళవరకూ పుట్టనివాళ్ళని గురించి విన్నాను అంతెందుకూ, మా అమ్మకి పెళ్ళయిన పదేళ్ళదాకా గర్భం రాలేదట మా ఫామిలీలో అటూ ఇటూ కూడా ఎవరికీ పుట్టకుండా లేరు మనకు మాత్రం ఎందుకు పుట్టరు? నా 'ఇన్‌స్టింక్ట్' ప్రకారం తప్పకుండా పుడతారు "

చిన్నపిల్లాడిలా అతనలా అంటుంటే మల్లికకు నవ్వుతో బాటు బాధా కలిగింది వాస్తవాన్ని జీర్ణించుకోవటం ఇష్టంలేక ఎందుకలా మాయమాటలతో స్వంత మనస్సునే మభ్యపెట్టుకోవటం?

కేవలం 'ఇన్‌స్టింక్ట్స్' వల్ల అన్ని వేళలా పనులవ్వవని నీకు మాత్రం తెలియదా? నిజాన్ని అంగీకరించి ఆ విధంగా సరిపెట్టుకోవటం ఆరోగ్యదాయకం వెంటనే బాధ అనిపించినా ఆత్మద్రోహం కంటే లాంగ్‌రన్‌లో అదే నయం!

మీ చుట్టాలలో చాలా మంది లేట్‌గా ప్రెగ్నెంట్ అయ్యారన్నావు అప్పట్లో మన కుటుంబాల్లో ప్రయివసీ ఎక్కడుండేది? అత్త మామల చాటునా, ఆడపడుచులు, మరుదుల చాటునా వాళ్ళకి స్వేచ్ఛ ఏముండేది? భార్యాభర్తలే అయినా పట్టిగ్గా మాట్లాడుకోవటానికే బిడియపడేవారు ఏవో నియమిత వేళల్లో తప్ప కలియటానికి వీలుండేదికాదు అదీగాక ఆ కాలంలో చిన్నప్పుడే పెళ్ళిళ్ళయ్యేవి గనక పదేళ్ళు ఆలస్యమైనా అమ్మాయి వయస్సు ఏ పాతికేళ్ళకో మించేదికాదు

కానీ ఇప్పటి మన పరిస్థితి చూడు! మనకి పెళ్ళయ్యేసరికే పాతికేళ్ళు దాటాయి మన దాంపత్య జీవితంలో అడ్డు, ఆటంకం లేకుండా మనిషి ఎంత స్వేచ్ఛగా అయితే వుండగలుగుతాడో అంత స్వేచ్ఛగానూ వుంటున్నాం వాళ్ళకీ మనకీ ఎంత తేడానో చూడు!' నచ్చచెబుతున్నట్లుగా అంది

తల విదిలించాడు భార్గవ్ లాజికల్‌గా అది కరెక్టేనేమో నాకు తెలియదు ఒక విషయం చెబుతాను విను

ఇది పాత నిబంధన బైబిల్‌లోనిది క్రీస్తు పుట్టక ముందటిది అప్పట్లో శారా, అబ్రహాం అనే దంపతు లుండేవారు శారా చాలాకాలం గర్భం ధరించలేదు అది వాళ్ళకు చింతగా వుండేది

ఒక రోజు దేవుడు అబ్రహాంకి కనబడి, శారా వలన నీకొక కుమారుడు పుడతాడు శారా దేశమాత అవుతుంది ఆమె ద్వారా భవిష్యత్తులో అనేక మంది రాజులు పుద్భవింపుతారు ' అని ఆశీర్వదిస్తాడు

అబ్రహాం దేవుడికి సాష్టాంగ నమస్కారం చేస్తాడు కానీ దేవుని మాటలకు నవ్వుకుని తనలో తానే ఇలా అనుకుంటాడు వందేళ్ళ ముసలివాడికి కొడుకు పుడతాడా? శారా తొంభైఏళ్ళ వయస్సులో గర్భవతి అవుతుందా?

అబ్రహాం మనస్సులోని శంకను గ్రహించి దేవుడు మళ్ళీ అంటాడు అవును నీ భార్య శారా నీకొక కొడుకు నిస్తుంది అతన్ని నువ్వు ఐజాక్ అని పిలుస్తావు అతనికి, అతని తర్వాత తరాలవారికీ ఎల్లవేళలా నా అభయహస్తం వుంటుంది శారా వచ్చే సంవత్సరం ఈ పాటికి నీకొక కొడుకుని కనటం తథ్యం!

అలా నొక్కి చెప్పి దేవుడు మాయమవుతాడు

ఒక రోజు బాగా ఎండవేళలో అబ్రహాం తన గుడారం బైట కూర్చుని వుండగా దేవుడు మళ్ళీ ప్రత్యక్షమవుతాడు దేవుణ్ణి చూడగానే అతను గబుక్కున లేచి మోకరిల్లుతాడు

దేవా! నా మీద దయవుంచి ఈ దాసుణ్ణి వదిలి వెళ్ళకు నన్ను నీళ్ళు తెసుకురానీ ప్రభూ! ఆ నీటితో నీ పాదాలు కడుక్కుని ఆ చెట్టుక్రింద విశ్రమించువుగాని అంటూ వేడుకుంటాడు

మంచిది అలాగే కానియ్యి అంటాడు దేవుడు

అబ్రహాం వేగంగా గుడారంలోపలికి వెళ్ళి 'తొందరగా పిండితీసి రొట్టెలు కాల్చు' అని శారాతో చెప్పి, గబగబా పశువుల మంద దగ్గరకు వెళ్ళి లేతదాన్నొకటి ఏరి పనివాడికిచ్చి దాన్ని వండమని పురమాయిస్తాడు

సిద్ధమైన వంటకాలతో బాటు పెరుగు, పాలు తీసికెళ్ళి దేవుని ముందుంచుతాడు దేవుడు దాన్ని భుజిస్తుంటే అతను సంతోషంగా చూస్తూ నిలబడుతాడు

నీ భార్య శారా ఎక్కడ?' అడుగుతాడు దేవుడు

గుడారంలో వుందని సమాధానం చెబుతాడు అబ్రహాం

అప్పుడు దేవుడు మళ్ళీ అంటాడు నేను తప్పక వచ్చే సంవత్సరం ఇదే సమయానికి నీ దగ్గరకు వస్తాను అప్పటికి శారాకి కొడుకు పుట్టి వుంటాడు '

గుడారం గుమ్మం లోపల నిలబడి శారా ఈ సంభాషణ వింటూనే వుంటుంది ఆమె తనలో తనే నవ్వుకుని ఇలా అనుకుంటుంది మేమిద్దరం ఇప్పటికే బాగా ముసలివాళ్ళమై పోయాము నాకు పిల్లలుపుట్టే వయస్సు దాటిపోయింది శిథిలావస్థలో వున్న మాకు ఇప్పుడా ఆనందం లభిస్తుందా?

బైట దేవుడు అబ్రహాంతో ఇలా అంటాడు


శారా ఎందుకు నవ్వింది? ఈ ముసలితనంలో మాకు పిల్లలేమిటని ఎందుకనుకుంటున్నది? దేవుడికి కష్టతరమయ్యే పనేదైనా వుంటుందా? నేను వచ్చే సంవత్సరం అనుకున్న సమయానికి వస్తాను అప్పటికి శారా కొడుకుని కనివుంటుంది

లోపలవున్న శారా భయపడి నేను నవ్వలేదని అబద్ధమాడుతుంది కాదు నువ్వు నవ్వావంటాడు దేవుడు

తర్వాత అబ్రహాంతో కొంతసేపు ఏదో మాట్లాడి దేవుడు వెళ్ళిపోతాడు

ఆ తర్వాత కొంత కాలానికి దేవుడు వాగ్దానం చేసినట్లుగానే శారా గర్భవతి అయ్యి కొడుకుని ప్రసవిస్తుంది అతనికి ఐజాక్ అని పేరు పెడతారు

అప్పుడు శారా అనుకుంటుంది 'దేవుడు నా జీవితంలో నవ్వులు పండించాడు లేకపోతే ఈ ముసలితనంలో పిల్లలు పుడతారంటే ఎవరు నమ్మేవాళ్ళు? అని



చూశావా ఎంత అద్భుతమైన విషయమో? అబ్రహాం, శారాలకు దేవుడంతటి వాడు చెప్పినా నమ్మకం కలగలేదు కానీ అక్షరాలా ఆయన చెప్పినట్లే జరిగింది దైవశక్తి ఎంత గొప్పదో చూడు!

ఆశ్చర్యంగా చూసింది మల్లిక ఆమె ఆశ్చర్యం అలా జరిగిందని కాదు దాన్ని భార్గవ్ నమ్ముతున్నందుకు

సైంటిస్టువైయుండి అది నిజమని నమ్ముతున్నావా? నువ్వు చెప్పిన కథలోని అబ్రహాం, శారా చదువూ, విజ్ఞానం లేని అతి మామూలు వాళ్ళు వాళ్ళే అది అసంభవ మనుకున్నారు ప్రూఫ్ కనబడేవరకూ నమ్మలేక పోయారు అట్లాంటిది అన్నీ తెలిసిన నువ్వు నమ్ముతున్నావంటే నాకు ఆశ్చర్యంతో బాటు నవ్వుగానూ వుంది

రైటర్స్ కథల్లో బిగువూ, పాఠకుల్లో ఆసక్తి పెంపొందించటానికి అనూహ్యమైన సంఘటనలు కల్పిస్తూ వుంటారు లోపలి వస్తువు ఎలాంటిదైనా పైన అందంగా గిఫ్ట్‌రాప్ చేసినట్లుగా వున్నదానికి రంగులుపూసి ఆకర్షణీయంగా తయారు చేస్తారు ఇదీ కేవలం అట్లాంటిదే! నీ నమ్మకాన్ని వమ్ము చేస్తున్నందుకు సారీ! నవ్వులాటగా అంది మల్లిక

మల్లిక మాటలకు భార్గవ్ కోపం తెచ్చుకో లేదు పైగా ఒక అజ్ఞానురాలిని చూసి ఒకపెద్ద పండితుడు నవ్వినట్లు చిరునవ్వు నవ్వాడు

సైంటిస్టుని కాబట్టే మనుషులు చెయ్యలేనివి ఎన్నుంటాయో నాకు తెలుసు హైడ్రోజన్, ఆక్సిజన్ కలిస్తే నీళ్ళేర్పడతాయి సరే! ఆ హైడ్రోజన్, ఆక్సిజన్ ఎక్కడినుండి వచ్చాయి? వాటి మూలమేమిటి?

మనం పిల్లలకి ఆడుకోవటానికి పజిల్ సాల్వ్ చెయ్యమని ఇచ్చినట్లే, దైవం ప్రపంచమనే ఒక గొప్ప పజిల్‌ని మనకు ప్రసాదించాడు ఎల్లలు ఎక్కడ ఏదిపెడితే సరైన ఆకారం వస్తుందో ఆలోచించి పజిల్ సాల్వ్ చేసినట్లు పెద్దలు తమ తెలివితేటలతో ప్రపంచంలోని అద్భుతాలను సాల్వ్ చేసి ఒక్కొక్కటీ వెలికి తీస్తున్నారు అంత మాత్రాన సృష్టికి మూలం అయిన దైవశక్తితో మానవశక్తి సమానం కాదు ఇంకా మనుషులకు అంతుబట్టని విషయాలెన్నో వున్నాయి యీ సృష్టిలో

నీ మాటలు వింటుంటే నాకు బైబిల్‌లోని ఇంకొక సంఘటన జ్ఞాపకం వస్తోంది ఇది క్రొత్త నిబంధనలోనిది–

ఏసుక్రీస్తు పన్నెండుగురు శిష్యుల్లో థామస్ అనే ఆయన ఒకడు మిగతా అందరి శిష్యుల్లాగే ఆయనకీ క్రీస్తు అంటే ఎంతో భక్తి!

క్రీస్తు శిలువమీద మరణించిన తర్వాత సమాధిలో నుండి లేచివచ్చి శిష్యులకు కనబడతాడు ఆయన్ని చూసి శిష్యులు పరమానంద భరితులౌతారు అయితే క్రీస్తు వచ్చిన సమయానికి థామస్ అక్కడ వుండడు తర్వాత మిగతా శిష్యులు మేము క్రీస్తుని చూశాము అని చెప్పినప్పుడు థామస్ నమ్మడు

ఆయన చేతులమీద మేకులు కొట్టిన గుర్తులు చూసి, వాటిని నా చేతుల్తో తడిమితేగాని నేను నమ్మను అంటాడు

వారం తర్వాత థామస్‌తో సహా శిష్యులందరూ ఒక ఇంట్లో ... వులు మూసుకుని కూర్చుని వుంటారు ఆ మూసిన తలుపుల గుండానే వచ్చి క్రీస్తు వారిముందు నిలబడతాడు

మీకు శాంతి కలుగుగాక! అని అందర్నీ దీవించి థామస్‌తో ఇలా అంటాడు నీ వేళ్ళతో నా చేతులు పరీక్షించు నీ చేత్తో నా శరీరాన్ని తడిమిచూడు అనుమానాన్ని విడిచి నమ్మకాన్ని నీలో నిలుపుకో!

పరమానందభరితుడైన థామస్ నా ప్రభువా, నా దేవా! అంటూ మోకరిల్లుతాడు

అప్పుడు క్రీస్తు అంటాడు ఇప్పుడు నన్ను చూశావు కాబట్టి నమ్మావు కానీ నన్ను చూడకుండానే నమ్మినవాళ్ళు ధన్యులు!"

నా దృష్టిలో నమ్మకాన్ని మించిందేదీ లేదు మల్లికా! అది ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది మానసిక బలాన్ని చేకూర్చుతుంది మనిషికి ఆ రెండూవుంటే చెయ్యలేనిదేదీ వుండదు

మల్లిక చాలాసేపు ఏం మాట్లాడలేక పోయింది వాదనలో ఓడుతున్నందుకు వుక్రోషంతో కాదు అతనిలో రియాలిటీ ఎలా చొప్పించాలో తెలియక

ఆఖరికి అంది సరే, నువ్వన్నట్లే శారా అబ్రహాంలకు వందేళ్ళ వయస్సులో పిల్లలు పుట్టారనుకుందాం కానీ కొన్నివేల సంవత్సరాలకు ముందు మనిషి కొన్ని వందల సంవత్సరాలు బ్రతికేవాడని పురాణాలే చెబుతున్నాయి మనిషి ఆయుర్దాయం ఎక్కువ కాబట్టి పిల్లలు పుట్టే వయస్సూ ఎక్కువే వుండి వుంటుంది అందువల్ల అదేమీ విచిత్రమూ విభ్రాంతి కలుగచేసే విషయమూ కాకపోవచ్చు

ఏనికేం చెబుతావ్ అన్నట్లు చూసింది మల్లిక

అది పిల్లలు పుట్టే వయస్సే అయితే వందేళ్ళ వయస్సులో పిల్లలా అంటూ వాళ్ళెందుకు విచిత్రపోతారు? సరే నువ్వన్నట్లే అప్పటి ఆయుర్దాయం ప్రకారం సాధ్యమే అనుకుందాం! మనకు నలభై అయిదు ఎలాగో వాళ్ళకు వందేళ్ళు అలాగ అనుకుందాం అలాంటప్పుడు నలభై లోపే వయస్సు వున్న మనకు అంటే చైల్డ్‌బేరింగ్ ఏజ్‌లోనే వున్న మనకు పిల్లలు పుడతారనే నమ్మకముంటే అది అసహజమెలా అవుతుంది?

దీనికి జవాబు చెప్పటం నీతరం కాదన్నట్లు చూశాడతను

మల్లిక ఏదో ఒకటి చెప్పేదే! కానీ ఆ క్షణంలో అచంచలమైన విశ్వాసంతో మెరుస్తున్న అతని కళ్ళు చూస్తుంటే ఆమె కేమీ మాట్లాడ బుద్ధి కాలేదు

చాలాసేపు మాట్లాడకుండా అలాగే పడుకుంది ఈ వాదనలో ఓడిపోతే నాకేమీ విచారం లేదు భార్గవ్! నిజానికి నువ్వే గెలవాలని మనసారా కోరుకుంటున్నాను మనస్సులో నే అనుకుని కళ్ళు మూసుకుంది

(ఇంకాఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎల్ - మందస

★ కొందరు మనుషులు దూరంగా వుంటే మనసులు దగ్గిరవుతాయంటారు మీరేమంటారు?

● దూరపు కొండలు నునుపు అనుకోవడం సహజంకదా లక్ష్మీ ఇదీ అంతే దగ్గిరవుండి ఆప్యాయత కనుబరచలేవారు-దూరం నుంచి కురిపించేది నటనే అవుతుంది

★ స్త్రీ పురుషులకు సమాన విద్యార్హతలు వున్నప్పటికీ వరకట్నం డిమాండు మాత్రం ఎక్కువగానే వుంది దీనికేమంటారు?

● ఆడ-మగ తేడా లేకుండా పిల్లల్ని పెంచాలి నెత్తిన డబ్బేట్టేనా వదుల్చుకోవాలి ఆడపిల్లల్ని అన్న అభిప్రాయానికి తల్లి తండ్రులు స్వస్తి చెపాలి అమ్మాయిలు కూడా ఆర్థికంగా స్వంత కాళ్ళ ప నిలబడకల శక్తి సంపాదించుకున్నాకేపెళ్లి మాట తలపెట్టాలి

ఎస్. హెచ్. పి. జె. మాదగుల.

★ అక్కయ్యా స్త్రీకి వివాహం ముఖ్యమా? ఉద్యోగమా?

● రెండూ ఆమె సంపూర్ణ జీవితంలో భాగాలు మాత్రమే. ఒకటి వుంటే ఒకటి అక్కర లేదనీ కాదు. ఏ ఒకటి లేకపోయినా జీవితం వృధా కాదు.

★ వరకట్నం అనే దురాచారం యీ తరంతో విముక్తి కాదా?

● ఎందుకు కాదు- అయా పార్టీలకి (పెళ్లి పార్టీలకి) కాస్త పౌరుషం, కాస్త లజ్జ వుంటే

★ ఎదుటి మనిషి మనస్తత్వం తెలుసు కోవడం ఎలా?

● అతని ప్రవర్తన చెప్పక చెపూ్తనే వుంటుంది- అతని తత్వం.

డి. ఆర్. బళ్ళారి.

★ దు మన ప్రజలు చూస్తున్న "సినిమా'యే అన్నిటికి మించిన ఒక పెద్ద 'కనికట్టు' విద్య అంటాను

● నిజమే కాని కనికట్టు విద్యా ప్రదర్శనతో బాధ లేదు మోళీవాడు లేవగానే తప్పట్లు కొట్టి అంతా చక్కా పోతారు సినిమాతో అలా కాదు- దాని ప్రభావం ఎదిగీ ఎదగని మనుష్యుల ప్రవర్తనపై చాలా ఎక్కువగా వుంటుంది

★ మన దేశంలో రివల్యూషన్ వస్తే మంచిదా?

● ఏ టైపు? సినిమాల్లో చూస్తున్న టైపా? రచనల్లో చదువుతున్న టైపా?!

ఎ. ఆర్. ఎస్. – వలివేరు .

★ ఆడది మోసం చేస్తే మగవాడు భరించలేడు ఎందుకనో?

● అహం దెబ్బతినిపోతుంది ఓ ఆడముండ నన్ను మోసం చేయడమా? అని అవమానపడిపోతాడు ప్రతీకారం కోసం వేచివుంటాడు నిజాని కింత బాధ దండగ మగవాడిలాగే ఆడదీ అప్పుడప్పుడు మోసం చేయవలసిన అవసరం ఏర్పడుతుందేమో – అని ఆలోచించాలి అని నా అభిప్రాయం

ఎ వి బి ఆర్.– కాకినాడ

★ కె రా గారూ మీరు తెలుగు సినిమాల్లో నటించవచ్చుకదా?

● వచ్చు కాని ఈరోజుల్లో సినిమాలలో ఏం వేషం యిస్తారోనని భయం! అంతే

ఎం పి. – మెట్టపల్లి

★ అక్కయ్యగారూ నాటి తరానికీ, నేటి తరానికి తేడా ఏమిటి? ఆడదాని విలువ ఎంత?

● మారిన విలువలు/ఆమె తనకు తానిచ్చుకున్నంతే

జి. పి. చివటం.

★ స్త్రీ ఆత్మాభిమానంపై దెబ్బతీసే మగవారిని శిక్షించే సెక్షన్ ఏమైనా వుందా మన న్యాయ శాస్త్రంలో?

● ప్రత్యేకించి లేదు ఉన్నా దానివల్ల ప్రయోజనం ఉండదు- అదీ అన్నిటి లాగే కాగితం మీద వుంటుంది

జి. ఏ. కె. హైదరాబాదు.

★ ఆకర్షణకు లోనవని వారుంటారా?

● ఉంటూంటారు- వారు ఆకర్షణ అనేది అభ్యాగతిగా వచ్చి అతిథిగా ఆగి- యజమానిగా తయారై కూర్చుంటుందని- గ్రహించిన వారు

ఆర్. ఆర్. ఆర్. – మంగళగిరి

★ నాడు కన్యాశుల్కం తీసుకొన్న మీరు నేడు మేం వరకట్నం తీసుకుంటే తప్పేముంది?

● సిగ్గులేనితనానికి తప్పు లేదు రామారావుగారూ తప్పకుండా తీసుకోండి-

ఎస్ వి – విజయనగరం


★ నేను ఒక అందమైన అమ్మాయిని చూసి ప్రేమించాను ఆమె నన్ను ప్రేమించింది కాని నా అందాన్ని చూసి హేళన చేసింది ఇప్పుడు కనబడుటలేదు నేనామెని పొందాలంటే ఏం చేయాలి!

● జీవితం సినిమా కద కాదు – ఇష్టం వచ్చినట్టు హీరో హీరోయిన్లకి కావలసినట్టు మార్చుకుంటూ పోవడానికి మీరు తాపత్రయపడ్డం అనవసరం

ఎం. ఆర్. ఎమ్. – సికింద్రాబాదు

★ కొందరు కోరికలు తీర్చమనే దేవుణ్ణి ప్రార్థిస్తారు తప్పు కాదా?

● అలాంటి వాళ్ళు – దెయ్యం ప్రత్యక్షమైనా కోరికలు తీరుస్తాడంటే – పూజించడానికి వెనుక తీయరు భక్తి కారణాలతో కూడివుండదని – నేను నమ్ముతాను □




ఇదిగో, వాడడానికి సులభమైన హేర్-డై. ఎంతో తక్కువ ధరకు.

గోద్రెజ్ పౌడర్ హేర్ డై కాంసెంట్రేట్ మీ కోసమే ప్రత్యేకంగా రూపొందించబడినది.

ఇది భారతదేశపు ఏకైక తనంతటతానే వ్యాపించే పౌడర్ హేర్ డై కాంసెంట్రేట్. అందుకే, మీరు దీనిని ఎంతో తక్కువ పరిమాణంలో వాడుకోవచ్చు!

అన్నిటికంటే ముఖ్యం, ఇది మీకు నమ్మశక్యం కానంత తక్కువ ధరకు లభిస్తుంది!




కలపడం సులభం:
కొద్దిపాటి నీటిలో పౌడర్‌ను కలపండి. అంతే, అది వాడటానికి తయారు!



వాడడం సులభం:
జుత్తుకు కాస్త పట్టించి నెమ్మదిగా లోపలికి రాయండి. అది తనంతటతానే మెత్తగా, అంతటా సమానంగా వ్యాపించి మీ జుత్తును యౌవ్వనవంతంగా చేస్తుంది!






భారతదేశపు ఏకైక తనంతటతానే వ్యాపించే పౌడర్ హేర్ డై.

Godrej

పౌడర్ హేర్ డై కాంసెంట్రేట్

మీరు కోరే నాణ్యత. మీరు ఇష్టపడే ధర.

CLARION/GS/11/244 TEL



అయినవాళ్లు

కె. గోదావరిశర్మ

సాయంకాలం అయిదు దాటాక రోడ్లన్నీ గృహాభిముఖంగా ఒరుగుతాయి వాలుతలం మీద వస్తువులు జారినట్టు రోజంతా ఆఫీసుల్లో బాధ్యతలకు మేకుబందీలైన నీరసప్రాణులు మెల్లగా శరీరాల్ని ఇళ్లకి చేరవేస్తారు వాళ్లలో కొందరికి ఇంటి కంటె ఆఫీసు పదిలం వాళ్ళు ఆఫీసు వదిలి ఇంటికి వెళ్లడమంటే పొగలోంచి సెగలోకి వెళ్లడం లాంటిది అలాంటి ఒక-చిరుద్యోగి మూర్తి

మూర్తి చిన్నప్పటి రికార్డు చాలా క్లీన్‌గా ఉంది అతను బుద్ధిమంతుడనీ, ఈ కాలం ఎల్లలందరిలాంటి వాడు కాడనీ, పెద్దల యెడ వినయ విధేయతలు గలవాడనీ చిరుతప్రాయంలోనే ప్రశంసలు పొందేడు అవే ఇప్పుడు ఉచ్చులై అతని మెడకి బిగుసుకున్నాయి 'మంచివాడు' అనే బిరుదు నిలబెట్టుకోవడానికి కొంత, ఎవరినీ ఎదిరించి సమాధానం చెప్పలేని మెతకదనం కొంత, అడుగడుగునా అతణ్ని అసమర్థుడిగా, అప్రయోజకుడిగా నిరూపిస్తున్న పరిస్థితులు కొంత – వెరసి మూర్తి ఒక మధ్యతరగతి మానవుడు అంచేత ఆఫీసు అయిపోయాక క్లబ్బుల వెంట, స్నేహితులతో షికార్లకీ తిరగడం అతని జాతకంలో లేదు అయిదున్నర అయేసరికి యాంత్రికంగా బలిపీఠం మీదకి అడుగు పెట్టవలసిందే, ఆ రోజు కోటా హాలాహలాన్ని కంఠస్థం చెయ్యవలసిందే

ఆ రోజు కూడా ఎప్పటిలాగే అయిదున్నరకి ఇల్లు చేరుకున్నాడు మూర్తి ఎప్పటిలాగే ఇల్లు సందడిగా, కోలాహలంగా ఉంది – ఏడుపులు, చాడీలు, ఫిర్యాదులతో సమయానుకూలంగా చెవుడు నటించడం ఈ మధ్యే నేర్చుకున్నాడు మూర్తి అతడినుద్దేశించి తల్లి, భార్య, పిల్లలు ఆడే మాటలన్నీ ప్రజల్ని చేరుకోని ప్రజాకవిత్వంలా గమ్యాన్ని చేరడం లేదు

పరీక్ష ఫీజు కట్టడానికి రేపే ఆఖరు రోజట మీ తమ్ముడు గుర్తు చెయ్యమన్నాడు అంది భార్య, కాఫీ గ్లాసు అందిస్తూ

కాఫీ కషాయంలా ఉంది మూర్తి మాట్లాడలేదు

మీరేమో ఏమీ చెప్పరు ఆ అబ్బాయి నన్ను వేధించుకు తింటాడు – అన్నయ్యని నువ్వడుగు, ఒదినా అని నిష్ఠూరంగా అంది లత పెళ్లికి ముందు ఆమెకి ఆ పేరు చక్కగా నచ్చేది ఇప్పుడు తన పేరు చెప్పుకోవడానికే సిగ్గు పడుతుంది లత

మూర్తి విసుక్కున్నాడు పరీక్ష ఫీజు కట్టకపోతే కొంపేమీ మునిగిపోదులే రాయడమే గాని ఎప్పటికైనా పాసవ్వాలా ఏమన్నానా? అన్నాడు

మెల్లిగా మాట్లాడండి అత్తగారు వింటే బాధ పడతారు వారించింది లత అలా అని పరీక్షకి పంపడం మానెయ్యలేం కదా! ఏమో, ఈ సారి గట్టెక్కేస్తాడేమో! అంది ఆశగా

ఆ! ఆ! దానికంటె భాగ్యలక్ష్మి లాటరీలో ఫస్టుప్రైజు రావడం సులువు, నిట్టూర్చి కుర్చీలోంచి లేచాడు మూర్తి

ముసలావిడ గుమ్మం దగ్గరే ఉంది వెంటనే అందుకుంది – బావుందిరా వరస! తోడబుట్టిన వాడికి అదన్నమాట నువ్వు చేసే సాయం! అంది తన సహజ దోరణిలో

నేను చెయ్యగలిగినదేదో నేను చేస్తూనే ఉన్నాను కాని బాగుపడే ఉద్దేశం వాడికి ఏ కోశాన్నైనా ఉంటే కద! చిరాగ్గా అన్నా**డు మూర్తి**

అయితే ఏమిటి, పరీక్ష తప్పడం వాడికి సరదా ఏమిట్రా? వాడి రోజులు బాగులేవు ఆ గ్రహశాంతి ఏదో చేయిస్తే బావుణ్ణంటే నువ్వీ మధ్య మాట వినిపించుకోవడమే మానేసేవు! వాడు బాగానే రాస్తున్నాడు, గాని ఆ పేపర్లు దిద్దడంలోనో

రిజల్సులోనో బోల్తు కుమ్మక్కులట!' కొడుకు పేపర్లో ఏం రాశాడో తను చూసినట్టు, యూనివర్సిటీ పరీక్షల వ్యవహారమంతా తనకి తెలిసినట్టు అందావిడ వెంటనే మళ్ళీ కంటిన్యూ చేసింది ఆ పరీక్ష ఏదో గట్టెక్కితే వాడూ ఓ ఉద్యోగం చూసుకుపోతాడు రాజాలాగ! ఇలాగ మాటలు పడుతూ ఈ పంచనా ఆ పంచనా ఉండడం వాడికేం ఖర్మ, గ్రహచారం కాకపోతే! అని ముద్దుల మూడో కొడుకుని వెనకేసుకొచ్చింది

పూర్వం అలాంటి మాటలు విని మూర్తి చాలా బాధపడేవాడు తల్లి మనసు నొప్పించినందుకు పశ్చాత్తాపపడేవాడు కాని పట్టించుకోవడం మానేశాడు ఈమధ్య ఈ మధ్య అంటే విసుగెత్తిన లత నడుంకట్టి మొగుడి మెతకతనాన్ని కొంత వదిలించినప్పటి నుంచీ ఎవరో ఒకరు పూనుకొని కొంత సంస్కరించకపోతే ఈ మనిషిలో మార్పురాదని నిశ్చయానికొచ్చి, ఆమె ఓ రాత్రి మొగుడికి జ్ఞానబోధ చేసింది

'చూడండీ, కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు మీరు చేస్తారు కాబట్టి మరింత చేయించుకుంటారు ఎవరైనా చెయ్యడానికి మనకేం బాధలేదు ఎంతైనా చేస్తాం కాని చేసిన కొద్దీ చెడ్డవాళ్లం అవుతున్నాం గాని మన మంచితనానికి గుర్తింపుగాని మరేదీగాని లేదు ఇలా అంటున్నానని మరేం అనుకోకండి- ఉన్నమాట చెపుతున్నాను – అత్తగారికి ఎంత చేసినా సంతృప్తి లేదు. ఏదో ఒకటి అంటూనే ఉంటారు మిమ్మల్నీ నన్నూ! ఏదో విధిలేక ఆవిడా మీ తమ్ముడూ మన దగ్గరున్నట్టు, అంచేత మనం వాళ్లని చిన్నచూపు చూస్తున్నట్టూను! మళ్లీ ఇంట్లో ప్రతిదీ ఆవిడ ఇష్టప్రకారమే జరిపించుకుంటారు నోరుపెట్టి మీరు ఏమంటే అనండి గాని ఎల్లకాలం ఇలా అయితే కష్టం సుమండీ! అంది

మూర్తి మాట్లాడలేదు కాని ఆలోచించాడు

భర్త సుముఖత చూసి కొనసాగించింది లత 'ఏం? అంత మనం సొక్కనప్పుడు, ఏదీ వెళ్లి పెద్దకొడుకూ కోడలూ దగ్గర ఓ పది రోజులు ఉండమనండి, చూద్దాం! ఉహు, వెళ్లిన మూడో రోజునే తిరుగు ప్రయాణం, ఒంట్లో బాగులేదనో, నీళ్లు పడలేదనో, బాబిగాణ్ణి చూడాలనిపించిందనో సాకు పెట్టి! ఎవడిక్కావాలండీ, మీ పిచ్చిగాని!" అని ముగించింది

ఆ తర్వాత అప్పుడప్పుడు ఇలాంటి ప్రసంగాలు దంపతుల మధ్య జరిగాయి కొంచెం ధైర్యం నేర్చుకోమని, మన ఇష్టాయిష్టాలు పైకి చెప్పడం నేరం కాదని, ఎంత తల్లయినా ఎల్లకాలం కొడుకు మీద నిరంకుశత్వం కూడదని, మొగాడు ఇన్నేళ్లొచ్చి పెళ్లి, పిల్లలు, సంసారం ఏర్పడ్డాక అయినా స్వంత వ్యక్తిత్వం, స్వంత బుర్ర సంపాదించుకోవాలనీ – భర్తకి శతవిధాలుగా నూరిపోసింది లత ఆమె

అయినవాళ్ళు

కంఠశోషకి ఫలితం కనిపించకపోలేదు

అదిగో అప్పటి నుంచీ భార్య మాటల్లో నిజం, తల్లి ప్రవర్తనలో మూర్ఖత్వం, తన అసమర్థత స్పష్టంగా తేటతెల్లమవుతున్నాయి మూర్తికి కాని ఇన్నేళ్ళుగా మెదడుకి పట్టిన తుప్పు అంత త్వరగా వదులుతుందా?

రాత్రి భోజనాలయ్యాక ఆకులు రాస్తూ చెప్పింది లత రేపు ఏకాశి ఉపోషం ఉండి, ఎల్లుండి ద్వాదశి బ్రాహ్మడికి భోజనం పెట్టుకుంటారట అత్తగారు

బ్రాహ్మడంటే వెంకన్న పంతులు పుట్టడం బ్రాహ్మణ కుటుంబంలో పుట్టేడు గాని వాడికి లేని దుర్వ్యసనాలు లేవని, వాడంత కర్మ చండాలుడు ఇంకొకడు లేడని, వాడికి భోజనం పెడితే పుణ్యంకాదు కదా, పాపం చుట్టుకుంటుందనీ ఇంతకు ముందే విశదంగా చెప్పేడు మూర్తి తల్లికి

వాడి పాపాన వాడే పోతాడు వాడు ఎక్కడో ఏదో చేస్తాడని, ద్వాదశి పారణ చేసి బ్రాహ్మడికి కాకపోతే మరో కులం తక్కువ వాడికి భోజనం పెట్టుకుంటావుట్రా? అని బుగ్గలు నొక్కుకుంది ఆవిడ

'ఏం ఎందుకు పెట్టకూడదు? బ్రాహ్మడికంటె మరో కులపువాడు ఎందులో తక్కువ? అని మూర్తి ఎప్పుడూ అడగలేకపోయాడు అడిగే దమ్మల్లేవు అతడికి

'పోనీ, వాడొక్కడే ఉన్నాడా లోకంలో బ్రాహ్మడు? ఇంకెవడినో పిలవకూడదా?' అని చూశాడు

"బావుందిరా మీ నాన్నగారు ఉన్నప్పటి నుంచీ వాణ్ణే పిలుస్తున్నాం ఏ కార్యానికైనాను ఇన్నాళ్ళూ పనికొచ్చిన వాడు ఇప్పుడు చేదైపోయేడా? నీవి మరీ విపరీతపు మాటలు కాకపోతే!' అని కోప్పడింది ఆవిడ

మూర్తి నోరు మూసుకున్నాడు ఆవిడతో వాదించి ప్రయోజనంలేదు 'తివిరి ఇసుమున తైలంబు దీయవచ్చు ' కాని కన్నతల్లి 'సెంటిమెంటు అతడి తెలివితేటల్ని, లోకజ్ఞానాన్ని నోరు నొక్కేసింది

చెయ్యని అన్నాడు మూర్తి, భార్యతో


మన ఇంట్లో మనకి ఇష్టంలేని పనులు జరుగుతున్నా అవి ప్రయోజనం లేనివని తెలిసినా ఏమీ చెయ్యలేం తప్పదు పెద్దవాళ్ళ మనసులు బాధ పెట్టడం ఇష్టంలేక మూఢాచారాల్ని, పాతకాలపు పద్ధతుల్నీ కొనసాగనిస్తున్నాం మన ఇంట్లోనే కాదు, ఎక్కడా అలాగే ఉంది సెంటిమెంట్ల బురదలో కూరుకుపోయాక లాజిక్కు, రీజను పనిచెయ్యవు నిట్టూర్చాడు మూర్తి అతడికి తను కాలేజీ రోజుల్లో చదువుకున్న తిలక్ కవిత్వంలో కొన్ని వాక్యాలు గుర్తొచ్చాయి

'వీళ్లందరూ సగం సగం మనుష్యులు
మరో సగం మరుగుపడిన భయస్తులు బాధాగ్రస్తులు
వీళ్లందరూ ముక్కలైన గాజుపెంకులు
చెల్లా చెదురైన మురిగ ముత్యాలు
కల్లా కపటం తెలియని కబోది గుంపులు
తమని తామే మోసగించుకునే విధ్యాధికులు విదూషకులు
తమ చెట్టు కొమ్మని తామే నరుక్కునే అమాయకులు సంప్రదాయకులు

'మమ' అనుకున్నాడు మూర్తి, ముక్కూ చెవులూ పట్టుకుని, ఆ తర్వాత కళ్ళు మూసుకుని నిద్రకుపక్రమించాడు

* * * * *

పొద్దున్న మూర్తి ముందు గదిలో కూర్చుని షేవ్



చేసుకుంటూ ఉండగా వచ్చాడు హరిప్రసాద్ ఇద్దరూ ఒకే ఆఫీసులో ఒకే కేడరు గుమస్తాలు అంతేకాక ఒకరి కష్టాలకి మరొకరు సానుభూతి చూపించే సహృదయులు

మామూలు పలకరింపులు అయ్యాక వచ్చిన విషయం బయటపెట్టాడు హరిప్రసాద్ మూర్తిగారూ! మీ పరిస్థితీ బాగుండదని తెలుసుగాని ఒకవేళ వీలైతే మీ దగ్గరుంటేనే సుమండీ అర్జంటుగా ఎనభై రూపాయలు కావాలి అన్ని సోర్సెసూ ప్రయత్నించాను ఈసారి ఏమిటో మన జాతకం సమయానికి ఎవరి దగ్గరా లేవు

మూర్తి నీరసంగా చిరు నవ్వు నవ్వాడు మా తమ్ముడి పరీక్ష ఫీజు కట్టడానికి ఇవాళే ఆఖరు రోజు నాకూ ఇంతవరకు ఏదీ జతపడలేదు ' గొంతు తగ్గించి కొనసాగించాడు ఇవాళ ఓ చోట దొరికే అవకాశం ' ఉంది లెండి ఎక్కడో ' చెప్తే ఆశ్చర్యపోతారు – మన మేనేజరుకే వేశాను ఇంతకుముందే చెప్పి ఉంచేన్లెండి. ఈ అవసరం కోసం అలాగే తీసుకెళ్లమన్నాడు ఇవాళ మరెందుకు. వీలైతే టూ హండ్రెండ్స్ ఇమ్మంటాను మనిద్దరికీ సరిపోతుంది అన్నాడు

హరిప్రసాద్ కృతజ్ఞతా పూర్వకంగా చూశాడు

మూర్తికీ మనసు బాగుంది తను ప్రసాద్‌కి సహాయం చెయ్యగలిగితే బాగుంటుంది అతను ఇంకా అవివాహితుడు కావడం వల్ల అతనే తనకి తరచుగా సాయం చేస్తుంటాడు ఇప్పుడు ఋణం తీర్చుకునే అవకాశం వచ్చింది

ఒరే బాబీ రహస్యంగా పిలిచాడు కొడుకుని, తల్లి వినకుండా

వాడొచ్చాడు చేతిలో పలకతో

వొంటింట్లో మీ **అమ్మ ఉందా** నాయనమ్మ **ఉందా, చూసిరా అని** పంపించాడు

అమ్మే ఉంది నాన్నా నాయనమ్మ పెరట్లో ఉంది అన్నాడు వాడు, చూసి వచ్చాక

అయితే మామయ్యగారికి కొంచెం కాపీ చేసిమ్మని చెప్పు **అమ్మతో** వేగం రావాలి అని తొందరపెట్టేడు

హరిప్రసాద్ వాళ్లింటికి రావడం మూర్తి తల్లికి ఇష్టంలేదు దానికి – పూర్వం జరిగిన సంఘటన ఒకటి కారణం

బాబిగాడి గత పుట్టిన రోజుకి హరిప్రసాద్‌ని భోజనానికి పిలుద్దామనుకున్నాడు మూర్తి ఇంట్లో **ఆడవాళ్లిద్దరూ** దానికేం భాగ్యం, **అలాగే** పిలవమన్నారు మధ్యాహ్నం కూర్చుని ఏమేం వంటలు చెయ్యాలో ఆలోచించుకుంటూంటే మూర్తి తమ్ముడు వచ్చి విషయం తెలుసుకున్నాడు హరిప్రసాద్ గారినా? అమ్మా నువ్వొప్పుకున్నావూ? అతను షెడ్యూల్ కేస్టు తెలుసా? అనడిగేడు

ఆఁ! అని నిర్ఘాంతపోయింది తల్లి

సాయంకాలం ఆఫీసు నుండి రాగానే మూర్తికి నెత్తిన బాగా అక్షింతలు పడ్డాయి ఎలా పుట్టేవురా

అయినవాళ్ళు

బ్రాహ్మణ పుట్టుక? ఏ ఒటేల్లోనో ఏదో **అఘోరించక** ఇంటిక తీసుకొచ్చి, నీ పక్కని పీట వేసి కూచోబెట్టి వొడ్డించాలని నీకెలా అనిపించిందిరా? పాపం అనేనా తో చలేదా? ఇదుగో చెబుతున్నాను – నేను చచ్చేక నా తలకొరివి పెట్టి, అప్పుడు చెయ్యి ఇలాంటి అపభ్రంశ పనులు! ఇంటో నా మటం ఉన్నంతవరకు ఇలాటి నీతి తక్కువ పనులూ జాతి తక్కువ పనులూ నేను సహించను తెలిసిందా? అంటూ రుణాయించేసింది

మర్నాడు హరిప్రసాద్‌కి ఏదో విధంగా సర్ది చెప్పుకున్నాడు మూర్తి **అతడు** నవ్వి ఊరుకున్నాడు **ఆ** సంఘటనతో మూర్తికి ప్రసాద్ పట్ల స్నేహభావం మరింత పెరిగిందే గాని తగ్గలేదు

ఆ తర్వాత ఒకటి రెండుసార్లు హరిప్రసాద్ మూర్తి ఇంటికి వచ్చినా ముందు గదిలోకే ప్రవేశం మహా **అయితే** గ్లాసుడు మంచినీళ్లు **అతడికి ఆతిథ్యం ఆ** గ్లాసు పనిమనిషి చేత తో మించి, తను మళ్లీ మడినీళ్లు చిలకరించి కడుక్కుని ఇంట్లో పెట్టుకునేది ముసలమ్మగారు

ఒకవేళ బై ఎనీ మిస్ చాన్స్. ఈ ప్రయత్నం ఫెయిలయితే – మీకు ఇవాళే అవసరమా? 'అనడిగాడు మూర్తి

ఔనండీ! నా **అవసరమూ** మీ అవసరమూ ఒకటే నాకూ మా **తమయ్ముడి ఫీజు** కట్టడానికే వీలైతే చూడండి **లేకపోతే ఆఫీసుకెళ్లేక** ఇంకేదైనా ప్రయత్నం చేద్దాం ఇవాళ కాకపోతే రేపు ఫైనుతో కట్టాలి! మరో పది రూపాయలు అన్నాడు హరిప్రసాద్ కాఫీ **తాగి** "వస్తా మరి అని చెప్పి బయలుదేరాడు

★ ★ ★ ★

ఆఫీసు కెళ్లాక మేనేజర్ని కలిసి డబ్బు విషయం కదిపాడు మూర్తి **అయితే అయనకీ** అనుకోని ఖర్చేదో వచ్చి పడిందట 'నీ కిస్తానని కమిట్ అయ్యాను కాబట్టి ఓ వంద **అయితే** సర్దగలనోయ్' అంతకంటే ఎక్కువ కష్టం **అన్నాడు**

మూర్తి సరేనని పుచ్చుకున్నాడు

ఆ డబ్బు తమ్ముడి కివ్వడమా హరిప్రసాద్ కివ్వడమా ఒక్క క్షణం సేపు **ఆలోచించాడు** హరిప్రసాద్ కిస్తేనే అది సద్వినియోగమవుతుందనిపించింది **అతనికి** త్వరగానే నిర్ణయానికి వచ్చాడు

ఆ డబ్బు తీసుకెళ్లి హరిప్రసాద్ కిచ్చి వచ్చాడు

★ ★ ★ ★

సాయంకాలం యుద్ధానికి సిద్ధపడే వచ్చాడు మూర్తి రాగానే చెప్పనే చెప్పింది లత తను మరి డబ్బు ఇవ్వడని తల్లీ తమ్ముడూ ఒక నిర్ణయానికి వచ్చేశారట అందుకని ఆవిడ తన మెళ్లో ఉన్న ఒంటిపేట గొలుసు తీసి చిన్నకొడుకు చేతికిచ్చేసిందట ఇస్తూనూ, ఇచ్చేక గంట సేపటి దాకానూ ఏదో వల్లిస్తూనే ఉందట అది పట్టుకుని వెళ్లిపోయాడట అతని తమ్ముడు నేను ఏమంటే ఏం జరుగుతుందోనని నేనేమీ కల్పించుకోలేదు నిన్న చెప్తే మీరు ఉందనీ లేదనీ ఏమీ మాట్లాడలేదు నేను మాత్రం ఏం చెయ్యను? ఆవిడకి నా మీద కూడా పీకల్దాకా ఉంది ఇందాకా కాఫీ చేసి ఇస్తే తాగలేదు అంది లత

మూర్తి దీరహంగా ఆలోచిస్తూ ఉండిపోయాడు

"చూడండి! ఇన్నాళ్ళు ఇంత చేసీ చివరికి మీకు ఎలాంటి ముద్ర పడిందో! మీరు డబ్బు ఇవ్వకపోబట్టే కద, ఆవిడ తన మెళ్లో గొలుసు తీసి ఇవ్వాల్సి వచ్చింది! అంది లత మళ్లీ, బాదగా

"పోనీలే, ఫర్వాలేదు సద్వినియోగమే అయింది కద! పోయేటప్పుడు పట్టుకుపోతుందా ఏమిటి ఆ గొలుసు? తన కొడుకు అవసరానికే పనికొచ్చింది కద అన్నాడు, మూర్తి పొడిగా

కాని లోకం ఏమనుకుంటుంది? ఈవిడ ఈ పని చేసి ఊరుకుంటారా? రేపటి నుంచి ఊరంతా మీ మీదా నా మీదా ప్రచారాలో! ఆందోళన వ్యక్తమైంది ఆమె గొంతులో


'కానీ! ఇంకా ఏమేం కావాలో!' అన్నాడు మూర్తి

రాత్రి మూర్తి తమ్ముడు వచ్చి తను సేకరించిన సమాచారమంతా తల్లికి వివరంగా చెప్పేడు "అన్నయ్య ఇవాళ వాళ్ల మేనేజరు దగ్గర అప్పు తీసుకున్నాడట తీసుకుని ఆ హరిప్రసాద్‌గారి తమ్ముడి ఫీజు కట్టడానికి అతనికిచ్చాడట అంటే నా పరీక్ష ఫీజు కట్టడం ఇష్టం లేకే కదా! ఇప్పటికైనా తెలిసింది కదా వీళ్లకి నీ మీదా నా మీదా ఎంత అభిమానం ఉందో అని మెల్లి మెల్లిగా పురెక్కించాడు


ముసలావిడ మాత్రం మెల్లిగా మాట్లాడలేదు పడగదిలో ఉన్న కొడుకూ కోడలూ వినాలనే గట్టిగా, ఔను మరి! ఆ మాల వాటి చెయ్యలేదన మాట కన్నతల్లీ సొంత తమ్ముడూను! పిదప కాలం, పిదప బుద్ధులూను ఉట్టినే అన్నారా అయినవాళ్లకి ఆకుల్లోనీ కానివాళ్లకి కంచాల్లోనీ అని అని సణుక్కుంది

మూర్తి భార్యతో అంటున్నట్టుగా తల్లికి వినీవినిపించకుండా అన్నాడు 'ఆకులో కంచాలో, వేళకి వడ్డిస్తున్నవాళ్ళు ఉన్నందుకు సంతోషించాలి, అధికారాలు చలాయిస్తే అభిమానాలు ఎక్కణ్ణించి పుట్టుకొస్తాయి "

ముసలావిడకి ఎదురు బాణం వెయ్యడానికి ఏమీ దొరక్క తనలో తను ఏదో గొణుక్కుంటూ ఉండిపోయింది □



పూర్తి గ్రామనిషి మలవిసర్జన పదార్థాలను ఉపయోగించుకుంటూ పని చేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ (వెనక నున్న లెట్రిన్ రూమ్‌లను గమనించండి)



బయోగ్యాస్ ప్లాంట్ నుండి వచ్చే ఎరువులోని కొంత భాగం వెనకనున్న చేపలగుంటలో ఉపయోగిస్తారు


బయోగ్యాస్ – ఇతర ఉపయోగాలు

బయోగ్యాస్ విజ్ఞానాన్ని మనం అన్నివిధాల ఉపయోగించుకుంటే గ్రామాల రూపురేఖలను పూర్తిగా మార్చవచ్చు సుఖసంతోషాలను చిందులు వేయించవచ్చు ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు తేవచ్చు


కుళ్ళిపోయే కర్బన వ్యర్థ పదార్థాలను బయోగ్యాస్ ప్లాంట్ ఇందనం మరియు ఎరువుగా మారుస్తుందని ఇంతకుముందే తెలుసుకున్నాం రసాయనిక ఎరువుల కొరకు రైతులు పడే ఇబ్బందులు అనేకం వ్యవసాయమే ముఖ్యమైన గ్రామీణ జీవితంలో ఎరువు ఎంతో ముఖ్యమైనది రోజు రోజుకు తరిగిపోతున్న వంట ఇంధనం వనరులు మరియు వాటిని ప్రోగు చేసుకోడానికి ఆడవారు పడే కష్టాలు పెరిగిపోతున్నాయి ఈ జంట సమస్యలను పరిష్కరించడంలో బయోగ్యాస్ ప్లాంట్లు తోడ్పడతాయి

గ్రామ ప్రజలు కాలకృత్యాలు బయట తీరుస్తారు వీటివల్ల రోగాలు వ్యాప్తి చెందే అవకాశాలు చాలా ఉన్నాయి వీటిని అరికట్టడానికి కమ్యూనిటి లెట్రిన్‌లు నిర్మించి బయోగ్యాస్ ప్లాంటును జోడించవచ్చు కుటుంబ సైజు ప్లాంట్లకు కూడా లెట్రిన్ (రూమ్) లను కలుపవచ్చు దీనివల్ల ముఖ్యంగా మహిళలకు ఎంతో సౌకర్యాన్ని చేకూర్చిన వారమే కాక మలవిసర్జన పదార్థాల నుండి ఇందనం మరియు ఎరువును సంగ్రహించి గ్రామ పరిసరాల శుభ్రతను పెంపొందించిన వారమవుతాము ఆసక్తికరమైన గ్రామస్తులు ఉత్సాహకరంగా పనిచేస్తూ సహకరిస్తే కమ్యూనిటీ బయోగ్యాస్ ప్లాంట్లను నిర్మించి వెలువడే గ్యాస్‌తో పండమర,

బయోగ్యాస్‌ను చాలా రకాలుగా ఉపయోగించుకోవచ్చు



బయోగ్యాస్ ఉపయోగాలు సమానపు విలువలు




హీరో పాత్ర వహించిన బయోగ్యాస్ ప్లాంట్

నీటి సౌకర్యం, పశువుల మేత నరికే యంత్రం, వీధి మరియు ఇంటి లైట్లు మరియు విద్యుచ్ఛక్తిని జనింపజేసి ఇతర కార్యక్రమాలకు ఉపయోగించి అందరి అవసరాలను తీర్చుకోవచ్చు

బయోగ్యాస్ ప్లాంటు నుండి వచ్చే పలచని ఎరువును పలు రకాలుగా వాడుకోవచ్చు దీన్ని మరికొంత నీటితో కలిపి నేరుగా వ్యవసాయ భూములపైకి పంపవచ్చు చేపలను లేక శైవలాలను (ఆల్గె) గుంటలలో పెంచడానికి కూడ పలచని ఎరువును వాడవచ్చు శ్రీ పరాశక్తి మహిళా కాలేజీ – కోర్టాలమ్ (తమిళనాడు) లో ఎరువులోని కొంత భాగాన్ని చేపల గుంటలలో వేసి మిగతా దాన్ని చెట్లను పెంచడానికి ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా ఒక పనిలో వెలువడే అంత్య పదార్థాలు రెండవ పనికి మొదటి పదార్థాలుగా మారతాయి ఇదే పద్ధతిలో ఇంకా ఎక్కువవాటిని ఒకదానితో నొకటి కలిపి "ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్" స్థాపించవచ్చు. సరియయిన రీతిలో ప్రకృతి వనరులను ఉపయోగించుకోడానికిగాను బయోగ్యాస్ ప్లాంట్ హీరో పాత్ర వహిస్తుంది

– వ్యాసం, ఫోటోలు బొమ్మలు
టి సంపత్‌కుమార్

(పైవారం బయోగ్యాస్ – సమస్యలు)






మీ కుమార్తె ఎంతో ఉత్సాహం, తెలివితేటలూ గల పిల్ల. ఆమెలో ప్రతిభా సామర్థ్యాలు నిద్రాణమై ఉండవచ్చు త్వరలోనే మంచి నర్తకి లేదా పేరుపొందిన సంగీత విద్వాంసురాలు కావచ్చు మీరు అలా కలలు కనడం లేదా ఏమిటి? ఇప్పుడు మీరు ఆమెకు ఒక టీవీ కొంటే ఆమె వాటిని సాధించగలదు. టీవి ద్వారా మీ అమ్మాయి ఎన్నో విషయాలను చూసి నేర్చుకోగలదు. అసలు మీరు యీ మధ్య టీవిలో కార్యక్రమాలు చూశారా? ఈరోజుల్లో టీవిలో శాస్త్రీయ నృత్యం, సంగీతం, ప్రపంచ వార్తలు, విజ్ఞాన శాస్త్ర వింతలు, ప్రపంచ వింతలు, క్విజ్ వగైరా వంటి అద్భుతమైన కార్యక్రమాలు ప్రసారం అవుతున్నాయి అందుచేత మీరు యింటికి ఒక టీవి కొని పట్టుకువస్తే, మీ పాప పక్కవాళ్ళింటికి వెళ్ళి టీవి చూడవలసిన అవసరమే ఉండదు మరి!

ఇప్పుడు మీరు ఏదో ఒక టీవీ

కొనేముందు, దానికి మంచి నమ్మకమైన పేరు ఉన్నదో లేదో చూడండి వార్తలు చదివే వ్యక్తి కనురెప్పలమీద ఉన్న వెంట్రుకలు సైతం స్పష్టంగా మీరు చూడగలగాలి.

సాలిడైర్‌లో మీరు చూడగలుగుతున్నట్టుగా, బొమ్మ అంత స్పష్టంగా కనపడాలని మీరు పట్టుబట్టాలి. సాలిడైర్ ఉన్న ఎవరినైనా కూడా అడగండి ఈనాడు అందరూ ఆ టీవీనే ఎందుకు కావాలనుకుంటున్నారో అప్పుడు మీకు అర్థమవుతుంది



Solidaire
-that seldom fails!

Insight DE 183

పడమటు సంధ్యారాగం

(ఆదూరి సావిత్రి)

(గత సంచిక తరువాయి)

కాలేజీ కారిడార్‌లో నడుస్తున్న ఛాయ పడగెత్తిన పామును చూసిన దానిలా ఒకచోట టక్కున ఆగిపోయింది.

అక్కడున్న వైట్‌పిల్లర్‌మీద నల్లని అక్షరాలు ..

'ఛాయ, పాంచజన్యల ప్రేమ కథ. ఎన్నో సంవత్సరాల తరవాత ప్రియురాల్ని చూసిన ప్రేమికుడి హర్షం... "

కళ్ళు తిరిగినంత పనయింది ఛాయకు. ఎవరిమొహం చూడాలన్నా గిల్టీగా.... సిగ్గుగా.... కదిపితే ఏడ్చేసేటట్లుగా ఉన్నది

ఇక్కడ స్టూడెంట్స్‌కు తనంటే ఇంత తేలిక అభిప్రాయంలేదు లెక్చరర్స్‌కు కూడా.

ఇదంతా పాంచజన్య పనే! ఎవరికీ దొరకకుండా ఏదైనాసరే చేసెయ్యగల సమర్థుడు.

భుజంమీద చెయ్యి పడేసరికి తుళ్ళిపడి చూసింది, ఛాయ

అక్కడ విజయను చూడగానే కళ్ళలోకి చివ్వున నీళ్ళు తన్నుకొచ్చాయి .

అప్పటికే దొంగచాటుగా ఆ అక్షరాలను చాలామంది కుతూహలంగా చదివినట్లు వాళ్ళ మొహాలే చెపుతున్నాయి.

"ఇదేమిటిలా జరిగింది? ఎప్పుడూ లేనిది ఎవరు రాశారు? అసలిలా రాయాలనే ఆలోచన వాళ్ళ కెందుకొచ్చింది? పాంచజన్య నీ కిదివరకే తెలుసా?" నెమ్మదిగా అన్నది విజయ.

"ఇంటికెళ్ళిపోదాం" అన్నది ఛాయ.

జరిగిన కథ–10:– ఇందుకూరు కాలేజీలో ఛాయ లెక్చరర్‌గా చేరింది. ఆమె వెంట తల్లి అన్నపూర్ణమ్మ, తమ్ముడు రాజీవ్ ఇందుకూరు వచ్చేసారు ఛాయ కుటుంబానికి విజయ కుటుంబానికి సన్నిహితం ఏర్పడింది ఛాయ వాళ్ళ మేడమీద గదిలో ఉండే సుధీర్ ఆమెను ప్రేమిస్తాడు పెళ్ళిన అనసూయ రాజీవ్‌కి ప్రేమలేఖ రాసింది. రాజీవ్ అనసూయకు రాసిన ఉత్తరం ఆమె తండ్రి చేతిలో పడింది అనసూయవాళ్ళు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయారు ఛాయ తన స్టూడెంటు లీల పడే కష్టాలు చూసి జాలి పడుతుంది అన్నపూర్ణమ్మ మరిది కొడుకు శ్రీనివాస్ వచ్చాడు శ్రీనివాస్ లీలల పెళ్ళి ఇందు కూరులో జరిగిపోయింది సుధీర్ ఛాయ నోటి వెంటే ఆమె కూడా తనని ప్రేమించిన సంగతి వినగలిగాడు రాజీవ్ కాలేజీ ఎలక్షన్లలో పోటీ చేసి ప్రెసిడెంట్‌గా నెగ్గాడు. వనభోజనాలకు వెళ్ళినప్పుడు ఛాయకు కాబోయే భర్తగా సుధీర్‌ను అందరికీ పరిచయం చేసింది విజయ సుధీర్‌తో సినిమా కెళ్ళిన ఛాయ పాంచజన్యను అక్కడ చూసి సగం సినిమాలోనే ఇంటికి వచ్చేసింది.

"ఒద్దు, భయపడి పారిపోయినట్లుంటుంది" అంటూ ఛాయను దూరంగా చెట్లు కిందికి తీసికెళ్ళి "చెప్పు" అన్నది విజయ

ఛాయ చెప్పిందంతా విని "అయితే.... ఇదంతా పాంచజన్య పనే అంటావా?" అన్నదామె సాలోచనగా

"ఔను ఎప్పుడూ లేనిది.... ఇప్పుడే ... అదీ వాడి పేరుతోనే నా పేరు కలిపి ఇంత అసహ్యంగా ఎందుకు రాస్తారు?" అన్నది ఛాయ

"మనం దీన్ని ఎలాగైనా ఎదుర్కోవాలి. పాంచజన్య భార్యకు చెపుదాం. సాటి ఆడది. అర్థం చేసుకుంటుందేమో చూద్దాం. డబ్బూ, ఉద్యోగం ఇచ్చి కొనుక్కుంది గనక, వాడిమీద అధికారం కూడా సంపాయించుకునే ఉంటుంది. ముందు నువ్వు ధైర్యంగా ఉండు. నీ అంతట నువ్వెవరికీ సంజాయిషీ ఇవ్వకు. పాంచజన్యను చూసి భయపడకు కేర్‌లెస్‌గా ప్రవర్తించు. నేను ముందు మన లేడీస్ అందర్నీ కూడగడతాను." అంటూ లేచింది విజయ

ఆ సాయంత్రం లేడీ లెక్చరర్సందర్నీ తన ఇంటి కాహ్వానించి ఓ సమావేశాన్ని ఏర్పాటుచేసి, ఛాయ పరిస్థితి గురించి చర్చించింది విజయ

"ఆ అమ్మాయి మనకన్నా చిన్నది అగాధంలో కూరుకుపోబోతోంది. మనం అన్ని విధాలా తనకన్నా పెద్దవాళ్ళం చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నాం. అనాగరికంగా ఆమెనింకా లోపలికి తొక్కెయ్యాలని, ఆమె పరిస్థితుల నాధారంగా తీసుకుని ఛాయను హేళన చెయ్యాలనీ చూడొద్దు. ఇలాంటి ఆపద రేపు ఇంకొకరికి రావచ్చు మనం కలిసికట్టుగా దీన్ని ఎదిరిద్దాం. ఛాయకు మనం కవచంలా నిలబడదాం. మనలో ఈ ఐక్యత చూస్తే.. మగవాడు పశువులా ప్రవర్తించటానికి జంకుతాడు. " అంటూ విజయ అందర్నీ కన్విన్స్‌చేసి ఓదారికి తేగలిగింది. వాళ్ళందరి సపోర్ట్‌తో ఛాయ పాంచజన్యను, అతని [illegible]ల్ని గడ్డిపోచలా తీసి పారెయ్య గలిగింది ..

అంతా కలిసి అతనింటికి వెళ్ళి, అతని భార్య రమను ఒంటరిగా కలుసుకున్నారు. రమ విజయ స్టూడెంటే.

వాళ్ళు చెపిందంతా విని నిర్ఘాంతపోతూ, "నిజంగా.... ఇదంతా నాకు తెలీదు మేడం. ఆయనింకోసారి ఛాయగారి జోలికి రాకుండా నేను చూస్తాను. ఈసారికి క్షమించండి" అన్నది రమ గిల్టీగా.

కొంచంసేపుండి ఇంటి కొచ్చేశారంతా.

ఇదేమీ తెలియని పాంచజన్య హుషారుగా ఇంటికొచ్చాడు. పూల పొట్లం రమ చేతికిస్తూ, "డార్లింగ్. .. ఈరోజు మన మ్యారేజ్ డే కదూ? స్పెషల్‌గా ఏదన్నా ఇవ్వాలి." అన్నాడు.

"ఉదయం స్వీట్స్ చేసిపెట్టానుగా?" అన్నది రమ.

"ఆ స్వీట్స్ కాదు నువ్వు స్పెషల్‌గా ఇవ్వాలి."

"ఓ. కే నాకేం అభ్యంతరంలేదు. అసలు నేనే. .. ఈరాత్రికి మీకు స్పెషల్‌గా స్వీట్స్ ఇద్దామనుకుంటున్నాను."

"అయితే తొందరగా స్నానం చేసేసి వస్తాను. డాబామీద వెన్నెల్లో కూచుందాం" అంటూ బాత్రూంలోకెళ్ళి కూనిరాగాలు తీస్తూ స్నానం చేసి బయటకొచ్చి, తెల్లని పంచెను లుంగీలా కట్టుకుని, చారల షర్టు వేసుకుని, ఒళ్ళంతా పౌడర్ చల్లుకుని, తల దువ్వుకుని, ఈల వేసుకుంటూ డాబామీద కెళ్ళాడు పాంచజన్య.

వెన్నెలలో కూర్చుని, పళ్ళెంలో ఉన్న మల్లెపూలు మాల కడుతోంది రమ. ఆమె జడ, పైట, వెనకనుంచి నేలమీద పారాడుతున్నాయి. వాల్చుకున్న కనురెప్పలమీద ఒక చంద్రకిరణం పడి తమాషాగా మెరుస్తోంది. బిగించిన పెదవులు ఆమె మూడ్‌ను తెలియజేస్తున్నాయి....

"ఎంతందంగా ఉన్నావో తెలుసా?" ఆమె ఎదురుగా కూర్చుని అన్నాడు పాంచజన్య.

ఒకప్పుడయితే ఈ ప్రశ్నకు పులకించిపోయేది. గర్వపడేది మురిసిపోయేది....

ఇప్పుడా ప్రశ్న వింటుంటే మంచుగడ్డ పెట్టి బలంగా నొక్కుతున్నట్లుంది. ఛాయ గుర్తొస్తోంది నిగ్రహంగా అతన్ని గమనిస్తోంది రమ

"రమా" ఆమె దగ్గరగా జరుగుతూ అన్నాడతను.

"చెప్పండి."

"నువ్వంటే నా కెంతిష్టమో తెలుసా?'

పాంచజన్యకు తండ్రి చనిపోయాడు ఆయనతో పాటే పలుకుబడి, వెల్లువలా వచ్చిపడ్డ డబ్బూ కూడా హరించుకుపోయాయి. కొద్దిపాటి ఆస్థితో సాధారణంగా మిగిలిన పాంచజన్యను, పాతికవేల డబ్బు, ఉద్యోగం ఇచ్చి కొనుక్కుంది రమ....

"సాధారణంగా బాగా డబ్బున్న వ్యక్తికి ఏకైక సంతానంగా ఉన్న కూతురు అహంభావంతో మిడిసిపడుతూ, లెక్కలేనట్లుగా ఉంటుంది కానీ... నువ్వు అలాకాదు మంచి గృహిణిగా.. . మంచి భార్యగా నిండుగా ప్రవర్తిస్తావు. నీ ప్రవర్తనే నీ అందానికి ఇంకా ఇంకా మెరుగులు దిద్దుతూ ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది." ఆరాధనగా అన్నాడు పాంచజన్య

.. ."

ఇంకో అప్పుడయితే ఈ మాటలకు మల్లె తీగలా తన నల్లుకుపోయేది రమ ఇప్పుడేమిటింత సీరియస్‌గా.. కామ్‌గా. ..

"రమా . అలా ఉన్నావేం?"

"చాలా అందంగా ఉన్నానని చెపుతున్నారుగా? వింటున్నాను " అన్నది రమ మల్లెదండను జడలో పెట్టుకుంటూ

"అదికాదు "

"మరేది?"

"నువ్వు రోజులా లేవు '

"అంటే. .మంచి భార్యలా లేనా?"

మూఢుడిలా చూశాడు పాంచజన్య

"మంచి భార్యలు తమ భర్త కూడా తమలాగే ఉండాలని కోరుకుంటారు."

"అంటే?'

"ఇంకో . ఆడదాని పేరుతో తన పేరు కలుపుకుని గోడలమీద రాయించుకోవాలనే చపలబారు కోరిక తమ భర్తల్లో ఉండకూడదని కోరుకుంటారు "

"రమా!"

"చాయ ఎవరు?"

"నా కో లెక్చరర్ ' నెర్వస్‌గా మొహం తుడుచుకుంటూ అన్నాడు పాంచజన్య



పడమట సంధ్యారాగం

ఇది రమ దాకా ఎలా వచ్చింది? ఏ స్టూడెంటో చెప్పిఉండొచ్చు.

"ఆమె మీ కో లెక్చరర్ అనే స్పృహ మీకుందా?"

"అదికాదు రమా! బి. ఎ. లో ఛాయ నా క్లాస్‌మేట్. అంతే. దీన్ని ఆధారంగా చేసుకుని, ఏదేదో ఊహించుకుని అలా అసహ్యంగా గోడలమీద రాశా రెవరో నీకుతెలీదు గానీ. . ఇక్కడి స్టూడెంట్స్ ఎలాంటి నీచులో ...."

"నాకు అబద్ధాలాడే వాళ్ళంటే అసహ్యం" మధ్యలోనే అన్నది రమ.

"వాడ్యూయూ మీన్!?"

"నేనూ ఇక్కడి కాలేజీలోనే చదివాను. ఎవరైనా వెనకుండి ప్రోత్సహిస్తేనే తప్ప . స్టూడెంట్స్ వాళ్ళంతట వాళ్ళిలాంటి వెధవ పన్లు చెయ్యరు. మా నాన్న కమిటీ మెంబరు అందుకని మిగిలిన లెక్చరర్సెవరూ.... ఆయన అల్లుడైన మిమీద ఇలాంటి తప్పుడు రాతలు రాయించి, కొరివితో తల గోక్కోరు. ఏ విధంగా చూసినా ఆ అవకాశం మీకే ఉంది "

"రంభలాంటి నిన్ను ఇంట్లో పెట్టుకుని నేనలాంటి వెధవ పన్లెందుకు చేస్తాను?"

"కొందరు ఇంట్లో షడ్రసోపేతమయిన భోజనం ఉన్నా కూడా, పొరుగింటి వాళ్ళు విదిలించిన పుల్లకూర కోసం చొంగలు కారుస్తారు."

"రమా.. . మువ్వు హద్దుమీరుతున్నావు."

"మనిషి దేన్నయినా ఒక హద్దు వరకూ మాత్రమే మౌనంగా భరించగలడు. ఆ తరవాత మోసాన్నయినాసరే రిసీవ్ చేసుకోగల శక్తి నసించిపోతుంది. అప్పుడిలా హద్దుమీరక తప్పదు."

"నేను నిన్నేం మోసం చేశాను?"

"మీ అంతరాత్మ నడగండి."

"అది నన్నే సపోర్ట్ చేస్తోంది. ఛాయతో అప్పుడు కూడా నాకేం పెద్ద పరిచయం లేదు. మాకేం లవ్ ఎఫైర్స్ లేవు. ఇప్పుడూ నాకామెమీద ఏం ఇంట్రెస్ట్ లేదు."

"ఛాయ నా దగ్గర కొచ్చింది." కూల్‌గా అన్నది రమ.

"వ్వాట్!"

"ఇందులో అంత ఆశ్చర్యపోవాల్సిందేముంది?"

"నువ్వావిడ మాటలు నమ్మావా?"

"ఎందుకు నమ్మకూడదు?"

"నీకు మొగుడి మాటలమీదకన్నా.... ముక్కూ మొహం తెలీని ఆడదాని మాటలమీదే నమ్మక మెక్కువన్నమాట."

"సర్వసాధారణంగా మొగుడు పెళ్ళాంతో ఇలాంటి విషయాల్లో ఛస్తే నిజం చెప్పడు

కానీ ఏ ఆడపిల్లా ఇంకో ఆడదానితో 'నీ భర్త నన్నిలా చెయ్యబోయాడు?' అని చెప్పుకోదు. అలా చెప్పిందంటే.... ఆమె మనసు ఎంత గాయపడి ఉంటుందో! దాన్ని భరించే శక్తిని కోల్పోయి ఉంటేనే ఇలా బయటపడుతుంది."

"కొంతమంది ఆడవాళ్ళు....ఫలానా మగాడు నాకోసం పడి చస్తాడు అని చెప్పుకోటంలో గొప్ప థ్రిల్ అనుభవిస్తారు."

"ఛాయ అలాంటిదికాదు."

"నీకు తెలుసా?"

"మీకు తెలుసా?"

"నీకన్నా బాగానే తెలుసు."

"ఐసీ! మరి.... ఆమెకూ మీకూ చదువుకునే రోజుల్లో కూడా పెద్ద పరిచయం లేదన్నారు?"

"........"

"చూడండి. మగవాడి జీవితంలో పెళ్ళికాకముందు ఏవేవో జరిగి ఉండొచ్చు. ఆడ పరిచయాలు ఉండి ఉండొచ్చు. గొప్ప కోసమో.... తెలిసీ తెలియనితనమో.... డబ్బుందనే అహంభావమో. .. కామానికీ, అనురాగానికీ తేడా తెలియక పోవటమో....

ఏదో ఒక కారణంవల్ల చిరు చేదు సంఘటనలు జరిగి ఉండొచ్చు.

పెళ్ళయింతర్వాత.... తన భర్త గురించిన పాత ప్రేమ కథలు తవ్వి తీసి సాధించదు వివేకవంతురాలైన భార్య. కానీ.... దాన్ని ఆమె అసమర్థతగా భావించి, తిరిగి పాత కథల్ని పునరుద్ధరించాలని తెలివైన భర్త కూడా కోరుకోకూడదు.

అప్పుడే వాళ్ళమధ్య అభిమానం, అవగాహన, నమ్మకం ఏర్పడతాయి. అవి పొగొట్టుకుంటే ఇహ ఆ సంసారం సవ్యంగా సాగదు. మనిషి జీవితంలో అతి ముఖ్యమైనది, "జీవితాంతం వరకూ పెనవేసుకుని ఉండేదీ వివాహబంధం. దాన్ని చేతులారా ధ్వంసం చేసుకోటానికి ప్రయత్నిస్తే మిగిలేది..... దుఃఖమే."

"అయితే అప్పుడు నువ్వనేదేమిటి?"

"మీకు పెళ్ళయింది. ఉద్యోగం చేస్తున్నారు అనాటి కుర్రచేష్టలు మానేసి జంటిల్మన్‌లాగా వ్యవహరించండి. స్టూడెంట్స్‌కు పాఠాలు చెప్పుకు పోవటమేకాదు.... నైతికంగా కూడా లెక్చరర్ వాళ్ళకి ఆదర్శంగా ఉండాలి."

పాంచజన్య ముఖం ఎర్రబడింది. రమమీద తిరగబడదామన్నా.... ఆమె తనతో పోట్లాడటల్లేదు. అదీకాక..... ఏదో న్యూనతాభావం తననలా చెయ్యనివ్వకుండా అడ్డు పడుతోంది.

ఆరోజునుంచీ రమ ఏదో ఆలోచిస్తున్నట్టుగా.... కాస్త ముభావంగా ఉండటం పాంచజన్యకు అసహనాన్ని కలిగించసాగింది.

తనకేంకావాలో మామూలుగానే కనుక్కుంటుంది. అన్నీ అమరుస్తుంది. కానీ.... ఆమె ముఖం చూస్తుంటే ఇదివరకటిలా చనువుగా 'రమా రమా' అంటూ వెంటపడాలనిపించటం లేదు. మాటలతో చెప్పలేని భావమేదో తనను ఆమె కల్లంత దూరాన నిలబెడుతోంది.

ఇంటికి రావాలన్నా.... ఆమె ముఖం చూడాలన్నా కొత్తగా..... ఇబ్బందిగా ఉంటోంది.

దీనికంతకూ కారణం ఛాయ.

దానికెంత ధైర్యం! అందర్నీ వెంటేసుకుని సరాసరి తన భార్య దగ్గరికే వచ్చేసి, సిగ్గు లేకుండా "నీ మొగుడు నావెంట పడుతున్నాడు" అని చెపుతుందా! తన ఇంట్లోనే తనను పరాయి వాడిని చేస్తుందా! ఆడదానికే అంత పొగరుంటే. ..వాజమ్మలా తనేం. చేతులు ముడుచుకుని కూర్చోడు.

ఛాయ నెలా లొంగదియ్యాలో తనకు బాగా తెలుసు. ఈసారి తన భార్యతో కాదు.... కన్న తల్లితో కూడా చెప్పుకోటానికి వీల్లేనంత తిరుగులేని శిక్ష వెయ్యాలి.

ఛాయమీద అసంతృప్తి, కసి పాంచజన్య మనసులో పెరిగి పెరిగి, విషపు గాలిలా అతని మనసంతా ఆక్రమించుకుంది....

* * * * * *

కాలేజీనుంచి వచ్చాక, స్నానం చేసి, కుర్చీలో కూర్చుని కాఫీ తాగుతూ ఆరోజు పోస్ట్‌లో వచ్చిన ఉత్తరాలు చూసుకుంటోంది ఛాయ.


ఒకటి శ్రీనివాస్, లీల రాశారు.


మామూలే. . తాము చాలా హాయిగా ఉన్నట్టు. .. ఇందుకు కారకురాలైన చాయ నభినందిస్తూ..... ఇంకా నీ పెళ్ళెప్పుడని నిలదీస్తూ.... మమ్మల్ని చూడమంటావా అని అడుగుతూ..... సాగిందా ఉత్తరం.

చిరునవ్వుతో దాన్ని చదివి పక్కనపెట్టి, లేత కనకాంబరం రంగులో ఉన్న కవరు అందుకుంది.

కాస్త బరువుగా ఉందది. పరిచయంలేని చేతి వ్రాత . . కుతూహలంగా విప్పి చూసింది రెండు ఫోటోలు జారి ఒళ్ళో పడ్డాయి. ఆశ్చర్యంగా వాటిని తీసిచూసింది, ఛాయ

ఆమె మొహంలో నవ్వు మాయమయింది. కాలి బొటనవేలు నుంచి రక్తం విపరీతమైన వేగంతో తలలోకి పరుగులు తీస్తున్నట్టు..... చెవుల్లోనుంచి వెచ్చని ఆవిర్లు వస్తున్నట్టు. . తనకు ఒక్క అడుగు దూరంలో పెద్ద డైనమైట్ పేలినట్టు..... కొండ చరియ విరిగి తను అగాథంలో జారిపోతున్నట్టు అనుభూతి





పడమట సంధ్యారాగం

కలుగుతోందామెకు

తన నెవరైనా గమనిస్తున్నారేమోనని చుట్టూరా చూసింది

ఎవరూ లేరు

నెమ్మదిగా లేచి, ఆ ఫోటోలను తీసి తన పెట్టె అడుగున దాయబోయి, మళ్ళీ ఆ ప్రయత్నాన్ని విరమించుకుని గది తలుపు గడియ వేసుకుని, వాటిని మధ్యకు చించి, అగ్గి పుల్ల గీసి అంటించి, వాటితో పాటే ఉన్న ఉత్తరాన్ని కూడా అందులో పడేసి ... అవి కాలుతుంటే హఠాత్తుగా మొహాన్ని అర చేతుల్లో దాచుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది ఛాయ...

సరిగ్గా అరగంట తరవాత తల్లి చూడకుండా బాత్రూంలో కెళ్ళి ముఖం చన్నీళ్ళతో పదిసార్లు కడుక్కుంది. మొహంమీద దుఃఖం కడిగేసుకోగలిగినా.... కడుపులో దుఃఖాన్ని కడుక్కోలేక, అలాగే గోడకు జార్లబడిపోయింది.

గుండెలనిండా కొన్ని టన్నుల బరువు పేరుకుపోయినట్లుంది.

ఇప్పుడెవరికి చెప్పుకుంటుంది? ఏమని చెప్పుకుంటుంది? ఒక ఆడదాన్ని హింసించి, మట్టుపెట్టాలంటే.... మగాడి కెన్ని పద్ధతులు!

కొద్దిసేపటికి తనను తాను సంబాళించుకుని ఇవతలి కొచ్చింది ఛాయ. ఎన్నో లంఖణాలు చేసిన మనిషిలా తయారయిం దామె.

ఆరోజునుంచీ నవ్వంటే ఏమిటో మర్చిపోయిందామె. భయం . భయం! అనుక్షణం అంటిపెట్టుకునుండే భయం. ఏవేపునుంచి ఏమొచ్చి తనను ముంచేస్తుందోననే భయం! చిరుగాలి సవ్వడికి కూడా ఉలికులికిపడి పసిపాపలా బిక్కమొహ మేసుకుచూస్తోంది ఛాయ .

"ఏమిటే అలా ఉంటున్నావ్? ఒంట్లో బాగోటల్లేదా? ఏ గాలీ, ధూళీ అన్నా సోకిందో ఏమో! పిల్లకి హుషారే లేదు" అంటూ లబలబ లాడుతున్న అన్నపూర్ణమ్మ కానీ ...

"ఛాయా.... ఏమయింది? పాంచజన్య ప్రోబ్లం తీరిందిగదా? ఇంకా దేనికి భయపడుతున్నావ్? ఎందుకలా చిక్కిపోతున్నావ్? ఏదో పోగొట్టుకున్నదానిలా.... ఇహ అతను నీ జోలికి రాడు. రమ సామాన్యురాలు కాదు ఆమాత్రం మానేజ్ చేసుకోగలదు' అనే అనునయ వాక్యాలు పలికే విజయగానీ ఛాయలో కించిత్తు మార్పు తేలేకపోతున్నారు

సుధీర్‌కు దొరక్కుండా తప్పించుకుంటోంది చాయ అతని అలికిడి వింటేనే భయపడిపోతోంది .

ఒకరోజు గుమ్మంలో ఎదురు పడ్డా డతను. చటుక్కున వెనుతిరిగి లోపల కొచ్చేసిందామె

ఆశ్చర్యంతో స్పృహ తప్పినంత పనయింది సుధీర్‌కి..

శ్రీనివాస్ సహాయంతో రాజీవ్‌కి ఉద్యోగం దొరికింది. వారం క్రితమే వెళ్ళి జాయినయ్యాడు ఇహ తమకి లైన్ క్లియర్ అయినట్లే. ఛాయతో సంప్రదించి వాళ్ళమ్మగారితో మాట్లాడాలని, పది రోజుల్నుంచీ ప్రయత్నిస్తున్నా ఆమె దొరకటల్లేదు తనని చూడగానే తప్పించుకుపోతోంది ఏదో పని ఒత్తిడి.... తనే పొరపాటు పడి ఉంటాడని సరిపెట్టుకుంటున్నాడు

ఈరోజు దొరికిపోయింది. ఎందుకు తనను చూసి పారిపోవటం?

తనంటే ఇష్టంలేదా? ఇదేమిటి? ఇన్నాళ్ళనుంచి పెంచుకున్న అభిమానం ఇంత తేలికగా తెగిపోతుందా? అంతటి బలమైన సంఘటన తమ మధ్య ఏం జరిగిందని?

ఒకవేళ.... ఒకవేళ ఛాయకు తనిప్పుడు బీదవాడుగా కనిపిస్తున్నాడా? వాళ్ళన్నయ్య శ్రీనివాస్ తనకన్నా బాగా ఆస్తిపాస్తులున్నవాడిని చూశాడా? ఆ సంగతి తనతో చెప్పెయొచ్చుగా? మగవాళ్ళను దుయ్యబడుతుంటారు గానీ .. ఈ ఆడవాళ్ళు మాత్రం ఏం తక్కువ తిన్నట్లు? అసలు సంగతి చెప్పకుండా మగాడి మనసును విరుచుకు తినేస్తారు.

భరించలేనంత చికాగ్గా అసహనంగా ఉన్నది సుధీర్‌కు సంగతేమిటో ఛాయతో ముఖాముఖి తేల్చుకుంటేనే గానీ నిద్ర పట్టేలా లేదు.

చాయతో ఏకాంతం కల్పించుకోటం కోసం ఓపికగా.. అసహనంగా ఎదురు చూస్తున్నాడు సుధీర్ .

పోస్ట్‌మ్యాన్‌ని చూసి చిన్న పిల్లలా జడిసి పోతోంది ఛాయ. అతను తమ ఇంటి ముందు ఆగకుండా వెళ్ళిపోతే.... ఆరోజుకు గండం గడిచినట్లు నిట్టూరుస్తోంది.

(ఇంకా ఉంది)


శోభ చేకూర్చే చీరెల వైభవం!
కాలానుగుణమైన ఫ్యాషన్ల ప్రాభవం!
GB
కాటన్ చీరెలు

బిక్షగాడి బిక్ష

కల్లూరు మహబూబ్ భాషా



"బస్సులు వస్తున్నాయి - వెళ్ళిపోతున్నయి! కానీ.... రావాల్సిన బస్సింకా రాలేదు. ఇంకెప్పుడొస్తుందో..." అనుకొంటూ తన చేతిలోని వాచ్‌లో టైం చూశాడు -గోపాల్-సాయంత్రం ఐదుగంటలు! బస్సుకోసం ఎదురు చూసి- చూసి విసుగు పుడుతోందతనికి. సెకండ్లు భారంగా- నిమిషాలు నీరసంగా దొర్లుతున్నాయి. ఆలస్యానికే అలవాటుపడ్డ మనదేశం 'పంక్చువాలిటీ' అనే పదానికి న్యాయం చేకూర్చక పోబట్టే-ఇలా తగలబడింది!

చుట్టూ చూశాడు గోపాల్- బస్టాండంతా ప్రయాణీకులతోనూ, వ్యాపారస్తులతోనూ, పని మనుషులతోనూ కిక్కిరిసి వుంది.

"బాబూ... ధరమం సేయండి! దిక్కూమొక్కూలేని అనాథను బాబూ..." 'గోపాల్ దగ్గరగా వస్తూ అన్నాడో బిక్షగాడు. గోపాల్ అతడివైపు తిరిగి అసహనంగా చూశాడు. జుట్టు పెరిగి, గడ్డాలు పెరిగి, చూడ్డానికి అసహ్యంగా వున్నాడతను! వయస్సు యాభై పైబడి వుండొచ్చు నేమో.... జీవితంలో ఓడిపోయిన వ్యక్తిలా తనవైపే దీనంగా చూస్తున్నాడు.

తన దగ్గర పావలా నాణెం వున్నట్లు గుర్తు! అది ఇద్దామనుకొన్నాడు. మొదట! అమ్మో... పావలానా? అనుకొని భయపడ్డాడు. సరే..... పావలా ఇచ్చి ఇరవై పైసలతని దగ్గర తీసుకొంటే- ఐదు పైసలతనికిచ్చినట్లుంటుంది కదా!.... ఛీ!మనడబ్బు మనకే ఇచ్చినా తన చేయి క్రిందా-బిక్షగాడి చేయి పైనా వుండటం తనకిష్టంలేదు. అందుకే- 'లేదుపో....!' అన్నాడు గోపాల్ అసహ్యంగా ముఖంపెట్టి.

'లేదుపో....' అన్న దానికతడేమి బాధపడ్లేదు-అలాంటి ఛీదరింపులు జీవితంలో ఎన్నోచూశాడు కాబట్టి! దాని స్థానంలో చిన్న చిరునవ్వు అతని పెదవులపై తళుక్కున మెరసి మాయమైంది!

బస్సు వచ్చింది!

తనెక్క వలసిన బస్సు రావడంతో బస్సువైపు ఆనందంగా అడుగులేశాడు గోపాల్. తోటి ప్రయాణీకులందరూ ఆబస్సు చుట్టూ మూగారు?

ఎలాగో తంటాలుపడి బస్సెక్కిన గోపాల్, టిక్కెట్

డబ్బుల కోసం తన చేతిని ఫాంటు జేబులోనికి పోనిచ్చాడు ఆశ్చర్యం!? అతడి పర్సు అతడి జేబులో లేదు– అయ్యో... నా పర్సేమైంది?!

పర్సెవరో కొట్టేశారని తెలుసుకొన్న గోపాల్ బస్సుదిగక తప్పింది కాదు మిగిలిన జేబులన్నీ వెతికాడు– పావలా నాణెం తప్ప మరేమీ కనపళ్లేదు. ఇప్పుడెలా? ఫ్రెండ్ మ్యారేజి కెళ్లి వస్తున్నాడు తను. ఫ్రెండ్ వూరినుంచి తన వూరికి రెండు బస్సులు మారాలి తన దురదృష్టం– రెండో బస్సెక్కేప్పుడే ఇలా జరిగింది!

చుట్టూ చూశాడు– తనకు తెల్సిన వారెవరైనా కనపడతారేమోనని! వూహుఁ.. అలాంటి వారెవరూ అతనికి కనపళ్లేదు!

"బాబూ దరమంసేయండి! దిక్కూ మొక్కూ లేని అనాధను బాబూ.." అలవాటు ప్రకారం కనపడిన ప్రతిమనిషినీ అడిగినట్లు అడిగాడో, సాయంత్రపు మబ్బు తెరలు క్రమ్ముకోవటాన కనుచూపందక అడిగాడో, ఇంతకు ముందు ఇవ్వక పోయినా ఈసారైనా బుద్ధి మారి చిల్లర డబ్బు లిస్తాడన్న ఆశతో అడిగాడో– తెలీదుగానీ.. మొత్తానికి మళ్లీ గోపాల్ దగ్గరకొచ్చి అడిగాడు – అదే బిక్షగాడు

"లేదని ఇంతకుముందే చెప్పానా? అసలే నా డబ్బు పోయి నేనేడుస్తోంటే మధ్య నీ గొడవేంటి?" అసహనంగా అన్నాడు గోపాల్.

"అఁ... నీ డబ్బులు పోయాయా...!?

'అవును! పోయాయి!!"

"అయ్యో . బాబూ...! ఈ వూరిలో అలాంటి దొంగ వెధవలు జాస్తి! అందుకే పెయాణం జేసేప్పుడు కాస్త జాగ్రత్తగా వుండాల!

అతడనే మాటలు గోపాల్కినపడటం లేదు. అతడాలో చిస్తున్నదల్లా ఒక్కటే... ఇప్పుడెలా? ఉన్న డబ్బు పోయింది కాబట్టి ఈ రాత్రి కిక్కడ వుండాల్సిందే...! అప్పుడు తనగతి!? కనీసం టిఫిన్ కైనా చిల్లర లేదే...! సరే– టిఫిన్ లేకపోయినా రాత్రంతా ఎక్కడుంటాడు తను? ఒకవేళ రాత్రంతా ఎలాగోలా గడిపినా .. రేపైనా ఎవర్నడగాలిడబ్బు?


"ఏంటి బాబూ... అలో చిత్తా వుండారు?"

"ఈ మహానుభావు డింకా పోలేదా?– అనుకుంటూ అతడివైపు కోపంగా ముఖం పెట్టి – "ఏదైతే నీ కెందుకు? మూడు రూపాయలు కావాలి! ఇస్తావా??" విసుగ్గా– వ్యంగ్యంగా అన్నాడు గోపాల్.

గోపాల్ అలా అన్నదే తడవు వెంటనే తన దగ్గరున్న చిల్లరని లెక్కపెట్టసాగాడతను! ఈసారి ఆశ్చర్యంగా అతడివైపు చూడక తప్పిందికాదు గోపాల్కు.

ఏమిటి తను? నేను మాట వరుసకంటే నిజంగానే ఇచ్చేస్తున్నాడేఁ....! ఇప్పుడేమిటీ చెయ్యడం?భగవాన్.... నా కెందుకీ దుస్థితికి!

"ఏంటి బాబూ.... మౌనంగా వుండారు. ఈ బిక్షగాడి డబ్బులు తీసుకోకూడదా!" చిల్లరంతా



లెక్కపెట్టి చేయి ముందుకు జాపాడతను.

అప్రయత్నంగా కళ్ళనిండా నీళ్లు గిర్రున తిరిగాయి గోపాల్కు. దుఃఖః పొంగుకు రాగా బలవంతంగా ఆపుకొన్నాడు – నిజంగా ఇతడెంత మంచివాడు! అతనికున్న మానవత్వం తనకు లేకపోయింది అందుకేనేమో సాటి మనిషిగా వుండి, అతడి పరిస్థితి కళ్లారా చూసి కూడా.... కనీసం ఓ ఐదు పైసలు ఇవ్వలేక పోయాడు. అతడిలోని మానవత్వానికి – చేతులెత్తి దణ్ణం పెట్టాలనిపించిందనికి! అంతలోనే ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు – ఎవరైనా చూస్తారేమోనని! తనకు మానవత్వం లేదని మరోసారి రుజువైంది! చిన్నగా నవ్వాడు గోపాల్ ఎందుకో!

తీసుకోండి బాబూ.... మీకంత ఇదిగా వుంటే మళ్లా ఎప్పుడైనా ఈడకొస్తే ఇచ్చేయండి – "తీసుకోంటా!"

గత్యంతరం లేని గోపాల్ ఆ డబ్బు అందుకొనేందుకు అప్రయత్నంగానే తన చేతిని ముందుకు జాపాడు!

అప్పుడే కదులుతున్న బస్సెక్కి, "అయ్యా.... నే నెప్పుడైనా ఇక్కడికొస్తే నీ డబ్బు తప్పక ఇచ్చేస్తాను" అన్నాడు గోపాల్. గోపాల్ అన్న మాటలు కదిలే బస్సు శబ్దంలో అతడికి వినపళ్లేదు గానీ.... బిక్షగాడా రాత్రికి తిండిలేక పస్తుంటాడని గోపాల్కు తెలీదు! ◘



"ఆగ్రహం" లో శివకృష్ణ, అరుణ

"మాయాజాలం" 3–డి చిత్రం

"ఫాంటసీ, జానపదం మిళితమైన ఈ కథలో కిడ్నాపింగ్, బాంక్ దోపిడీ, ప్రణయం వగైరా అంశాలు కూడా ఉంటాయి. 4 ట్రాక్ స్టీరియో ఫోనిక్ సౌండ్ సిస్టమ్‌లో పాటలు రికార్డువడం మరో విశేషం. స్పెషల్ ఎఫెక్ట్స్‌ను చిత్రీకరించేందుకు నాకు తోడుగా డేల్‌ఫే అమెరికా నుంచి వచ్చారు. క్రిస్‌కాండన్ అనే 3–డి స్టీరియోవిజన్ అడ్వయిజర్ కూడా అమెరికా నుంచి వస్తున్నాడు. వీళ్ళిద్దరూ కూడా ఈ చిత్రం పూర్తయే వరకు భారతదేశంలోనే ఉంటారు. 12 భారీ సెట్లు వేస్తున్నాం. మార్చి 26 నుంచి మే 15 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు కె. సైమన్. ఈయన లండన్‌లో స్థిరపడిన భారతీయుడు. ఈయన ఛాయాగ్రహణం, దర్శకత్వంలో శ్రీమతి స్వర్ణ సుందరి నిర్మించే విజయ ఆదిత్య క్రియేషన్స్ వారి పై 3–డి

"దాంపత్యం"లో



చిత్రంలో సురేష్, రజని, నంబియార్, వేలు, వీరభద్రరావు, నాగేష్, కాంచన వగైరా తారాగణం. చిత్రాలయ గోపు సంభాషణలు, ఇళయరాజా సంగీతం, దేవరాజు కూర్పు తక్కిన సాంకేతిక వర్గం. ఈ చిత్రం అనంతరం 'స్వామి అయ్యప్ప' హిందీ చిత్రాన్ని ఎస్. రామనాథన్ దర్శకత్వంలో తయారు చేస్తామని నిర్మాత తెలిపారు.

డి. వి. ఎస్. రాజు చిత్రాలు

'తెలుగు చిత్రాన్ని జూలైలో, హిందీ చిత్రాన్ని అక్టోబరులో ప్రారంభిస్తున్నాను.' అన్నారు డి. వి. ఎస్. రాజు. తెలుగు చిత్రంలో సుమన్, మాధవి, రంగనాథ్, సుజాత ఆదిగా గల వారు పాల్గొంటారు. సత్యానంద్ రచన, చక్రవర్తి సంగీతంతో ఎస్. ఎ. చంద్రశేఖర్ దర్శకుడు. సెప్టెంబర్‌కు షూటింగ్ పూర్తవుతుంది. హిందీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. జితేంద్ర హీరో.

నాగేశ్వరరావు, జయసుధ







దయ్యాల మేడ లో అనూరాధ

సినిమా

ఖూనీ లో కంగారు

పిచ్చాసుపత్రి ముందు పోలీస్ జీప్ ఆగింది ఇన్‌స్పెక్టర్ విజయ్ (భానుచందర్) ఒక అమ్మాయిని బరబరా లాక్కుని డాక్టర్ గదిలోకి ప్రవేశించాడు డాక్టర్! ఈ అమ్మాయిని పట్టుకు వచ్చేసరికి తల్లో ప్రాణం బూటులోకి వచ్చిందనుకోండి పిచ్చి బాగా ముదిరిపోయింది సార్! ఏమడిగినా రక్కుతోంది కొడుతోంది బట్టలు చింపుతోంది అన్నాడు విజయ్

డాక్టర్ ఎగాదిగా చూశాడు నీకేమైనా పిచ్చా? లేకపోతె ఏమిటయ్యా ఇంత అందమైన అమ్మాయిని పట్టుకుని పిచ్చి అంటావ్? అసలు పిచ్చి నీకు!

విజయ్ కంగారుగా చూశాడు అదికాదు డాక్టర్! మీరు ఒక అమ్మాయి తప్పిపోయిందని పేపర్లో–

చూడు బాబూ! మా పేషెంట్ నిన్ననే దొరికింది ఒక పని చెయ్ ఈ అమ్మాయిని తీసుకెళ్ళి ఇంట్లో వదిలేసి అర్జంట్‌గా వచ్చెయ్ నీకో బెడ్ ఏర్పాటు చేస్తాను నీ పిచ్చి మూడు వారాల్లో తగ్గిపోతుంది అని డాక్టర్ అంటూ ఆ అమ్మాయిని వెళ్ళిపొమ్మని సైగ చేశాడు

విజయ్‌కి ఏమీ పాలు పోలేదు

మణివణ్ణన్ దర్శకత్వంలో గోగినేని ప్రసాద్ బావనారాయణ నిర్మించిన శాయికిరణ్ మూవీస్ ఖూనీ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది

నా పేరే దుర్గ రెండవ షెడ్యూల్

తల వంచితే వంచిస్తారు కొందరు దూర్తులు వాళ్ళే ఎదురు తిరిగితే తల వంచుతారు ఈ నైజం ఆధారంగా ఒక అబల సబలగా మారిన కథ తల వంచి బతికే దుర్గను నమ్మినవాళ్ళే నాశం చేశారు దాంతో ఆమె తలెత్తి బతికి ఆ నమ్మకద్రోహులకు తగిన శాస్తి చేస్తుంది స్మిత ఒక చక్కని నటి అని నిరూపించే చిత్రమిది జయప్రద స్పెషల్ అపియరేన్స్ విశేషాకర్షణ అన్నారు త్రిపురనేని ప్రసాద్ ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో కె వెంకటేశ్వరరావు సమర్పించే అశ్వ చిత్రవారి పై చిత్రానికి మే 4 నుంచి 15 వరకు జరిగిన షెడ్యూల్‌లో రెండు పాటలు కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించారు రాజా గొల్లపూడి ప ఎల్ నారాయణ శ్యామలరావు అన్నపూర్ణ రాజవర్మ తతిమ్మా నటవర్గం విసు చక్రవర్తి కథకు కొంపెల్ల విశ్వం సంభాషణలు సమకూర్చారు ఆత్రేయ గీతాలు జె వి రాఘవులు సంగీతం ఆర్ ఎం రమేష్ ఛాయ తోట యాదు శిల్పం మూర్తి ప్రొడక్షన్ శివారెడ్డి సహకార దర్శకత్వం కె వేణుగోపాలరావు నిర్వహణతో ఎన్ శ్రీరామమూర్తి జి నాగిరెడ్డి సహ నిర్మాతలు వి మనోహరరెడ్డి నిర్మాత

దాసరి కొత్త చిత్రాలు

మోహన్ బాబు ద్విపాత్రలు ధరిస్తూ నిర్మించే లక్ష్మీ ప్రసన్న ఎక్చర్స్ వారి చిత్రం షూటింగ్ త్వరలో మొదలవుతుంది

ఉగ్రనరసింహం అనంతరం తారక ప్రభు ఫిలిమ్స్ తయారు చేసే సాహసమే నా ఊపిరి లో కృష్ణ సత్యనారాయణ రావుగోపాలరావు జగ్గయ్య గొల్లపూడి శ్రీదేవి ఆదిగా గలవారు పాల్గొంటారు

ఉషశ్రీ చిత్రంలో కృష్ణంరాజు హీరో

శ్రీకాంత్ పిక్చర్స్ వారి ప్రియదర్శిని లో జయప్రద నాయిక

ఏ ఎన్ ఆర్ పుట్టినరోజు– సెప్టెంబర్ 20న సెట్స్‌కు వెళ్లే తారక ప్రభు ఫిలిమ్స్ నేను–నా భార్య– నా బిడ్డలు చిత్రంలో ఏ ఎన్ ఆర్ సరసన జయసుధ నాయిక

కరాటం కృష్ణమూర్తి నిర్మించే కె కె ఫిలిమ్స్ చిత్రంలో కృష్ణంరాజు జయప్రద నాయకా నాయికలు

దారిన పోయె దాసయ్య చిత్రంలో దాసరి ప్రధాన పాత్రధారి

ఎ అశోక్ రెడి కె శాయిమోహన్ నిర్మించే యూనివర్సల్ ఫ్రెండ్స్ ఆంధ్ర పాపారాయుడు చిత్రంలో కృష్ణంరాజు నాయకుడు


ఇవికాక శాయిప్రభు ప్రొడక్షన్స్ యువచిత్ర వీర రాఘ ఎంటర్‌ప్రైజెస్ లక్ష్మీ ఫిలిమ్స్ డివిజన్ సురేష్ ప్రొడక్షన్స్ వగైరా సంస ల చిత్రాలు ఉన్నాయి

మృత్యుంజయుడు


ఆ రోజుల్లో భక్త మార్కండేయ చిత్రాన్ని ఏడున్నర లక్షలలో పునే తీశా 32 లక్షల ఆదాయం వచ్చింది ఆదే పౌరాణిక కథను నేటి ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా కొద్ది చేర్పులు మార్పులతో మృత్యుంజయుడు గా తీస్తున్నాను అన్నారు దర్శక నిర్మాత అలనాటి ప్రముఖ ఛాయాగ్రాహకుడు బి ఎస్ రంగా ఈయన వసంతసేన తర్వాత చాలా కాలానికి రూపొందించే పై చిత్రంలో మాస్టర్ సురేష్ రాజేష్‌బాబు రూప పద్మావాసంతి జాను శివరాం పాత్రధారులు ఏప్రిల్ 5 నుంచి మే 3 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది రెండో షెడ్యూల్ చిక్‌మగళూర్ కొప్ప పరిసరాలలో మే 10 నుంచి 25 వరకు జరుగుతుంది చివరి షెడ్యూల్ బెంగుళూరు దగ్గరున్న కంఠీరవ స్టూడియోలో జరుగుతుంది సముద్రాల జూనియర్ రచన రంగారావు సంగీతం ఆర్ ఎన్ కృష్ణప్రసాద్ ఛాయ బొబ్బిలి కేశవరావు శిల్పం పి జి మోహన్ కూర్పుతో నింబాళ్కర్ నిర్మాణ సారథి ఈ చిత్రం కన్నడంలో నూ తయారవుతోంది



"ముసుగు దొంగ"లో సుమన్, భానుప్రియ



అదే శాండక్‌లోని అందం !



టానియా 04
బెయిజ్/బ్రౌన్/గ్రే
సైజ్ 3 7
రూ 24 95

సగర్వంగా అడుగులెయ్యండి
శాండక్ ధరించి
అనుభూతి చెందండి తేలికదనం
చూసుకోండి సదురైన రంగుల్ని
అవి కొత్త ఎ వి ఎ కాంపౌండ్స్‌తో తయారైనాయి
అన్నిటికన్నా—బాటా రూపొందించిన
రకరకాలలోంచి సందర్భానికి సరిపడిన వాటిని
ఎన్నుకోండి

Sandak

Bata/BSC దుకాణాల్లో మాత్రమే లభిస్తున్నాయి

అన్ని కాలాలలో వాడదగ్గది

IL/BATA 1/85 TEL



"ఊరికి సోగాడు"లో శోభన్‌బాబు

క్రాంతికుమార్ దర్శకత్వంలో చిత్రాలు

సుహాసిని హీరోగా స్త్రీ సమస్యా ప్రధానమైన చిత్రం షూటింగ్ జూలైలో ప్రారంభ మవుతుంది అన్నారు క్రాంతికుమార్ ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మించే చిత్రానికి గణేశ్‌పాత్రో మాటలు చక్రవర్తి సంగీతం హరి అనుమోలు ఛాయ రాఘవ గోగినేని సహదర్శకత్వం కృష్ణంరాజు కూర్పుతో వేమూరి సత్యనారాయణ నిర్మాణ సారథ్యం సాగర్ 3–డి చిత్రం మే నెలలో విడుదలవుతుంది మే నెలలోనే క్రాంతికుమార్ దర్శకత్వంలో స్వాతి హిందీ చిత్రం మొదలవుతుంది

మాయదారి మరిది లో మాట తప్పని మనిషి

రాణి గాయత్రీ దేవి (సుజాత) మందిరంలో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చొనుంది ఆమె దగ్గరికి కొడుకు బాబు (మాస్టర్ ప్రసాద్) వస్తూ అమ్మా ఆనంద్ అంకుల్‌కి నేనంటే ఎంతో ఇష్టమట రోజూ తను నాతో ఆడుతాడట నాకు కథలెన్నో చెబుతానన్నాడమ్మా అన్నాడు

గాయత్రి తీక్షణంగా చూసింది చాల్లే వాడు అంకులూ కాదు పెంకులూ కాదు

అదేంటమ్మా అలా అంటావ్? నాకు ఐస్‌క్రీమ్ కొనిపెట్టాడు ఈ చాక్లెట్లన్నీ కొనిపెట్టాడు


గాయిత్రి గుండె రాతై పోయింది బాబూ! నువ్వు వాడు పెట్టేవి ఏవీ తినకూడదు బాబూ! ఇంకెప్పుడూ వాడి దగ్గరికి వెళ్ళొద్దు అసలు వాడితో మాట్లాడొద్దు వాడు పిల్లల్ని ఎత్తుకు పోయి చంపేసే మోసగాడు!

అంతవరకు పొంచి వింటూన్న ఆనంద్ (సుమన్) చివాలున గాయత్రి ఎదురుగా వచ్చాడు వదినా! ఎవరి ప్రాణాలు తీసేటంత పాపిష్ఠివాణ్ని కాను ప్రాణాలు తీసే మనుషులు వేరే వాళ్ళు ఉంటారు

అతని మాటకు అక్కడ మరోక్షణం ఉండలేక పోయింది గాయిత్రి

ఎం ఎస్ ప్రసాద్ ఆదుర్తి భాస్కర్ నిర్వహణలో ఎం ఎస్ సుభాష్ నిర్మించే సుచిత్రా వారి మాయదారి మరిది చిత్రానికి ప్రసాద్ దేర కుడు

సినిమా



సినిమా

సంక్షిప్త వార్తలు

● కె విశ్వనాథ్ దర్శకత్వంలో వడ్డే రమేష్ హిందీలో నిర్మించే శంకరాభరణం చిత్రానికి సర్ సంగమ్ అని పెరెట్టారు గిరీష్ కర్నాడ్ జయప్రద సచిన్ సాధనాసింగ్ దేవన్ వర్మ ముఖ్య భూమికలు నిర్వహించారు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకులు

● జంధ్యాల దర్శకత్వంలో రవిప్రసాద్ ప్రొడక్షన్స్ అధినేత స్వర్ణ వెంకట నరసింహారావు నిర్మించే చిత్రానికి కొండముది శ్రీరామచంద్రమూర్తి కథకుడు

● మంజుభార్గవి కన్నడంలో శాంతలాదేవి చిత్రాన్ని నిర్మిస్తుంది ఒక చక్కని చిత్రాన్ని తీయాలని మూడేళ్ళుగా అనుకుంటున్నాను కర్నాటకంలో ప్రసిద్ధి పొందిన నర్తకీమణి శాంతలాదేవి ఈమె జీవితగాధను 30 ఏళ్ళుగా ఎందరో తెరకెక్కించాలని ప్రయత్నించి విఫలులయ్యారు అందుకే నేను ఒక సవాల్‌గా తీసుకుని ఈ చిత్ర నిర్మాణానికి పూనుకున్నాను ముందు పుట్టణ్ణగారిని డైరెక్ట్ చేయమని కోరాను కొంత కాలమయ్యాక ఆయన కిచ్చిన అడ్వాన్స్‌ను వాపస్ చేసేస్తూ ఎందుకో తాను డైరెక్ట్ చేయనన్నారు వెంటనే జి వి అయ్యర్‌గారిని కలుసుకున్నాను ఆయన కూడా ముందు నిరుత్సాహ పరచినా చివరికి సమ్మతించారు ఎం ఎస్ విశ్వనాథన్ సంగీత దర్శకత్వంలో పాటలు రికార్డ్ చేశాం మధు అంబట్ కెమెరామన్ శేషు మాస్టర్ డాన్స్ డైరెక్టరు నాపక్కన హీరోగా 6 అడుగుల 2 అంగుళాల పొడవున్న విదేశంలో ఉద్యోగం చేస్తున్న ఒక సుపురుషుని ఎన్నిక చేశాం అంది మంజు

● చిరంజీవి మాధవి జంటతో అల్లు అరవింద్ నిర్మించే చిత్రానికి కె బాపయ్య దర్శకుడు

● శ్రీరాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేత మిద్దే రామారావు నవ నాయికా నాయకులతో సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఒక చిత్రాన్ని నిర్మిస్తారు

● ప్రభాకరరెడ్డి దర్శకత్వం వహించే తొలి చిత్రం ఆగస్టులో సెట్స్‌కు వెళ్తుంది

● శ్రీ హనుమాన్‌కీ జై హిందీ 3-డి చిత్రంలో సీతగా సుహాసినిని బుక్ చేయడానికి దర్శక నిర్మాత రామానందసాగర్ నిశ్చయించాడు

● కేరళలోని మెర్రిలాండ్ స్టూడియోస్‌వారు మలయాళం తమిళం కన్నడం తెలుగు భాషల్లో ఒక 3-డి చిత్రాన్ని తయారు చేస్తున్నారు హిందీ నటుడు విజయేంద్ర నాయకుడు విజ్జి నాయిక ఈ చిత్రానికి తమిళంలో అడవిలో తిరునాళ్ళు అని పేరు ఏనుగు ఎలుగుబంట్లతో పాటు అనూరాధ నృత్యాన్ని ఇటీవల చిత్రీకరించారు విన్సెంట్ దర్శకుడు ఆయన కొడుకులు జెయసన్ విన్సెంట్ అజయ్ విన్సెంట్ ఛాయాగ్రాహకులు

● ఎం ఎస్ విశ్వనాథం సంగీత దర్శకత్వంలో ఒక తమిళ చిత్రం టైటిల్ సాంగ్‌ని ఇళయరాజా పాడారు అంతకుముందు ఇళయరాజా సంగీత దర్శకత్వంలో తాయ్ మూకాంబికై అనే చిత్రంలో ఎం ఎస్ విశ్వనాథం పాడారు

● భూపతిగిరి అనే హిందీ చిత్ర నిర్మాత తన చిత్రాలను తానే చూడలేదు ఆయన అంధుడు

● నిజాయితీపరుడైన పోలీసు ఉద్యోగి జీవితాన్ని అద్భుతంగా చిత్రీకరించిన శత్రు బెంగాలీ చిత్రాన్ని పోలీస్ శాఖలోని ప్రతి ఒక్కరూ చూసి తీరాలన్నిబెంగాల్ ముఖ్యమంత్రి సిఫారస్ చేశారు

● ఈ ఏడు దాదాపు 200 నుంచి 300 వరకు విదేశీ చిత్రాలు మనదేశంలోకి దిగుమతి చేయబడతాయి □

(జి వి జి)


ఉచితం!
ఒక
ఆకర్షణీయమైన
ప్లాస్టిక్ కంటైనర్
6
సబ్బులతో
Super Power
Regal
Tough on dirt - Soft on clothes
DETERGENT CAKE
Regal A Shaw Wallace Product
ACIL 0900/85 Tel
సూపర్ పవర్
రీగల్
మురికని నిర్మూలిస్తుంది
బట్టలను కాపాడుతుంది
Shaw Wallace
షా వాలెస్ వారి
విశిష్ట ఉత్పాదన
ఈ సదుపాయం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితం

ప్రేమించవే మనసా......

అద్దేపల్లి సుచిత్రాదేవి

(గత సంచిక తరువాయి)

కాంతికి ఒళ్ళు తెలిసి కనులు విప్పేసరికి తన చుట్టూ రజని ఆ అమ్మాయి తల్లి రుక్మిణి చూస్తూ వున్నారు ఆందోళనగా

ఏం జరిగిందమ్మాయ్ కాంతీ? రుక్మిణి ఆత్మీయంగా మీదకి వంగి అడిగింది

అర్థమవుతూనే వుంది ఏం జరిగింది? అయినా ఆ అమ్మాయికి జరిగిన అన్యాయానికి కారణం తన కొడుకు కాదని చెప్తుందేమోనని ఆశ!

కాంతి పెద్ద పెట్టున ఏడుస్తుందే కానీ ఏం చెప్పగలదు?

ఆవిడ ఓదార్చడానికన్నట్లు పక్కనే కూచుని తలపై చెయ్యి వేయబోయింది కంపరంగా విసురుగా నెట్టేసిందావిడను కాంతి

రజనికి అయోమయంగా వుందితంతా బయటకు వచ్చి తమ్ముడ్ని పరుగెత్తుకెళ్ళి కాంతి యింట్లో చెప్పి రమ్మంది ఎం చేయాలో తోచనట్లు

అవతల వీదిలోనే కాంతి యిల్లు కాబట్టి పిల్లవాడెళ్ళి చెప్పటముతో పరుగున వచ్చేసాడు కాంతి తండ్రి జగన్నాదరావు

కూతురినలా చూడగానే తెలిసి పోయిందాయనకు చెదిరిన జుట్టు బుగ్గలనిండా గాట్లు అస్తవ్యస్యంగా వున్న బట్టలు వడలిపోయిన పువ్వు!

జరిగిన కథ–13 – భువనేశ్వరి శివశంకరంగార్ల కూతురు శిల్ప ప్రేమించిన శ్యామ్ దూరమవడంతో అమె బ్రతుకే చీకటయిపోయింది ఆమెను ఆ దిగులు నుంచి మరిపించేటందుకు సస్య శిల్పను తమింటికి తీసుకెళ్ళింది విజ్జూ సస్య శిల్ప సంజయ్ రజియా కలసి యాదగిరిగుట్టకు వెళ్ళి వచ్చారు పెళ్ళి చేస్తే శిల్ప మనసు కుదుటపడుతుందని సస్య తండ్రితో అంటారు శివచంకరంగారు సస్య ప్రకాష్‌లు ప్రేమించుకుంటారు కానీ ఈ మద్యే ప్రకాష్ మనసులో సస్య తన నసలు ప్రేమిస్తోందా అనే ప్రశ్న ఉదయించింది ప్రకాష్‌లో మార్పు సస్య పసిగట్టింది శ్రీనాద్ శిల్పల వివాహం జరిగిపోయింది రజియాకు కూతురు పుట్టింది హనిమూన్‌కని వెళ్లారు శ్రీనాద్ శిల్ప బెంగుళూరులో శ్యామ్ తల్లి చెల్లెలు కనబడ్డారు శ్యామ్ తల్లి మాటలతో శిల్ప మనసు కలత చెందుతుంది మిగతా ప్రోగ్రాం పూర్తి కాకుండానే తమ ఊరికి తిరిగి వచ్చేసారు శిల్ప శ్రీనాధ్ బానుతేజ తన పుట్టిన రోజుకి శ్రీనాద్ దంపతులను ఆహ్వానిస్తాడు బాను ద్వారా శిల్ప శ్యామ్‌ల ప్రేమ కథ తెలుసుకుంటాడు శ్రీనాద్ భువనేశ్వరి శివశంకరంగారు తమ కూతురి కాపురం చల్లగా సాగడంలేదని తెలుసుకుంటారు అనుకోకుండా విజ్జూ పెళ్ళి జరిగింది

ఎవరు? ఎవరు చేసారీ అఘాయిత్యము? ఒక్కసారిగా పిచ్చిపట్టినట్లు అరిచాడాయన

ఎవరూ మాట్లాడలేదక్కడ

ఎవరూ మాట్లాడరేం? గద్దించాడు జగన్నాధరావు

ఆయన కళ్ళు చూస్తే బయం వేసింది రజనికి రుక్మిణికి ఆ కోపంతో గొంతు పిసికి చంపేస్తాడేమోననిపించింది

మేమంతా సినిమా కెళ్ళాం కాంతి ఎప్పుడు వచ్చిందో వచ్చేసరికి యిలా పడివుంది! బయం బయంగా చెప్పింది రజని

అంతా వెళ్ళారా? యింట్లో ఎవరున్నారు?

అన్నయ్య!" బెదిరిపోయిన రాము రక్కున అమాయకంగా చెప్పేసాడు

ఏడివాడు? ఆ అరుపుకి సడలి పోయారు

లే లేడు యింట్లో వణుకుతూ చెప్పింది రుక్మిణి తన జన్మను తనే శపించుకుంటూ

జగన్నాధరావు జ్వలించే అగ్నిపర్వతంలా వున్నాడు కానీ అంతటి మంటని సైతం ఆర్పేస్తూ కూతురి కన్నీళ్ళు గుండెని తాకుతున్నాయి

కడుపు చించుకుంటే కాళ్ళమీద ఎడుతుందన్న ఆడపిల్ల తండ్రి ఆవేదన అతన్ని కమ్మేసింది

జాలిగా ఏడుస్తున్న కూతురిని రెండు చేతులో ఎత్తి పసిపాపలా అవలీలగా భుజంపై వేసుకున్నాడు

పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయాడు

గుండెల మీద చేతులు వేసుకుని కుర్చీలో కూలబడింది రుక్మిణి

★ ★ ★ ★ ★ ★

గుమ్మం దగ్గరే నిలుచుని ఎదురు చూస్తున్న సరస్వతి ఆ దృశ్యం చూసి గుండెలు బాదుకుంది

ముందు అలా తీసుకు వస్తుంటే కూతురి శవం కాదుకదా అనుకుంది కానీ వెక్కిళ్ళతో వస్తున్న ఏడుపు శబ్దం విని కాస్త కుదుటపడింది

అయితే అసలు విషయం బర్త నోటి నుంచి వినగానే కొయ్యబారి పోయింది

సరస్వతి గుండె జబ్బుంది పైగా ఆవేశం జాస్తి కోపం సంతోషం దుఃఖం ఏం వచ్చినా విపరీత ధోరణి

మన సమాజంలో మానభంగానికి గురికాబడ్డ అడపిల్లని ఎలా ట్రీట్ చేస్తారో వారి బ్రతుకేమవుతుందో? ఆమె మనసుకి వచ్చి ఉంటుంది

పువ్వులా పెంచుకొస్తున్న కూతురు! ఆ అమ్మాయి పైన తాము పెంచుకున్న కలలు గుర్తుకు వచ్చివుంటాయి

కాంతికి జరిగిన అన్యాయం ఆమెకు షాక్‌లా తోచింది తట్టుకోలేక పోయింది ఆ తల్లి బలహీనమైన హృదయం

కాంతి వైపు చూసింది తన వైపు చేతులు చాపి అమ్మా! అంటూ హృదయ విదారకంగా ఏడుస్తున్న కూతుర్ని ఆర్తిగా గుండెకు చేర్చుకునేందుకై వంగింది అంతే!

కాంతి తల్లి తన మీద తూలి పడిపోవటం ఆ వెంటనే తల వాల్చేయటం చూసి ఏడుపు కూడా మర్చిపోయి పిచ్చిగా అరిచింది

జగన్నాదరావు కంగారుగా భార్య దగ్గర కొచ్చాడు కదిపి చూసాడు సరస్వతి చనిపోయివుంది!

ఒక్క క్షణంలో స్వర్గం లాంటి అతని జీవితం స్వప్నంలా కరిగి పోయి అతన్ని గేలి చేసింది

★ ★ ★ ★ ★ ★

అటు శీలం కోల్పోయి జాలిగా ఏడుస్తున్న కూతురు యిటు బార్య మరణం అన్నయ్యకి దెబ్బమీద దెబ్బలా తగిలాయి! కోలుకోలేనంతగా

నాకు టెలిగ్రామ్ యిచ్చాడు అందులో 'వెంటనే బయలుదేరి రండి అని మాత్రమే ఉండటంతో మేమిదంతా వూహించలేదు

ఎలా ఊహిస్తా రెవరయినా యిలాంటి మోరాన్ని?

తనకు జరిగిన అన్యాయానికి ఏడవాలో లేక అల్లారు ముద్దుగా తనను పెంచిన కన్నతల్లి చనిపోయినందుకే ఏడవాలో అర్థంకానట్లు పడివుంది కాంతి రెండు సార్లు ఆత్మహత్యా ప్రయత్నం చేయబోతే అదృష్టవశాత్తూ ఎవరో ఒకరం కనిపెట్టి ఉండటంతో కాంతిని కాపాడుకో గలిగాము కాంతికి బాగా నిరాశ అయిపోయింది జీవితమంటే విజ్జూ పలకరించబోతే ముఖం కూడా చూపలేదు నేను ధగ్గరకెళ్ళి ఎంతగా నచ్చచెప్పినా కన్నీరే!

ఊహ తెలిసినప్పట్నుంచీ వింటున్నాను అమ్మ ఎప్పుడూ నేను బావకి భార్య నయేందుకే పుట్టానని చెపుతుండేది నేనూ అలాగే కలలుకన్నాను ఇప్పుడు యిప్పుడిక ఏముఖంతో బావను చూసేది? ఎం మిగిలి ఉందని మాట్లాడ గలను నేను చచ్చిపోతాను నేను చచ్చి పోవాల్సిందే! అన్నది

నన్నేకాదు విజ్జూని ఎంతో కదిలించినట్లున్నాయి ఆ మాటలు

కాంతి చేతిని తన చేతిలోకి తీసుకుని చెప్పాడు కాంతీ నాకేదో ఏక్సిడెంట్ జరిగి నేను కళ్ళో కాళ్ళో పోగొట్టుకున్నాననుకో నువ్వు నన్ను కాదని వుండేదానివా? కాదనవని నాకు తెలుసు ఇదీ అలాంటిదే నీకో ఏక్సిడెంట్ నువ్వేమీ అపోహలు పెట్టుకోవద్దు ఇంతకు ముందు అనుకున్న లాగే మన పెళ్ళి తప్పక జరిగి తీరుతుంది!

నాకా మాటలు ఎంతో సంతోషం కలిగించాయి నువ్వు నిజంగానే చెపుతున్నావా లేక ఓ పేషంటుని డాక్టరుగా సమయానికి అబద్ధంతో నైనా రక్షించేందుకు యిలా చెపుతున్నావా? అని అడగాలని పించింది నాకు కలిగినట్లే సందేహం కాంతికీ కలిగినట్లుంది

నేనమ్మను ప్రస్తుతం నన్ను ఓదార్చేందుకు అనేమాటలివి నేను చెడిపోయాను నన్నెలా పెళ్ళి చేస్కొంటావు? అంటూ విజ్జూ చెయ్యి నెట్టేసింది విజ్జూ నిస్సహాయంగా చూసాడు నావంక కానీ వెంటనే ఏదో నిర్ణయానికి వచ్చినట్లు అయి నన్నడిగాడు

అమ్మా కాంతి నీ కోడలు కావటము నీకేమి అభ్యంతరము లేదుగా?

జీవితంలో కన్న కలలన్నీ కల్లలవగా దగాపడ్డ ఆడ మనసు వ్యధ ఏమిటో నాకు తెలుసు విధి జీవితాలతో ఎలా ఆడుకుంటుందో మూడు పదులు నిండకుండానే వైధవ్యాన్ని అనుభవిస్తున్న నాకు బాగా తెలుసు పశువు పాడు చేసిన లత లాంటి ఓ ఆడపిల్ల జీవితానికి ఆలంబనగా నిలబడగలను ఆదరించగలను అని నాకొడుకు అంటుంటే నాకు అంతకన్నా గర్వించదగిన సంగతి ఏముంటుంది?

నేను సంతోషంగా ఒప్పుకున్నాను

అన్నయ్య యిది విని చిన్న ఎల్లాడిలా నా చేతులు పట్టుకుని ఎడ్చేసాడు



ప్రేమించవే మనసా

కానీ వదిన కర్మాదికాలు కూడా కాని ఆ యింట్లో బాజా బజంత్రీలతో వివాహం ఎలా చేయాలి?

మరి కాంతిని నమ్మించేదెలా? ఒక్కోసారి రెచ్చిపోయి ఎచ్చిదానిలా ప్రవర్తించేది జీవితంపై ఆ ఎల్లకు ఆశ కల్పించేది యిక తనది కాదనుకున్న విజ్జూతోడు మాత్రమే అని తెలిసింది

అందుకే వెంటనే మరింకేమీ ఆలోచించక పూలమాలలు తెప్పించాను మా అందరి సమక్షంలో విజ్జూ కాంతి మాలలు మార్చుకున్నారు

కానీ కాంతి మనసులో యింకా అనుమానమో భయమో! ఆ అమ్మాయి దృష్టిలో పది మంది ఎదుట పందిట్లో మాంగల్య సూత్రధారణ జరిగితేనే పెళ్ళి!

పోనీ రిజిస్ట్రార్ ఆఫీసుకి తీసుకెళ్ళి చట్టబద్ధంగా పెళ్ళి జరిపిద్దామా అంటే కాంతి యింకా మైనరే అందుకే కాంతికి పూర్తిగా విజ్జూ యిక తన మాట తప్పడు అనే నమ్మకం కలిగేందుకు మన సంప్రదాయానుసారం ముహూర్తం నిర్ణయించి యిక్కడ మళ్ళీ చక్కగా వివాహం జరిపించాలని అనుకుంటున్నాను

నన్నటితో వదినకు కర్మాంతరాలయ్యాయి అన్నయ్య బాగా విరక్తి చెందాడు ఉద్యోగానికి రాజీనామా యిచ్చేసాడు ఇంటికి తాళం పెట్టి మనశ్శాంతి కోసమని తీర్థయాత్రలకి వెళ్ళిపోయాడు

మాతో రమ్మని ఎంత బతిమాలినా వినలేదు

కాంతి బాధ్యత తీసుకున్నదే తీర్చుకోలేని రుణం నన్నిక యిలా వెళ్ళిపోనీ నా చివరి రోజులు ఏ ఆశ్రమంలో నో దేముని సన్నిధి లో నో గడపనీ! అని అన్నాడు

మేము కాంతిని తీసుకుని వచ్చేసాము

విశాలాక్షి చెప్పటం ఆపింది

ఆ రాస్కెల్ రాజుమీద ఏమీ యాక్షన్ తీసుకోలేదా? కోపంగా అడిగాడు సంజయ్

కాగల కార్యం గంధర్వులే తీర్చారని అతనికి శిక్ష దైవమే విధించాడు ఆ వేళ అలా కాంతిని యింట్లో వదిలేసి పారిపో నిశ్చయించుకున్నాడట సైకిల్‌పై వెళుతుంటే లారీ గుద్దేసింది కాళ్ళు రెండూ పోయి మంచంలో జీవచ్ఛంలా పడిఉన్నాడు అది తెలిసి నేను హాస్పిటల్‌కి వెళ్ళి చూసి వచ్చాను అతని మనస్థితి ఎలావుంది ఇంత జరిగినా యిప్పటికైన మారాడా లేక మళ్ళీ కాంతి జీవితానికి మచ్చలా వెన్నాడుతాడా? అని నన్ను నేను పరిచయం చేసుకోగానే ముందు ఆశ్చర్యంగా చూసాడు నా పరామర్శ విని ఎంతో కదిలిపోయాడు

ఇంత క్రితం దేముడి గురించి సందేహం వుండేది డాక్టర్ ప్రతిదానికీ అమ్మ పాపం పుణ్యం అని చెపుతూ నరకలోకం గురించి బయపిస్తే చిన్నప్పుడు ఆశక్తిగా విన్నా పెద్దయ్యాక ఎగతాళిగా నవ్వుకునేవాడిని కానీ దేముడు ఉన్నాడనీ చేసిన పాపానికి శిక్ష ఎక్కడ్లో నరకలోకంలో కాదని యీ లోకంలో నే యీ జన్మలో నే అనుభవిస్తామని నాకు బాగా తెలిసింది అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంటే అతని మీద అసహ్యం కాక జాలి కలిగింది

విజ్జూ కన్నా ఓ ఏడాది చిన్నకానీ లేక అంతే వయసు కానీ ఉంటుంది అతనికి బి ఏ ఫైనల్ పరీక్షలు యింకా రాయాలి ఒక్క తప్పటడుగు ఎంతో ఉజ్వలంగా ఉండాల్సిన అతని జీవితాన్ని పూర్తిగా మార్చేసింది అతనా తప్పు చేయకుండా విధివశాత్తూ ఆ రోజు ఆ ఏక్సిడెంట్ జరిగివుంటే అతన్నెలా చూసుకునేవారో కానీ అతని పరిస్థితికి అతని రక్త సంబంధీకులే అసహ్యించు కుంటున్నారు తండ్రి చెల్లెలు తమ్ముడు ఎవ్వరూ అతని ముఖం చూసేందుకు కూడా యిష్టపడటం లేదు పది నెలలు మోసి కని పెంచినది కాబట్టి తల్లి మాత్రం అతని సంరక్షణ బారాన్ని కాదనుకో లేకపోయింది

రోజూ పేపర్లలో వింతలు విశేషాలలో చదివే వార్తలు చూసే సినిమాలు .



చేసిన స్నేహాలు నాలో ఆ కోరికను రేకెత్తించాయి కాంతి అందానికి ఆకర్షితుడైన మాట నిజమే కాని అలాంటి ఘోరాన్ని చేయాలిన నేనెప్పుడూ అనుకోలేదు హఠాత్తుగా దొరికిన అవకాశం అదో థ్రిల్ అని రకరకాలుగా ఊహించి చెప్పే స్నేహితుల మాటలు నా వివేకాన్ని పూర్తిగా చంపేసాయి నేను పశువునయ్యాను ఈ పశువును చూసేందుకు మీరెందుకు వచ్చారు డాక్టర్? కాళ్ళెలాగూ పోయాయి చేతులు కూడా నరికేద్దామనీ కళ్ళు కూడా పీకేద్దామనీ వచ్చారా? అవన్నీ కాదు నన్ను చంపేయండి చాలు' అని దీనంగా అడుగుతుంటే మనసు ద్రవించింది

చ అవేం మాటలు? డాక్టర్‌గా చేతనయినంతవరకు ప్రాణాలు పోయటమే కానీ తీసేందుకు అంగీకరించవీ చేతులు కాళ్ళు లేనంతమాత్రాన ఎందుకంత అధైర్యం? ఆర్టిఫిషియల్ లింబ్స్ ఉన్నాయి వాటి సాయంతో ఎప్పటిలాగే నడవచ్చు చేసింది తప్పని తెలుసుకుని పశ్చాత్తాప పడుతున్నావు కొత్త జీవితం ప్రారంభించు అని చెప్పాను

ఏమిటీ ప్రపంచం తీరు? లోకంలో నలుమూలలా జరిగే ఘోరాలు వింతలు వార్తల ద్వారా నలుగురికీ తెలియబరుద్దామని పత్రికలు ప్రచురిస్తుంటే అవి చదివి కొంత మంది రాజులాంటివారు మనమూ అలా చేసి చూద్దామా?' అని దానికో థ్రిల్ అన్న పేరుతో పతనం అవుతున్నారు మరికొంత మందిని పతనం చేస్తున్నారు అని ఆవేదన కలిగింది

లేచి వచ్చేస్తూ కాంతిని నా కోడలుగా చేసుకుంటున్నానని చెప్పినపుడు కన్నీళ్ళతో చేతు లెత్తి నమస్కరించాడు రాజు

నేను వచ్చేసాను

విశాలాక్షి రజియాని మంచినీళ్ళడిగి తాగి మళ్ళీ ప్రారంభించింది

మన మూడిళ్ళ మధ్య రహస్యాలు లేవు అంతేకాదు నాకు ఊరిలో ఒక అన్నయ్య వున్నాడనుకుంటే యిక్కడ ప్రతి పనికీ ధైర్యం చెపుతూ అండగా విజ్జు నాన్నగారు పోయినప్పట్నుంచీ మీరిద్దరూ యిరుగు పొరుగు వారిగా పరిచయ మయినా తోడబుట్టిన వారిలా నన్ను ఆదరించారు అందుకే నేనిదంతా మీకు నిర్భయంగా నిస్సంకోచంగా చెప్పాను

యువక రక్తంతో ఆశయాలు ఆదర్శాలు అని ఖారోజీ అమ్మాయితో పెళ్ళికి ఒప్పుకున్నా కాస్త బాధ్యత కల వయసొచ్చాక శీలాలు పవిత్రత అంటూ వేరే విధంగా ఆలోచించటము మొదలు పెట్టి అప్పుడేదో నేను తొందరపడ్డాను నువ్వైనా చెప్పకూడదా అమ్మా? అంటాడేమోనని విజ్జుని మళ్ళీ అడిగి చూసాను అయితే విజ్జు తన నిర్ణయం ఎప్పటికీ మారదన్న తర్వాత నాకు నిశ్చింత కలిగింది ఇప్పుడు చెప్పండి నేను చేసింది మంచిదా కాదా? విజ్జు నిర్ణయంలోనూ తొందరపాటు లేదుకదా?

ఆవిడ అక్కడున్న అందరి వైపు చూసింది

తమ కళ్ళ ముందు లాగూ చొక్కాలతో తిరిగిన పిల్లవాడు మొన్న మొన్ననే నూనూగు మీసాలు సవరించుకున్న విజ్జు అంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సత్యనారాయణ గారికి ఆశ్చర్యానందాలు కలిగాయి

విజ్జు సమయం మించిపోకుండా మంచి డెసిషన్ తీసుకున్నాడు రియల్లీ అయ్ అప్రిషియేట్ హిమ్' సంజయ్ కాస్త ఆవేశంగానూ మనస్ఫూర్తిగానూ అన్నాడు

విజ్జు ముందునుంచీ కాంతి పట్ల యిష్టం పెంచుకుని వున్నాడు కాబట్టి అతనా అమ్మాయికోసం దేనికైనా సిద్ధపడినా నిజానికి మీరూ అతన్ని సమర్థించటము ఎంతో అభినందించదగ్గ విషయము మోసపోయిన ఆడపిల్ల వెనుక మీలాంటి ఆదరణ చూపగల తల్లి ఉంటే లోకంలో అభాగ్యురాలు అన్న స్త్రీగా ఎవరూ మిగలరు మేమందరమూ గర్వించదగ్గ పని చేసారమ్మా మీరు' సత్యనారాయణ గారు అన్నారు

జరగరానిదే జరిగినా మళ్ళీ అంతా సవ్యంగానే సరిదిద్దబడింది ఇక ఈ విషయాన్ని యిలా మనలోనే సమసిపోనివ్వండి ఆ అమ్మాయినీ అదో పీడకలలా మరిచి పోనివ్వండి పూలమాలలు వేసుకున్నా సంప్రదాయాను సారం పదిమంది ముందూ సలక్షణంగా పెళ్ళి జరిపితే బాగుంటుంది

అంతసూత్రం

సృష్టిలో భేదం లేదు
దృష్టిలోనే
అల్లాహో అక్బరన్నా
రఘుపతి రాఘవ అన్నా
అనేవాడు మనిషే
మనిషి మనుగడకోసం
రకరకాల ఉక్కు చిక్కాలు అల్లుకున్నా
మనసు మనసునూ ముడివేసే
అంతసూత్ర మొకటుంది
మానవత్వం !

— అడబాల వి వి సత్యనారాయణ

బాజా బజంత్రీలతో జరిగితేనే పెళ్ళా? అనికాదు మనది విచ్చలవిడిగా సంచరించే సమాజం కాదు నలుగుర్నీ పిలిచి సందడిగా ఆ శుభకార్యం జరిపించటము సమాజానికి యిదిగో యీ జంటకు పెళ్ళయింది అని తెలియపరచటమే కాబట్టి పురోహితుడిని పిలిచి త్వరలో ముహూర్తాలు చూడండి' సలహాయిచ్చారు శివశంకరంగారు వ్యాపారపరంగా ఆలోచించి

కాంతి నిక్కడే మళ్ళీ కాలేజిలో చేర్పించండి ఆంటీ చదువు పూర్తి చేస్తుంది వయసు ఎదిగేడే అంటున్నారుకదా రజియా సూచించింది

అవునవును పెళ్ళి జరిగినా యింకా యిద్దరికీ చదువులు పూర్తికాలేదు కాబట్టి ముందు అవి పూర్తి చేయమనండి తర్వాతే సంసారభారం'

నవ్వారు సత్యనారాయణగారు

అందరూ నవ్వారు విశాలాక్షి తృప్తిగా నిట్టూర్చింది

ఒక మంచి పని చేయటం కన్నా అవతలి వారు చేసిన మంచిపనిని సమర్థించటము గొప్ప అందుకెంతో సంస్కారముండాలి' అనుకుంది

అవునూ సస్య మాట్లాడదేం? అంటూ రజియా పక్కన చూస్తే సస్య తమ యింటివైపు పరుగెత్తుతూ కనిపించి చిన్నగా నవ్వుకుంది

★ ★ ★ ★ ★ ★

పొద్దున్నే టాక్సీదిగి యింటి లోపలి కెడుతుంటే పూల చెట్ల దగ్గరున్న సస్య విజ్జుకి చెయ్యి ఊపింది

పక్కనే దిగిన టీనేజ్ అమ్మాయిని చూసి ఎవరూ?' అన్నట్టు పిడికిలి బిగించి అడిగితే చిన్నగానవ్వి లోపలికెళ్ళి పోయాడు వెనుకే అమ్మాయీ వెళ్ళిపోయింది

టాక్సీలోంచి సామాను పట్టిస్తున్న విశాలాక్షి దగ్గరకెళ్ళి ఆంటీ ఆ అమ్మాయి ఎవరు? అని గుసగుసగా అడిగితే

విజ్జు భార్య' అని నవ్వుతూ చెప్పిందావిడ

పెళ్ళి మేమెవ్వరమూ లేకుండానే జరిపేసారా? కాంతి అన్నమాట అయితే' అని హాస్యంగా అడిగింది ఆవిడ తమాషాగా అన్నదనుకుని


అర్జంటుగా అలా జరపాల్సి వచ్చింది సస్యలూ అని విశాలాక్షి సీరియస్‌గా చెపుతుంటే విచిత్రంగా చూసింది

యు మస్ట్ బి జోకింగ్' అన్నది సస్య

నో జోక్స్ డాలీ రియల్లీ షీయీజ్ మై డాటర్‌యిన్‌లా కాంతి' అంటుంటే ఆ సర్‌ప్రైజింగ్ న్యూస్‌కి నోరు తెరిచేసింది సస్య లోపలికెళ్ళి కాంతిని చూద్దామన్న ఆలోచన కూడా రాక ముందీ వార్తను యింట్లో చెప్పాలని పరుగెత్తుకొచ్చేసింది


సుభాషితాలు

తక్షకస్య విషందంతే
మక్షికాయాశ్ళ మస్తకే
వృశ్చికస్య విషం పుచ్ఛే
సర్వాంగే దుర్జనస్య తత్



పాముకోర పల్లులో విషముంటుంది తేనెటీగకు తలలో విషం తేలుకు కొండెలో విషం దుర్జనుడికి శరీరమునందంతా విషమే

నకూప ఖననం యుక్తం
ప్రదీప్తే వహ్నినా గృహే
చింతనీ యాహి విపదా-
మాదావేవ ప్రతిక్రియాః



కష్టాలకు పరిహారాన్ని ముందుగానే ఆలోచించి యుంచుకోవాలి ఇంటికి నిప్పంటుకొన్నప్పుడు (నీళ్ళకుగాను) బావిని త్రవ్వడానికి పూనుకోవడం యుక్తంకాదుగదా!

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

ప్రేమించవే మనసా

ఇప్పుడు సస్య వెళ్ళేసరికి విజ్జు తన గదిలో ఏవో పుస్తకాలు వరుసగా సర్దుకుంటున్నాడు

గుమ్మంలో అలికిడికి తలఎత్తాడు

సస్య అక్కడే నిలబడి సైలెంటుగా చూస్తుంటే ఆ చూపులకి ఓక్షణం యిబ్బందిగా కదిలి చిన్నగా నవ్వాడు

దగ్గరకొచ్చి గబాల్న అతని చేయందుకుని ఆత్మీయంగా నొక్కింది

విజ్జూ యువార్ గ్రేట్! నువ్వు చిన్నప్పట్నుంచీ మాతోనే పెరిగావనీ నాస్నేహితుడవనీ తలుచుకుంటే నాకెంతో గర్వంగా వుంది! అన్నది

విజ్జూకి ఆ పొగడ్త సిగ్గుగా అనిపించింది

సినిమా డైలాగులు మాట్లాడకు నాతో అన్నాడు తేలిగ్గా తీసేస్తూ

ఓకే బాబా నీతో మాట్లాడను ఎది నీ డ్రీమ్‌గాళ్? అడిగింది

డ్రీమ్‌గాళ్!

యా కాంతి! నవ్వింది

పక్కగది చూపాడు సస్య గదిలోకి వెళ్ళేసరికి కాంతి అప్పుడే తలస్నానం చేసి వచ్చినట్లుంది జుట్టు చిక్కు తీసుకుంటుంది

హాయ్ అయామ్ సస్య! పలకరించింది సస్య

సస్య శిల్పల పేర్లు విజ్జూ నోటి వెంట ఎన్నోసార్లు విన్నది కాంతి ఫోటోల్లో కూడా చూసి ఉంది

అందుకే వెంటనే పలకరింపుగా తనూ నవ్వింది

నిమ్మపండు రంగు ఛాయగల మేను గుండ్రని ముఖం పెద్ద పెద్ద కళ్ళు నున్నగా వున్న చెక్కిళ్ళుతో ఉన్న కాంతిని చూసి ముద్దుగా వుంది! అనుకుంది సస్య

విజ్జూ పెద్ద ఫోటోగ్రాఫర్ ఊరంతా ఫోటోలు తీసి ప్రైజులు కొట్టేస్తాడు నీ ఫోటో ఒక్కటన్నా తీసుకురా మహాశయా అంటే ఎప్పుడూ ఏవో సాకులు చెప్పేవాడు బహుశా ఒక్కసారే చూపాలని కాబోలు! డాక్టరాంటీ దగ్గర ఆల్బంలో నీ చిన్నప్పటి ఫోటోలే వున్నాయి అందుకే ఉదయం గుర్తుపట్టలేక పొయ్యాను! చనువుగా మాట్లాడుతూ కేన్ కుర్చీలో కూర్చుంది సస్య

కాంతి నిలబడే ఉండటము చూసి కూర్చో అన్నది

బుద్ధిగా వచ్చి కూర్చుంది కాంతి

ఆ అమ్మాయి పొడవాటి జుట్టు కూర్చుని దువ్వుతుంటే నేలను తాకబోవటం చూసి శిల్పకూడా యిలానే చాలా పొడవు వెంట్రుకలు నాకు మాత్రం యీ వంకీల జుట్టు ఓ పట్టాన ఎదగదు అన్నది సస్య తన రెండు జడలను ముందుకి తీసుకుని మళ్ళీ వెనక్కి వేసుకుంటూ

మళ్ళీ తనే అన్నది బుద్ధిమంతుల జుట్టు భుజాలు దాటదు అనే భువనేశ్వరీ ఆంటీ సామెత చెపుతుంది! అని నవ్వి అంటే నువ్వు బుద్ధిమంతురాలివా అలా యిండైరెక్టుగా చెపుతున్నావా సస్యా అని అడక్కు అన్నయ్య విజ్జు నా అంత అల్లరి మరెవ్వరూ చేయరు అంటారు! సస్య చెపుతున్న తీరుకి పక్కున నవ్వింది కాంతి

దట్స్ గుడ్ అలా నవ్వుతూ ఉండాలి ఆ యిందాకేదో చెపుతున్నాను కదూ అది విజ్జుని నీ గురించి చెప్పంటే చాలు అమ్మాయికన్నా ఎక్కువ సిగ్గు పడిపోయేవాడనుకో! నవ్వింది

కాంతి సంతోషంగా చూసింది ఆ మాటలకి

అచ్చా మీరిప్పుడే ఊర్నుంచీ వచ్చారు రెస్ట్ తీసుకుంటే బాగుంటుంది శిల్ప భువనా ఆంటీకి యిప్పుడు అంకుల్ వెళ్ళి చెపుతారు కదూ ఎంతో సంతోషిస్తారు నవ్వొచ్చావని తెలిస్తే నేనిక వెళతాను నువ్వు సాయంత్రం అలారా ఎదురిల్లేగా చెప్పి సస్య యింటికి వచ్చేసింది

(ఇంకా వుంది)

నీరు వేడిచెయ్యవలసిన అవసరం లేదు, సీసాని మరగబెట్టవలసిన శ్రమ లేదు, వేడిగా చల్లగా ఉండేమోననే బాదరబందీ లేదు!



ప్రకృతి యుగయుగాల నుంచి
సహజమైన స్వాభావికమైన తీరులో
అప్పుడే పుట్టిన పాప యొక్క
పోషణ నెలా చేస్తూ పోతోందో మరి!
ప్రకృతి వేలకి వేల లక్షల ఏళ్ళుఒట్టి
ప్రయోగాల వెంట ప్రయోగాలు చేస్తూ
చేస్తూ చివరికి శరీర నిర్మాణంకోసం
ప్రోటీన్లు శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లూ
కొవ్వు పదార్థాలూ ఆరోగ్యాన్ని కాపాడే
విటమిన్లూ వీటి యొక్క సరియైన
సంతులితమైన దాన్ని తయారుచేసింది
అందుకే తల్లిపాలు పాపకొక ఆదర్శ
ఆహారం అయింది

కలుషితం అయ్యే ప్రమాదం లేదు
మీ పాప స్తన్యపానం చేసేటప్పుడు అవి ఏ రకంగానూ కలుషితం అయ్యే ప్రమాదమిక ఉండదు ఎందుకంటే దాన్ని కలుషితమవడం గాని సీసాని శుభ్రం చేయవలసి రావడంగాని ఉష్ణోగ్రతని చూడవలసి రావడం గాని చేసే ప్రశ్నే లేదు గనక తల్లి పాలంటారా అవి అమృత తుల్యమైనవి!
అంతేగాకుండా ప్రకృతి దాన్లో రోగ నిరోధక ద్రవ్యాలను గూడా ప్రసాదించింది దాంతో మీ పాప అన్నాశయం పేగుల్లోని వ్యాధులు యితర వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది మరి తల్లి పాలలో యింకా ఎన్నెన్నో ఉన్నాయి—స్కర్వీ వ్యాధిని నిరోధించే విటమిన్ సీ ఉంది

ప్రపంచమంతా ప్రచలితం
ఇప్పుడు రోజుకి రోజూ ప్రపంచమంతటా ఎక్కువ మంది తల్లులు అంటే పశ్చిమ దేశాల్లో సహాతం తల్లులు తమ పాలే యివ్వడం మొదలెట్టారు ఎందుకంటే తల్లి పాలలోని పోషణ తత్వాల మహత్తర లక్షణాల్ని మళ్ళా వాళ్ళు అవగాహన చేసుకోవడం మొదలెట్టారు

తప్పకపోతే
మరి మీరేగనక యిక ఏ కారణం
వల్లనైనా తప్పకపోతే మీ పాపకు మీ
పాలు యివ్వలేకపోతే—అంటే మీ
ఆరోగ్యం సరిగా లేకనో లేదా మీలో
సరిపడినన్ని పాలు పడకో అలా
జరిగినప్పుడేం చెయ్యాలి మీరు?
అటువంటి సందర్భంలో మీరు ఎంతో
ఆలోచించిన మీదట ఎటువంటి ఎటువంటి
ఆహారం యివ్వాలంటే ఆ యిచ్చేది
తల్లి పాల తర్వాత అన్నింటికన్న
ఉత్తమమైనదిగా ఎంచుకునేదాన్ని

స్ప్రే డ్రయిడ్ అమూల్ స్ప్రే
అమూల్‌స్ప్రే, పుష్టినిచ్చే దృష్టితో చూస్తే మహత్తరంగా సంతులితమైన ఆహారం ఎందుకంటే దీన్లో చాలా ఎక్కువైన తీరులో ప్రోటీన్లు దాంలో దాస్తే తేలికగా అరగిలిగే కార్బోహైడ్రేట్లు సరియైన సంతులిత రూపంలో అత్యావశ్యమైన విటమిన్లూ ఖనిజ పదార్థాలు ఉన్నాయి ఇది అంతకు ముందే మరగబెట్టిన నీటిలో టక్కున కరిగిపోతుంది మొదటేగానే పేస్టులా తయారు చేయవలసిన అవసరం ఉండదు

పొదుపు
అమూల్‌స్ప్రే డబ్బాలలో దొరికే శిశుఆహారాన్నిటికన్న పొదుపైనది ఎందుకంటే యిది ఆధునికమైన పాల సంఘం యొక్క ఉత్పాదన—శ్వేత విప్లవం తీసుకురావడంలో అందరికన్న ముందడుగు వేశారు

జాగ్రత్త పడటం
పాప ఆహారానికి ఉపయోగించే అన్ని వస్తువుల్నీ సీసాని, ఎప్పుడూ ఆరోగ్యరీత్యా బాగా శుభ్రంగా కడిగి నీటిలో మరగబెట్టాలి పాప ఆహారాన్ని తయారు చేయడానికి కూడా మరిగిన నీటినే వాడండి పాప సరియైన పోషణకోసం డబ్బామీద యివ్వబడిన అమూల్‌స్ప్రే మోతాదుల ప్రకారమే ఖచ్చితంగా పాప ఆహారాన్ని తయారు చెయ్యండి

ఉచితం! అమూల్ బేబీ పుస్తకంలో
ఉపయోగకరమైన విషయాలు యీ అధ్యాయాలలో ఉన్నాయి అవి గర్భధారణ ప్రసవానికి ముందర జాగ్రత్త, ప్రసవము తల్లిపాలు ఇతర ఆహారములు మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట, పిల్లవాని దినచర్య పిల్లవాని అభివృద్ధి దబ్బులను అరికట్టుట ప్రథమ చికిత్స, సాధారణ రోగములు ఇబ్బందులున్న పిల్లవాని సంరక్షణ జ్ఞాపకముంచుకోవలసిన విషయములు ఈ పుస్తకం తెలుగు, ఇంగ్లీషు హిందీ, తమిళం, మలయాళం మరాఠీ, గుజరాతీ బెంగాలీ భాషల్లో దొరుకుతుంది దానికోసం పోస్ట్ బాక్స్ 10124 బొంబాయి 400 001 అడ్రసుకు మీ పేరూ, పూర్తి అడ్రసు యిస్తూ రూ 1 25 స్టాంపుల్ని పంపండి



అమూల్‌స్ప్రే

తల్లిపాల తరవాతనే ఇది

అమ్మకం చేయించువారు
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001, గుజరాత్

ASP/AS TEL6/83

త్వరగా పెరిగే గోరు!

చేతి గోళ్ళలో చూపుడు వేలు పక్కవేలు గోరు అతి శీఘ్రంగా అందరికి పెరుగు తుందట బొటన వేలి గోరు మిగతా అన్ని వేళ్ళ గోళ్ళకన్నా చాలా నెమ్మదిగా పెరుగుతుందట ఇది విజ్ఞానులు కనుగొని బయటపెట్టారట

అమ్మాయిల వేటగాడి ఆటకట్టు!

మద్రాసు చింతాద్రిపేటకు చెందిన 24 ఏళ్ళ దినకరన్ అనే వో యువకుడు రోడ్లు కాసి అందమైన అమాయకమైన ఆడపిల్లలను తన చూపులతో మాటలతో డబ్బుతో ఆహార్యంతోనూ ఆకట్టుకుని వారిని ప్రేమించినట్టు నటించి వల్లో వేసుకుని ఆనక వారిని బలాత్కరించి హింసించి వారి మీద నగ్న సినిమాలు తీస్తున్నాడట ఈ దినకరుడు 19 ఏళ్ళ జయంతి 17 ఏళ్ళ కయల్‌విళి అనే అమ్మాయిలతో మొత్తం పదిమందిని ఆ రకంగా పట్టుకుని బ్లూ సినిమాలు తీస్తూ మరో అమ్మాయి వేటలో పోలీసులకు పట్టుపట్టాడట

విద్యుత్‌ఘాతం బాలుని మరణం!

ఆదిలాబాదు జిల్లా లక్సెట్టిపేటకు చెందిన కొందరు రైతులు అడవిపందుల నుండి తమ పొలాలు కాపాడుకోడానికి పొలాల చుట్టూ ఇనుప కంచె వేసి దానికి కరెంటు స్థంబం నుంచి కరెంటు పెట్టారట తత్ఫలితంగా చనిపోయిన అడవిపందుల మాంసాన్ని ఎంచక్కా తినుకుంటూ ఆహాఅని సంతోషించుతున్నారట మొన్న శ్రీరామనవమినాడు దుర్గయ్య అనే అతని కొడుకు 12 ఏళ్ళ రామటింకి రాజయ్య పశువులను మేపుతూ ఆ తీగ తాకి మరణించాడట

అక్క మొగుడి అఘాయిత్యం!

హుస్నాబాద్‌కు చెందిన పదహారేళ్ళ ఖైరున్నీసా హైదరాబాదులో వున్న తన అక్కగారిని చూడ్డానికి వెళ్ళి వో పది రోజులక్కడుందట ఆమె అక్క మొగుడు వో మంచి సమయం చూసి తన కామం ఆ పిల్ల మీద ఎంచక్కా తీర్చుకున్నాడట దాంతో ఆమె గర్భవతి అయ్యిందట ఇదేమిటని అడిగితే ఆ ఘనుడు తానామెను కూడా పెళ్ళి చేసుకుంటానన్నాడట దానికి అతని భార్యా అయిన వాళ్ళు కొందరూ అంగీకరించ లేదట గర్భస్రావం చేయాలంటే సమయం దాటిపోయి విషయం వూరూ వాడా తెలిసి పోయిందట ఇహ తన జీవితానికి మార్గాంతరం లేదని మనస్సు రాయి చేసుకున్న ఆ ఖయిరున్నీసా ఆత్మహత్య చేసుకున్నదట



ప్రేమ వివాహం చేసుకున్న కొడుకుని బంధించిన తండ్రి!

రంగారెడ్డి జిల్లా పరిషత్ స్కూల్లో టీచరుగా పని చేస్తున్న 20 ఏళ్ళ మహాలక్ష్మి అనే ఆమె ఓ ప్రయివేటు ఇంజనీరింగ్ కంపెనీలో పని చేస్తున్న ఉమామహేశ్వర్ మొన్న జనవరి ఒకటవ తేదీన యాదగిరి గుట్టలో భగవంతుని సాక్షి సన్నిదానంలో వివాహం చేసుకుని హైదరాబాదుకు చెందిన కాషాయిగూడాలో కాపురం పెట్టుకున్నారట వీరిద్దరిదీ ప్రేమ వివాహమట ఉమామహేశ్వర్ తండ్రి ఆ పెళ్ళికి వప్పనందువల్ల రహస్య వివాహం చేసుకున్నారట వీరు ఆనక వో మిత్రుని సలహాపై తమ వివాహాన్ని చట్టబద్ధంగా రిజిస్టరు చేయించుకోడానికి వెళ్తూండగా ఉమామహేశ్వర్ తమ్ముడు వచ్చి అమ్మ విషం త్రాగి చావు బ్రతుకులలో వుంది అని చెప్పి ఉమామహేశ్వర్‌ను తీసుకు వెళ్ళిపోయాడట ఇంటి కొచ్చిన కొడుకును ఆ తండ్రి బంధించి మహారాష్ట్ర లోని పర్బానీలో వో గదిలో బందించి కాపలా పెట్టాడట ఈ విషయం తెలిసిన మహాలక్ష్మి స్త్రీ శిశు సంక్షేమ శాఖ డెప్యూటీ డైరెక్టరు రేణుకా చౌదరి అనే ఆమె సహాయం అర్థిస్తే ఆవిడ వెళ్ళి ఆ ఉమామహేశ్వర్ తండ్రితో మాట్లాడిందట తన అమాయకపు కొడుకును ఆ టక్కులాడి మహాలక్ష్మి మందుపెట్టి వల్లో వేసుకుందని ఆ పెళ్ళి చెల్లదనీ అతగాదన్నాడట వీరి పెళ్ళికి ఫోటో లు తీసిన ఫోటో గ్రాఫరు వద్ద నుంచి ఆయన నెగిటివ్‌లు తీసేసుకున్నాడట

బందిపోట్ల దాడి!


ఆగ్రాకు చెందిన బోరి అనే గ్రామంలో బందిపోట్లు పది రెండు యిళ్లమీదపడి ఒకే కుటుంబానికి చెందిన 10 మందిని చంపేసి చక్కాపోయారట వీరెందుకలా ఆ ఒక్క కుటుంబం మీద అఘాయిత్యం చేశారో తెలియలేదట


చావుల బావి!


గుంతకల్లులో దర్శవరం గేటుకు సుమారు వో ఫర్లాంగు దూరంలో వున్న వో బావిలో ఎంత లేదన్నా నెలకొకరైనా దూకి ఆత్మహత్య చేసుకుంటున్నారట


గుర్తు తెలియని శవం!

కర్నూలుకు సుమారు 4 కిలో మీటర్ల దూరంలోని బి తాండ్రపాడు గ్రామంలో తలలేని వో శవం పోలీసులు కనుగొన్నారట ఈ శవం చాలాభాగం కాల్చబడి వుందట మీద రాళ్ళు గుట్టగా పోసినారటివరో ఈ శవం ఎవరు అని యింతా తేలలేదట □






శ్రీ సారథీ స్టూడియోస్ AVM productions'
శిక్ష
నరసింహారావు రేలంగి
గోపాలరెడ్డి ఆత్రేయ మహదేవన్
కె శశిభూషణ్
SUDHA


మీరు చెప్పిన దానికంటే ఎక్కువ మందు పెట్టేను బాస్
ఢాం
అయినా ఈ బ్రిడ్జి పేలలేదు వీళ్ళు నాగార్జున సిమెంట్ వాడుంటార్రా



పేగుల గర్జన

శ్రీవిరించి

టైం ఎంతో కాలేదు ఎదిగంటలు నిజానికి యిలాంటి నగరాలలో పగలు రాత్రి భేదం లేకుండా ఎప్పుడూ హోటళ్ళు తెరిచి వుంచినా తప్పులేదు కాని ఎండా తొమ్మిది అయినా కాకుండానే యిక్కడి కాఫీ హోటళ్ళు సప్లయి పూర్తిచేసి రికామీగా అంతా కడిగి ఎల్లలు కుర్చీలు మేరు పర్వతాలల గ ఒకదానికొకటి పేర్చి షట్టర్స్ క్లోజ్ చేసేస్తారు

సినిమాకు వెడుతున్నప్పుడు అనిపించలేదు యిలాంటి యిక్కట్టు వస్తుందని తీరా యిప్పుడు కడుపులో ఎలుకలు పరుగెత్తుతున్నప్పుడు పశ్చాత్తాపం కలుగుతోంది

సినిమా హాలునుంచి మకాం చేస్తున్న గదికి వెళ్ళేదారిలో అయిదారు హోటళ్ళు వున్నాయి ఎక్కడో అక్కడ కతికి గదికి వెడితే మళ్ళీ తెల్లవారేంతవరకు యిబ్బంది వుండేదికాదు కాని యిపన్నీ మూసి వేస్తారనే సంగతి గమనం లేకుండా పోయింది

పది పన్నెండేళ్ళు యీ వూళ్ళో కాపురం వెలగబెట్టిన వాడే కాకపోతే నాలుగేళ్ళుగా యిక్కడ వుండకుండా మరో రాష్ట్రానికి బదిలీ అయి వెళ్ళిపోయినాడు ఇప్పుడేదో కంపెనీ పనిమీద రావలసి వచ్చింది కంపెనీ వాళ్ళు యిచ్చే టి ఏ డి ఏ మిగుల్చుకోవడం కుటుంబ అవసరాలకు చాల అవసరం గనుక ఓ బ్రహ్మచారి స్నేహితుడి గదిలో మకాం వేశాడు కష్టాలన్నీ వంటరిగా రావన్నట్లు తను వచ్చిన మరుసటి రోజే ఆ స్నేహితుడు స్వగ్రామానికి వెళ్ళిపోవలసిన అత్యవసర పరిస్థితి యేర్పడింది గదంతా తన మీద వదిలి రెండు మూడు రోజుల్లో తప్పనిసరిగా తిరిగి వస్తాననీ అంతగా రాకపోయినా యీలోపలే వెళ్ళిపోవలసి వస్తే తాళంచెవి యింటివాళ్ళకు అప్పజెప్పితే చాలని తనకు యేమీ యిబ్బంది అవదనీ – యిట్లా ఊళ్ళో లేకుండా వెళ్ళవలసి వచ్చినందుకు చాల సిగ్గుగా వున్నదనీ ఆ స్నేహితుడు మరీ మరీ మొహమాటపెట్టాడు వెళ్ళేముందు

సాయంత్రం ఆఫీసుపని కావడంతోటే అలా కులాసాగా రోడ్డు వార నడుస్తూ వుంటే సినిమా హాలు కనిపించింది హాలు ముందు ప్రదర్శనకోసం పెట్టిన ఫుల్‌సైజ్ లేక లైఫ్‌సైజ్ హీరో హీరోయిన్ల బొమ్మలు తప్పనిసరిగా లోపలకు రమ్మని ప్రాధేయ పడుతూ వున్నట్లు అనిపించింది ఈ బాషా చిత్రం చూచి అయిదారేళ్ళు అయిపోయింది గదా – అని మొహమాటపడి హాల్లో జొరబడ్డాడు

తీరా ఎయటపడిన తరువాత యిదీ సందర్భం

ఒక సర్కిల్లో రోడ్డు వారగా చిన్న చిన్న బడ్డీకొట్లు పది పదిహేనుదాకా కనిపించాయి వేడివేడిగా యిడ్లీ మసాల దోసె గారెలాంటి వస్తువులు అమ్ముతున్నారు ఈ కొట్ల చుట్టూ మూగి అనేకమంది వాటిని ఆరగిస్తున్నారు కూడాను దుకాణాల పక్కనే మురుగు కాలువ – యీ దుకాణాలు కడిగి పారబోసే నీళ్ళు రోడ్డు నాలుకలు తెరుచుకుని జాపుకుని నాకో ముక్క పడవేయమని అడుగుతున్న జాగిలాలు – లైట్లకోసం పోగయిన పురుగులు వగయిరా భోజన పదార్థాల మీద కూడా విచ్చలవిడిగా విహారం చేయడం యిదంతా చూస్తూ వుంటే అక్కడ తిన బుద్ధి కాక పోవడమే గాక వాంతి వచ్చినంత పని అయింది కార్లు రిక్షాలు ఆపుకుని పెద్ద పెద్ద ఆసాములు యిక్కడ యెలా భోజనం చేస్తున్నారబ్బా అని విచారం సంతాపం కలిగినాయి

ఆకలిని చంపుకుందుకు యేదో రకముయిన

పదార్థం కడుపులోనికి పంపడంలో యేమాత్రం విశ్వాసం లేదు నథింగ్ ఈజ్ బెటర్ దాన్ నాన్సెన్స్ అన్న సిద్ధాంతానికి చెందిన మనిషి

ఇలా జరుగుతుందని ముందుగానే గుర్తు వచ్చినట్లయితే సినిమాకు వెళ్లేముందే – అట్టే బొత్తిగా ఆ సమయంలో తినడం అలవాటు లేదు – పోనీ యే మోడరన్ బ్రెడ్‌లాంటిదో ఒకటి కొనుక్కుని బ్రీఫ్‌కేస్‌లో దాచుకున్నా సరిపోయేది

స్నేహితుడు కూడా బద్ధకంలో తక్కువ వాడేమీ కాదు ఇంటిదగ్గర కనీసం టీ చేసుకుందు కయినా సరంజామా లేదు ఎం కావలసినా నాలుగు అడుగులు వేస్తే బోలెడన్ని దుకాణాలు 'బయట పుష్కలంగా పాలు దొరుకుతూ వుంటే యింట్లో ఆవును కట్టేసుకోవడం యెందుకు – అని కాబోలు!

మోడరన్ బ్రెడ్ అంటే గుర్తు వచ్చింది ఈ ప్రాంతాలలో రొట్టె అంగళ్ళు యెక్కువ తన పుణ్యం పుచ్చి యేమూలో ఒక అంగడి కునికిపాట్లు పడుతూ వుంటే కనీసం బ్రెడ్ బన్‌లాంటి వయినా కొనుక్కోవచ్చును దీనికోసం యెక్కువ సమయం వెదకులాడుతూ తిరగడం యిష్టంలేదు కాని కడుపులో దహించుకుపోతున్న ఆకలి – మనసును చికాకు పరుస్తోంది

బడ్డీ దుకాణాల వెనకాల సందులో నాలుగయిదు రొట్టె దుకాణాలు వున్నాయి తాజా సరుకు దొరుకు తుంది అందులో యేం అనుమానం లేదు – దుకాణం అంటూ తెరిచి వుండాలిగాని

శ్రమ వృథా కాలేదు

మినుకు మినుకు మంటున్న నలభయివాట్ల కరెంటు దీపం అల్లంత దూరంనుంచే కనిపించి అడుగులు కాస్త చురుగ్గా వేసేట్టు చేసింది అక్కడకు చేరుకుందుకు ముందే అంగడి కట్టేవేస్తారేమోనని భయం – అంతకన్నా యింకేం లేదు

దుకాణం చేరుకున్నాడు

ఎవరో ఆడ మనిషి వుంది అంగట్లో దుకాణాలకు వెనకాలే యిళ్ళూ వాకిళ్ళూ వుంటాయి అంచేత యింట్లో మనుషులంతా యెవరికి వీలయినప్పుడు వాళ్ళూ బేరసారాలు చూస్తూనే వుంటారు

బ్రెడ్ దొరుకుతుందా?

బొత్తిగా అలౌకికమయిన ప్రశ్న రొట్టె అంగడిలో బ్రెడ్ కాక యింకేం దొరుకుతుంది? బ్రెడ్ ఒకటి యివ్వండి అంటే బాగుండేది విన్న మనిషి కయినా అందంగా వుండేది – అనిపించింది

ఆమె బ్రెడ్ తీసి స్లయిస్ రాసి మళ్ళీ ప్యాక్ చేసి అందించింది యేం మాట్లాడకుండా

దుకాణం అంతా కలయ చూస్తున్నాడు యింకేమయినా తినడానికి దొరుకుతాయో అని ఆబగా

సీసాల నిండా రకరకాల బిస్కట్లు కారపు పదార్థాలు వున్నాయి కారం తన వంటికి పడదు బిస్కట్లు యేమూలకూ రావు రొట్టె వుంటే యింకేం కావాలి గనుక!

జామ్ వుందా?

విడిగా దొరకదు సీసా తీసుకోవాలి మేం యింట్లో తయారు చేసిన జాం పైనుంచి వచ్చిన సరుకు కాదు – అంటూ ఒక సీసా అందించింది

అవి మాటలుగా అనిపించలేదు సంగీత తరంగాల లాగ చెవులను తగిలాయి

సీసా అందుకుంటూ ఎంత యివ్వాలి? అన్నాడు ఆమె చెప్పింది జేబులో నుంచి పర్స్ తీసి కాగితాలు యెంచి చిల్లర సేకరించి మళ్ళీ యెలాంటి విపర్యమూ రాకుండా – ఆమె ముందు వుంచాడు

ఆమె డబ్బు అందుకోలేదు

ఆదేం? అన్నట్లుగా ఆమె వంక చూచాడు తన వంకే చాల సేపటి నుంచి చూస్తూ వున్నదనీ అందుచేతనే డబ్బు అందుకోలేదనీ అర్థం అయింది

ఆమె వంకే దీక్షగా చూచాడు

శాంతమూర్తి కదూ? అంది ఆమె

కళవెళ పడ్డాడు పేరు ఆమెకెలా తెలిసింది? తెలిసిన మనిషా?

మా గుర్తు పట్టలేదా? మరచిపోయినా వన్నమాట పోనీలే కులాసాగా వున్నావా? అంది ఆమె నిర్లిప్తంగా

క్షమించండి క్ష

సరే రొట్టె తీసుకు వెళ్ళు అంది ఆమె

ఎవరో చెప్పరూ మీరు?

ఆమె నీరసంగా నవ్వింది పెదిమలు వంకర తిరిగాయి జవాబు చెప్పలేదు

మెదడు బరుక్కున్నాడు లోపల దీపం వెలిగి నట్లయింది

క్షమించండి కౌసల్యాదేవిగారా? వెంటనే గుర్తు పట్టలేకపోయినాను బాగున్నారా?

అవును కౌసల్యాదేవిగారో అంది ఆమె కోపంగా

వణికి పోయినాడు

అక్కడే బల్ల మీద కూలబడ్డాడు అంతసరకూ వున్న – అల్లరి చేస్తున్న ఆకలి యేమయి పోయిందో యిప్పుడు కొత్తగా పిరికితనం పట్టుకుంది మనసును

పాపం ఆకలిగా వున్నావేమో యిందు రొట్టె తిను ఉండు ప్లేట్ పట్టుకు వస్తాను ఆమె లోపలకు వెళ్ళి ఒక సాసర్ నీళ్ళ గ్లాసు తీసుకు వచ్చింది చేతిలో రొట్టె లాక్కుని నాలుగు స్లయిస్‌కు దుకాణంలోని వెన్న జాం రాసి ముందు వుంచింది తిను అంది

శాంతమూర్తి ఆత్రంగా తిన్నాడు

ఆమె యీ లోపల మరో నాలుగు స్లయిస్ తయారు చేసింది అవీ గుటుకాయ స్వాహా చేశాడు

చాల్లే యింక ఇంటికి వెళ్ళి పడుకో ఎక్కువ తింటే అజీర్తి చేస్తుంది రేపు బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకో మిగిలిన రొట్టె అని పాక్ చేసి మళ్ళీ అతనికి అందించింది


దాన్ని బ్రీఫ్‌కేస్‌లో దాచుకున్నాడు కౌసల్యా బాగున్నావా? అన్నాడు అమ్మయ్య ఇప్పటికయినా మామూలు మనిషివి అయ్యావు పోనీలే కౌసల్యా దేవిగారు కాస్తా కౌసల్య అయింది ఇంకా తటపటాయిస్తే యేమేం మార్పులు వస్తాయో వెళ్ళు యింటికి అన్నట్లు యెక్కడ వుంటున్నావు?

చెప్పాడు

అయితే యీ వూళ్లో కాదన్నమాట? ఎప్పుడు వచ్చావు?

చెప్పాడు

పాత పరిచయస్థులను కలుసుకుందాం అని ఎంచలేదా యిన్నాళ్లూ? మరిచిపోయి వుంటావు



నీకేం లె

అలా నిష్ఠూరంగా మాట్లాడకు కౌసల్యా

నిజమాడితే నిష్ఠూరమని కదూ సామెత? అంది ఆమె ఉరుముతున్నట్లుగా చూస్తూ కాని ఆ దీనవదనం చూస్తే ఆమెకే యెంతో పరితాపం అయింది గొంతు మార్దవంగా మార్చి బాగున్నావా శాంతా? అంది

అబ్బ! ఎన్నాళ్లకు విన్నాడు ఆ పిలుపు!

శాంత! శాంత!

– నీది ఆడపేరు అందుకనే అలా పిలుస్తాను అనేది కౌసల్య తనకూ ముచ్చటగానే వుండేది –

శాంతా పిల్లలెంత మంది నీకు? భార్యాపిల్లల్ని తీసుకు రాలేదా? – యీమారు ఆమె గొంతు మరీ ఎలితంగా అనిపించింది

ఊహు ఆఫీసు పని మీద యేదో గొణిగాడు కౌసల్యా క్షమించు వెంటనే గుర్తు పట్టలేక పోయాను అన్నాడు కాస్సేపు ఆగి గొంతు తడిపొడిగా వుంది

పోనీలే యిప్పటికయినా గుర్తు వచ్చిందిగా!

యిక్కడున్నావేం కౌసల్యా ఇంకా సంగీతం సాధన చేస్తున్నావా? మానేశావా? నీ కచేరీలు ఎక్కడా వినడమే లేదు రేడియోలో రావడం లేదా? యేదో అడిగేశాడు కుతూహలం చంపుకో లేక

– సంగీతం మానేస్తానా? నా జీవం అది ఊపిరి ఆగినప్పుడే నా సంగీతం ఆగేది! – కౌసల్య యిదివరకు చెప్పిన మాటలు మదిలో మెదిలాయి ఎంత తెలివితక్కువగా మాట్లాడుతున్నాడు! నోరు మూసుక్కూర్చోవడం పెద్దమనిషి తరహా – యిటువంటి సందర్భాలలో

నిన్నగాక మొన్ననే రేడియోలో పాడాను గంటసేపు నువ్వు వూర్లో వుండి కూడా వినలేదన్నమాట! కిందపడి పొర్లాలనిపించింది కౌసల్య కాళ్ల మీద పడి యేడవాలనిపించింది

అప్పుడు అప్పుడు యేం జరిగింది?

ఎప్పుడో రేడియోలో విన్నాడు ఈ గొంతు పన్నెండేళ్ల క్రితం పరవశం అయినాడు ఆమెదే యెక్కడో కచేరీ వున్నదంటే యెవరో చెప్పగా విని – వెళ్లి ముందు వరసలో కూర్చున్నాడు

కౌసల్య హంసధ్వని ఆలాపన చేసింది జన్మతరించింది– అనుకున్నాడు

ఆమెతో పరిచయం చేసుకున్నాడు ఆ పరిచయం పెంచుకున్నాడు సంగీతం రాదు సాహిత్యం తెలియదు రసోత్పత్తి లేని – యీస్థటిక్ స్పిరిట్ లేని – గవర్నమెంటు ఆఫీసరు

కాని యెందుకనో సంగీతం అంటే మక్కువ యేర్పడిపోయింది చిన్నతనం నుంచి మంచి పాట మంచి పలుకు –యిట్టే పసిగట్టేస్తాడు

ఆ రోజుల్లో అనిపించేది – చక్కగా సంగీతం పాడే అమ్మాయిని కచేరీ సాంప్రదాయంలో మెరికలాంటి

పర్వతగర్భం

మనిషిని ప్రేమించి పెళ్లి చేసుకుని ఆమెలో సంగీత జ్యోతి ప్రకాశింప చేయాలని దేశానికో మంచి కళాకారిణి తయారయితే అందరూ తనను చూచి పలానా గాయకురాలి భర్త అంటూ వుంటే మ వారి ప్రోత్సాహం లేకపోతే నా సంగీతం యింత రాణింపుకు వచ్చేది కాదు అని ఆమె చెబుతూ వుంటే వింటూ గుండెలు నింపుకోవాలని ఉత్సాహంతో ఉల్లాసంతో ఊగి ఊగి పోవాలని అనిపించేది

అందుకనే అప్పుడు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు ఆమె సంగీత కచేరీలకు విడిగా వెళ్లాడు ఆమెకు యెక్కువ ప్రాపకం ప్రాచుర్యం వచ్చేట్లు తనకు చేతనయినంతలో చేశాడు

శాంతా యెందుకు నేనంటే నీకు యింత మక్కువ? అని కౌసల్య అడిగితే ఏమని సమాధానం చెప్పాలో తెలిసేది కాదు

ఏమిటి ఆలోచనలో పడ్డావు యింటికి వెళ్లవా మరి? నేను దుకాణం కట్టెయ్యాలి అంది కౌసల్య

ఆమె యిక్కడ యెందుకు వుంది? – యిదే తపన అడగడం యెలాగో తెలియదు జవాబు మాత్రం కావాలి

చెప్పవేం కౌసల్యా నీ గురించి చెప్పవేం?

నా గురించి చెప్పడానికి యేముంది? అయినా నీకేం యింటరెస్ట్? సంగీతం వినడం మానివేసిన వాడివి కౌసల్యం వుంటే నీకేం లేకపోతే నీకేం?

మాటలతో చంపకు

ఎందుకు నన్ను కదిలిస్తావు వెళ్ళు తరువాత యెప్పుడయినా పగలు రా మాట్లాడుకుందాం దుకాణం కట్టెయ్యాలి, ఆయన ఫ్యాక్టరీ నుంచి వస్తారు యింక

యీ దుకాణం మీదేనా?

ఆహా సాక్షాత్తు నాదే! బయట బోర్డ్ చూడలేదా? ఓహో! చీకట్లో కనబడలేదేమో! అయినా మనుషుల్నే గుర్తుపట్టని వాడివి

అబ్బ కౌసల్యా దిగులు యెక్కువయి పోయింది

అప్పట్లో ఆమెకు చాల దగ్గరగా వచ్చేశాడు చూచేవాళ్ళందరూ అనుమానించేంత దగ్గరకు వచ్చేశాడు

ఆమె కోసం రోజుకు అయిదారు గంటలయినా గడిపేవాడు ఆమెకు సౌకర్యాలు కలిగించడంలో సంగీత సాదనకు అనుకూల వాతావరణం యేర్పరచడంలో వళ్లు దాచుకోకుండా కృషి చేశాడు కళను ప్రోత్సహిస్తున్నాననీ పెంపొదిస్తున్నాననీ ఉద్ధరిస్తునాననీ మురిసి పోయేవాడు

ఒకరోజు యింక ఆలస్యం చేస్తే అమృతం కూడా విషం అయిపోతుందని భయం వేసి ఆమెతో ప్రత్యక్షంగా యీ ప్రస్తావన తీసుకు వచ్చాడు

ఏమంటావు? అన్నాడు

శాంతా నిజంగా పెళ్లి అవసరం అంటావా? నాకేమో యిలా సంగీత కచేరీలు చేసుకుంటూ నాదోపాసనలో జన్మ తరింప చేసుకోవాలని వుంది

'చాల్లే అమ్మమ్మ కబుర్లు చెప్పకు

మా అమ్మమ్మను నేను చూడలేదు శాంతా– ఈ జోక్ కు యిద్దరూ పడి పడి నవ్వుకున్నారు

జీవితంలో పెళ్లి అవసరం కౌసల్యా ఎవడినో ముక్కు ముఖం తెలియని వాడిని చేసుకుంటే వాడు నిన్ను సంగీత సాదన చేయనిస్తాడో లేదో కచేరీలకు వెళ్లనిస్తాడో లేదో కేవలం పడక గదిలో అలంకారప్రాయ మయిన వస్తువుగా వుండి పొమ్మంటాడేమో

కౌసల్య ముసిముసిగా నవ్వుతూ వుండిపోయింది

నిజం కౌసల్యా నీకు తెలీదు మగవాళ్లు నువ్వు అనుకున్నంత మంచివాళ్లు కాదు

ఆమె ఫక్కున నవ్వేసింది

ఎందుకు నవ్వుతావు? నేను హితోపదేశం చేస్తుంటే నీకు నవ్వుతాలుగా వుందా?

ఆమె యింకా బిగ్గరగా నవ్వుతోంది

ఎందుకు ఎందుకు చెప్పు

మగవాళ్లని గురించి నీ సర్టిఫికేట్

అబద్ధం కాదు కౌసల్యా నీకు తెలీదు

ఆమె యింకా నవ్వుతూనే నువ్వు మగవాడివే అందుకు నవ్వు వస్తోంది అంది మనసులో ఉలిక్కి పడ్డాడు. బెదిరినట్టుగా కనిపించకుండా నేను వేరు నేను వేరు నీకు తెలియదు అర్థంకాదు అన్నాడు ఎట్లా వేరో మాటలలో వివరించటానికి ప్రయత్నించాడు రక్షణలో ఎలా ఆమె గాన సరస్వతిగా ప్రపంచంలో ప్రకాశించటానికి వీలు అవుతుందో వివరించాడు ఆమె అంతా వోపికగా విన్నది

యేమంటావు?

యే విషయం?

అదే మన విషయం మన పెళ్లి విషయం

ఆమె యెన్ని మార్లయినా తిరిగి బయలుదేరిన చోటికే రావడం చికాకు అనిపించింది కర్ర విరగకుండా పాము చావకుండా చూద్దాంలే యిప్పుడేం తొందర అంటుంది

మరీ బలవంతం చేస్తే నువ్వు యేదో పరీక్షలకు చదువుకోవాలి అన్నావు గదా వివాహంతో విద్య నాశనం అయిపోతుందట అందుకని ముందు చదువు పూర్తిగానీ అంది అదీ పాయింటే– అనిపించింది

కర్మం చాలక – చాలి? – వారం రోజులయినా తిరగకుండా ఓ కొత్త సంగతి బయటపడింది. దానంతట అది చెవిలో పడింది

రేడియో స్టేషన్లో ఎవరో మాట్లాడు

కుంటున్నారు వరండాలో కూర్చుని కునికిపాట్లు పడుతున్న మనిషిని వాళ్ళు గమనించారో లేదో గాని:

కౌసల్య యింత చక్కగా పాడుతుంది గదా! అదేం చిత్త చాంచల్యం?

యేమయింది?

ఆ! ఆ మద్దెల శేషగిరి అంటే వొళ్ళు పయి తెలియకుండా ప్రవర్తిస్తుంది అయినా చక్కగా

శేషగిరి మద్దెల బాగా వాయిస్తాడు

గోడ అవతలి సంబాషణకు కుమిలిపోయాడు కౌసల్య అంటే అంతవరకు వుండిన అబిమానం ఆత్మీయత అన్నీ చెరిగిపోయాయి అదన్నమాట సంగతి! అందుకే యేదో మిష పెట్టి తమ పెళ్ళి వాయిదా వేసేస్తోంది ఎప్పటికప్పుడు కౌసల్య అమాయకురాలు కాదన్నమాట!

అమ్మదొంగా!

ఒక్కమాటుగా తలకాయ విదిలించి కొత్తగా వివేకం పొందిన మాదిరిగా వళ్ళంతా ఆవలించుకుని

గబగబ బయటకు వెళ్ళిపోయాడు

–అప్పటికి యిప్పుడూ కౌసల్యను చూడడం

ఆమె గాలి తన వయిపు వీచకుండా జాగ్రత్త పడ్డాడు అక్కడ నుంచి బదిలీ చేయించుకునే దాకా కౌసల్యతో మాట మాత్రమయినా చెప్పడం అవసరం అనిపించలేదు

అయితే పెళ్ళి చేసుకుని సుఖంగా వున్నావన్నమాట సంగీత సాదన వదలలేదు నేను కోరిందీ అదే న మాట నీవు వినలేదుగాని నేను కోరుకున్నట్లే చేస్తున్నావు సంతోషం అన్నాడు కౌసల్యతో యిప్పుడు ముఖంలోకి చూడడం లేదు గనుక ఆమె యీ మాటలకు యెంత అసహ్యించు కుంటూందో తెలిసి వచ్చే అవకాశం లేదు

చెప్పు కౌసల్యా మీ ఆయన నిన్ను బాగా చూచుకుంటున్నాడా?

పోన్లే యిప్పుడయినా పరామర్శ చేస్తున్నావు సంతోషం

క్షమించు కౌసల్యా

ఊరికే మాటలు మింగకు శాంతమూర్తి ఇంకా నీకేం కావాలి? అదుగో, అటు చూడు రోడ్డుకు ఆ చివరగా వస్తూ యిటు క్రాస్ చేయాలని చూస్తున్న ఆయన్ను చూడు ఆయనే నా బర్త ఉండు వెళ్ళిపోకు పరిచయం చేస్తాను నువ్వే అడుగుదువుగాని అన్ని వివరాలూ!

– ఆ ఆసామీ దుకాణంలోనికి వచ్చేశాడు యింకా నిద్ర పోలేదా కుసూ–

ఉహు దుకాణం కట్టి వేద్దాం అనుకుంటూ వుండగా యిదుగో యీ శాంతమూర్తి వచ్చాడు మీకు చెప్పాను గదూ యిదివరకు అని అతని వయిపు తిరిగి మా వారు అంది గర్వంగా

పెదిమలు దగ్గరకు తెచ్చుకుని

నమస్కారం కౌసల్య మిమ్మల్ని గురించి చెప్పింది సంగీతాన్ని నేను యెప్పుడు పొగిడినా మీ ప్రసక్తే తీసుకు వస్తుంది గ్లాడ్ టు మీట్ యూ సార్ – నా పేరు సుబ్రహ్మణ్యం అన్నాడు కౌసల్య మొగుడు

శాంతమూర్తి లాంచనప్రాయంగా ముఖమంతా నవ్వు పులుముకుని నమస్కారం నమస్కారం అన్నాడు

ఒక్క నిమిషం యిప్పుడే వస్తాను అని సుబ్రహ్మణ్యం యింట్లోకి వెళ్ళాడు కౌసల్య శాంతమూర్తి వంక దీక్షగా చూస్తోంది

అయితే నీవు శేషగిరిని చేసుకోలేద కౌసల్యా?

శేషగిరి? శేషగిరి ఎవరు? అంది కౌసల్య యింత దీరహం తీస్తూ

అదే మద్దెల వాయించేవాడే –అతను –రేడియో స్టేషన్లో

–కౌసల్య గుర్తు తెచ్చుకుందుకు ప్రయత్నిస్తూ ఓహో! అదా సంగతి అయితే శేషగిరి స్కాండల్ నీ దాకా వచ్చిందన్నమాట! అందుకనేనా నీవు మటుమాయం అయిపోయినావు? పోన్లే అదీ మంచికే అయింది– అంది

తల కొట్టేసినట్లు అయింది

ఎందుకట్లా బిడియ పడతావు? నేను వేరు– నేను వేరు– అని తెగ మురిపించేవాడివే నువ్వు యేం వేరు అయ్యావు? అందరితో పాటే అయి పోయినావు–


శాంతమూర్తి దిగులుగా ప్రశ్నార్థకంగా ఆమె వంక చూచాడు

ఇంకా వివరంగా చెప్పమంటావా? నేను మద్దెల వాయించే శేషగిరిని వివాహం చేసుకోలేదు శాంతా ఈ రొట్టె అంగడి సుబ్రహ్మణ్యాన్ని చేసుకున్నాను సరేనా యిప్పటికయినా నీకు సమాధానం అయిందా?

పాటలు పాడేవాళ్ళకు మద్దెల వాయించే వాళ్ళంటే యెక్కువ యిష్టం అని తనకు నూరిపోసింది యెవరు? యెవరు? గుర్తు తెచ్చుకుందుకు విఫలప్రయత్నం చేస్తున్నాడు

సుబ్రహ్మణ్యం లోపల నుంచి వచ్చి యేమండీ శాంతమూర్తిగారూ! ఎన్నాళ్ళకు మీ దర్శనం అయింది! మీ ఋణం తీర్చుకోలేనిదని మీకు యెప్పుడు చెబుదామా అని నాకు ఒకటే తహతహగా వుంది– అన్నాడు

వస్తానండీ– మళ్ళీ వస్తాను– అంటూ పర్వతగర్భం నుంచి బయటపడి దొర్లుతున్నంత వేగంగా రోడ్డు మీదకు జారాడు శాంతమూర్తి □



సీరియల్

రాగసంధ్య

కాశీనాధుని సువర్చలా దేవి

(గత సంచిక తరువాయి)

పాపను పంచ వేసిన శ్రీకాంత్ సంధ్య వైపు తిరిగాడు ఆమె రెప్పపాటు లేకుండా కళ్ళు పెద్దవి చేసుకుని శ్రీకాంత్‌నే చూస్తున్నది శ్రీకాంత్‌కి అర్థం కాలేదు! సంధ్య మంత్రముగ్ధలా లేచి శ్రీకాంత్ వైపు నడచి వచ్చింది చెవి కిందుగా కుడి బుగ్గ మీద గంటు! ఆ క్షణంలో ఆమెకది తప్ప ఇంకేమీ కనబడటంలేదు శ్రీకాంత్ దగ్గరగా వచ్చి ఆమె అతని ముందు మోకాళ్ళ మీద కూర్చున్నది అప్రయత్నంగా ఆమె చేతి వేళ్ళు అతని బుగ్గమీది గంటుని స్పృశించినయి అవును! అవే కళ్ళు! అవే ముక్కు! పట్టుదలకు ప్రతీకగా సూదిలా ఎదుగైన ఆ ముక్కు! ఆ చూపులు – నుదుట మీద ఆఅల్లరి జుట్టూ ఆమెకంతా అయోమయంగ వుంది

మీరు మీరు రామనాదపురం! శాస్త్రులగారి యిల్లు! మందార చెట్టూ – అస్పష్టంగా అంది సంధ్య

జరిగిన కథ–19 – సంధ్య మధులు ప్రేమించుకుంటారు కానీ పెళ్ళి చేసుకోలేకపోయారు తన చెల్లెలు భవిష్యత్తుకై మధు మాధవిని పెళ్ళిచేసుకొంటాడు అనుకోని పరిస్థితులలో ఇష్టం లేకపోయినా గీతకోసం సంధ్య మధు స్నేహితుడు శ్రీకాంత్‌ని వివాహం చేసుకుంటుంది గీత పెళ్ళి మూర్తితో జరిగిపోయింది మూర్తి మొదటి భార్య రాధ పిచ్చిలో తోయటం వల్ల మూర్తి తల్లి మరణించింది మూర్తి రాధను ఆసుపత్రిలో చేర్పిస్తాడు మూర్తి గీత శ్రీకాంత్ ఇంటికి వచ్చారు ఎంత సర్దుకున్నా సంధ్య మనసు శ్రీకాంత్‌ను భర్తగా అంగీకరించదు ఆమె మధుకి రాసిన ఉత్తరం శ్రీకాంత్ చదువుతాడు మూర్తి గీత ఊర్లు తిరగను వెళ్ళుతారు సంధ్య మనసు శ్రీకాంత్ పట్ల మృదువుగా మారుతుంది మూర్తి భార్య మరణించింది మూర్తి ఇల్లు విడిచి ఎవ్వరికీ చెప్పకుండా వెళ్ళిపోతాడు గీత తల్లితో బెంగుళూరు వెళ్ళిపోయింది శ్రీకాంత్ సంధ్యను భార్యగా కాకపోయినా ఒకస్నేహితురాలిగానన్న మసలుకోమని కోరుతాడు శ్రీకాంత్‌స్నేహితుడు ప్రకాష్ దగ్గర సెక్రటరీగా ఉన్నది మూర్తేనని తెలుసుకొంటారు మూర్తి గీతల జీవితం కుదుటపడింది మధు భార్య బిడ్డతో శ్రీకాంత్ ఇంటికి వచ్చాడు మాధవిని పెళ్ళి చేసుకోడానికి కారణం మధుని అడుగుతుంది సంధ్య శ్రీకాంత్‌కు సంధ్యపట్ల గల ప్రేమ తెలుసుకున్న తను మాధవిని పెళ్ళి చేసుకున్నానని చెప్తాడు మధు సంధ్య ఎలాగైనా శ్రీకాంత్‌కు మళ్ళీ పెళ్ళి చేయాలనే ఉద్దేశ్యంతో మనోరమ దగ్గరకు వెళుతుంది కాని మనోరమ మాటలకు చీదరపుట్టి వెనక్కు తిరిగిన సంధ్య గుమ్మం దగ్గర శ్రీకాంత్‌ను చూసి స్పృహ తప్పిపోతుంది శ్రీకాంత్ ఆమెను తీసుకువచ్చేస్తాడు పిల్లల బొమ్మల పెళ్ళి చూస్తున్న సంధ్యకు తన చిన్నతనం గుర్తుకు వచ్చింది

అతని కళ్ళు చురుకుగా చూసినయి ఆలోచనలో తీవ్రత వచ్చింది క్షణంలో అతని కర్థమయింది అతను అలసటగా తృప్తిగా కళ్ళు మూసుకుంటూ తన వెంప మీద వున్న ఆమె చేతిమీద చెయ్యి వేసి అవునని తల నిలువుగా ఊపాడు

సంధ్యకు ఉక్కిరి బిక్కి రిగా వుంది ఏదో పొందిన ఆనందం అలసిపోయిన మనసుకి ఊరట లభించినట్లనిపించింది ఒక్క వుదుటున తన చెయ్యి విడిపించుకుని పారిపోయింది తన గదిలో నుంచి బయటకెళ్ళి అది దాటి బాల్కనీ కిందగా వున్న ఉయ్యాల మంచం మీద పడుకుని రేగుతున్న ఉద్వేగాన్ని ప్రయత్నం మీద తగ్గించుకోసాగింది ఆయాసంగా వుంది ఊపిరి ఆడనట్టుగా వుంది బుర్ర వేడిగా పగిలిపోయేట్టుగా వుంది

ఏనాటి రామనాదపురం ఏనాటి సంఘటన అది! ఆ చిన్న సంఘటనకు జీవం పోసుకుని ఇన్ని సంవత్సరాలు తనని హృదయంలో నిలుపుకుని ఆరాదిస్తున్నాడా ఇతను! ఆ లేత మనసులో అస్పష్టంగా ఏర్పడ్డ తన చిత్రాన్ని అపురూపంగా దాచుకుని ఇన్ని సంవత్సరాలు తనకోసం నిరీక్షించాడా! సంధ్యకు దుఖం వెల్లువలా వచ్చింది దిండులో ముఖం దూర్చి వెక్కి వెక్కి ఏడవసాగింది తాగిన మైకంలో ఈ విషయమే మదుతో చెప్పి వుంటాడు మదు వివేకంతో ఆలోచించి ఈ నిర్ణయం చేసి వుంటాడు ఏదో అస్పష్ట భావం తనని అంటుకుని తిరుగుతూండేది మదుతో శ్రీకాంత్‌ని చూసినప్పుడు కూడా తనకు గుర్తుకు రాలేదు గుర్తు రాలేదంటే తను రానివ్వలేదు ఎందుకో అతను కనపడితేనే విరాగ్గా వుండేది! కనబడకపోయినా చిరాగ్గానే వుండేది! తలుచుకుంటే ఆశ్చర్యం! అప్పటి తన మనఃస్థితి నిజంగా చిత్రమే!

సంధ్యకు ఆలోచిస్తున్న కొద్దీ హృదయం తేలికపడసాగింది ఆనందపు తెరలు ఒకటొకటే గుండెల నిండా నిండిపోతున్నాయి! తనకే అదృష్టానికి అర్హత వుందా! అతని ఈ ఆరాదనకి తను అర్హురాలేనా!

సంధ్య ఆలోచించలేకపోయింది దూరంగా శ్రీకాంత్ అడుగుల చప్పుడు వినపడుతున్నది అతనిప్పుడు పైకి వస్తాడు కాబోలు! సంధ్యకు భయంతో గుండెలు వేగంగా కొట్టుకో సాగినయి అతను స్నానం చేస్తున్నట్టున్నది! నీళ్ళ చప్పుడు వినబడుతున్నది సంధ్య అక్కడే బోర్లా పడుకుని బాల్కనీ వైపు చూడసాగింది కొంత సేపటికి బాల్కనీలో లైటు వెలిగింది శ్రీకాంత్ స్నానంచేసి అతి ప్రశాంతంగా ఒక పుస్తకం చేతిలో పట్టుకుని వచ్చి ఈజీఛైర్‌లో పడుకుని దీక్షగా చదువుకుంటున్నాడు

సంధ్య తనకోసం వెతుకుతాడనుకుంది అతనిని తనలా ఎదుర్కోవాలా అనుకుంది కానీ అతనదేమీ పట్టనట్టు తన దోవన తను చదువుకుంటున్నాడు సంధ్యకు నిజంగా చిరాకేసింది కొంచెం సేపు చదివి పుస్తకం పక్కన పెట్టి కళ్ళ మీద మోచేయి ఆనించుకుని పడుకున్నాడతను సంధ్యకు నవ్వొచ్చింది చచ్చిపోయింది

ఇంతలో అయ్యగారూ! అంటూ మంగి వచ్చింది

ఎనిమిది అవగానే చెప్పమన్నారుగా – ఎనిమిదయిందండి! పతా రా! అంది గుమ్మంలో నిలబడి

ఆ వస్తున్నాను పద! అంటూ కిందకు బయలుదేరాడు శ్రీకాంత శ్రీకాంత చెప్పాడో మంగేవచ్చిందో కాని పావు గంట తర్వాత మంగి వచ్చి

అయ్యగారు రమ్మంటున్నారండి! కంచాల్లో అన్నం వడ్డించాను! అంది

తినమను! నేను రాను! విసురుగా అంది సంధ్య

కాదండి! మిమ్మల్ని వెంటబెట్టుకుని రమ్మన్నారండి! రండమ్మాయి గారూ! మంగి బ్రతిమాలుతూ అంది

సంధ్య పంతంగా రాలేదు మంగి వెళ్ళిపోయింది

బొంబాయి నుంచి వచ్చినప్పటినుంచీ శ్రీకాంత్ తన విషయం పట్టించుకోవటం లేదు ఈ రోజు తనవసర మేమొచ్చిందో! కోపంతో మరింత ముడుచుకు పడుకుంది సంధ్య దాదాపు గంట తర్వాత శ్రీకాంత్ వచ్చాడు

సంధ్యా! వెళ్ళు! భోంచేసిరా!

నా కక్కరలేదు!

నీ కోసం పాపం ఆ మంగి తినకుండా కూర్చుంది! వెళ్ళు!

నాకోసం ఎవరూ కూర్చోనక్కరలేదు! అందరూ తినవచ్చు!

నేను తిన్నానులే! అది పిచ్చిది! తినమంటే తినదు! శ్రీకాంత్ గొంతులో నవ్వుకి సంధ్యకు ఉవ్వెత్తుగా రోషం వచ్చింది

ఎవరూ పిచ్చివాళ్ళు కారు! నేను   నేను పిచ్చిదాన్ని   నేను పిచ్చిదాన్ని కాబట్టే ఇదంతా   ఇదంతా   సంధ్య దిండులో తలదూర్చింది

ఆమె ఏడుస్తున్నదని తెలుసు అతనికి!

సంధ్యా! మృదువుగా పిలిచాడు

సంధ్య ఒకే ఊపులో లేచింది ఆమెలో రోషం ఉవ్వెత్తుగా లేచింది

మీకోసం ఒక మనిషి ఎదురుచూస్తున్నదన్న ఆలోచన మీకెక్కడైనా వుందా! మళ్ళీ కబుర్లు మాత్రం పెద్దవి – గొప్ప గొప్ప మాటలు ప్రేమలూ ప్రణయాలూ   ఆరాదనలూ   సంధ్య కళ్ళలో నీళ్ళు నిండి బుగ్గ మీద నుంచి జారిపడుతున్నాయి

శ్రీకాంత్‌కి సంధ్య ధోరణి నిజంగానే మతిపోగొట్టేట్టుంది

సంధ్యా ఏమంటున్నావు నువ్వు! నాకర్థం కావటం లేదు! అయోమయంగా చూశాడతను

అవును – మీకెలా అర్థమవుతుంది – అర్థమయ్యేలా చెప్పటం నాకు చేతకాదు – మీకు అర్థమైనా కానట్టే వుండగలరు – మీరు దేనికైనా సమర్థులు –

శ్రీకాంత్ సంధ్య ముఖంలోకి దీక్షగా చూచాడు అతని మెదడు చురుగ్గా పనిచెయ్యసాగింది అతని ముఖంలో క్రమంగా వెలుగు ఆనందం వచ్చినయి

సంధ్యా ఆమె చెయ్యి పట్టుకున్నాడు

సంధ్య అతని చేతి మీద ముఖం ఆనించి కళ్ళు మూసుకుంది

గదిలో బెల్ మోగుతున్నది సంధ్యను వదిలి శ్రీకాంత్ గది దగ్గరకొచ్చాడు మెట్ల కింద మంగి నిలబడి వుంది

అయ్యగారూ! తలుపులేసుకోండి – మా మామకి బాగా జొరంగా వుంది నే పోతాను – అంది బయంగా

అన్నం తిన్నావా!

తల అడ్డంగా తిప్పింది మంగి

ఇంతలో సంధ్య కిందికి వచ్చింది

నాకు ఆకలిగా వుంది – పద – అన్నం తిని వెళ్ళువుగాని!

వద్దమ్మగారూ! ఇందాకే వచ్చి సెప్పి పోయినాడు – శానా ఆలీసమైపోయింది – నే పోతాను – మంగి బయలుదేరింది

సంధ్య బలవంతం చేసింది మంగిని పంపి తలుపులు వేసి పైకి వచ్చేసరికి శ్రీకాంత్ హాయిగా నిద్రపోతున్నాడు

సంధ్య పక్కనే వున్న సోఫాలో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నది పుస్తకం చదవాలనిపించలేదు లైటు తీసేసి చిన్న లైట్ వేసింది మంచం మీద పడుకున్నది నిద్ర రావటం లేదు బాల్కనీలోకి వెళ్ళింది అక్కడా బాగుండలేదు మళ్ళీ లోపలికొచ్చింది శ్రీకాంత్ మంచం పక్కగా నిలబడి అతని ముఖంలోకి చూస్తూ నిలబడింది చాలాసేపు అతను మంచి నిద్రలో వున్నాడేమో! సంధ్య తిరిగి వెళ్ళబోయింది

సంధ్యా! నిద్ర రావటం లేదా!

అడుగుతున్న శ్రీకాంత్‌ని చూస్తూ క్షణం నిలబడింది

ఉహూ! రావటం లేదు – ఎటైనా వెళ్ళాలని వుంది!

ఇప్పుడా!

మీకు కష్టం కాదనుకుంటే కాసేపు అట్లా కారులో బయటకెళ్ళి వద్దామా! ఎటో చూస్తూ అంది సంధ్య

ఏమనుకున్నాడో ఏమో శ్రీకాంత్ లేచి బయలుదేరాడు సంధ్య అతని వెనకాలే నడిచింది

రాత్రి పది గంటల సమయంలో కారులో అతని పక్కన చల్లగా ఆ ప్రయాణం ఎంతో ఉల్లాసంగా వుందామెకు

నన్ను మీరెలా కనుక్కున్నారు? హఠాత్తుగా అడిగింది సంధ్య కాస్సేపు మాట్లాడలేదతను తరువాత నెమ్మదిగా మొదలుపెట్టాడు

ఆ రోజు మీ అమ్మ పోయింది నువ్వు ఏడుస్తున్నావు! నన్ను అంత గాయపరచినందుకు మా అమ్మకు బాగా కోపం వచ్చి మీ వాళ్ళకు చూపించాలని లాక్కొచ్చింది కాని అప్పటి నీ పరిస్థితి చూసి నేనూ మా అమ్మా బాధపడ్డాం వెళ్ళిపోయాం ఆ గాయం నాకు సెప్టిక్ అయిందట బాగా జ్వరం వచ్చి చాలా రోజులు నేను మంచం మీదే వున్నానుట నేను కోలుకున్న తరువాత తెలిసింది నిన్ను మీ ఎన్ని తీసుకెళ్ళిపోయిందని అమ్మ ఎప్పుడూ అంటుండేది చంద్రబింబం లాంటి నా బిడ్డ ముఖం మీద గాయంచేసి మచ్చ చేసింది – పాడు పిల్ల – పాడు బుద్ధులు – అని నాకెందుకో బాదగా ఉండేది అమ్మ నిన్ను తిట్టినప్పుడల్లా నీ రూపం నాలో బలంగా నాటుకుపోతుండేది తలంటు పోసేటప్పుడు నూనె రాస్తూ నిన్ను గుర్తు చేసేది నా బుగ్గలు పట్టుకుని ముఖం పైకెత్తి పాపిడి దువ్వుతూ గుర్తు చేసేది ఆ రకంగా నిన్ను మర్చిపోకుండా ప్రతి రోజూ ఏదో వంకన అమ్మ నిన్ను నా గుండెల్లో బలంగా నింపింది వయసు పెరుగుతున్నకొద్దీ నీ రూపం నాలో పెరగసాగింది నాతోపాటు నీ ఊహను పెంచుకుంటూ ఆనందించటం అలవాటయింది సంధ్య సంధ్య అని మనసు పలవరించేది అమ్మ ఎన్నో సంబంధాలు చెప్పేది ఏ ఆడపిల్లనీ చూడాలనిపించేది కాదు నిన్నెట్లా చూడగలుగుతానని దిగులుగా వుండేది మీ అమ్మ పోయిన తరువాత కొద్ది రోజులకే మా తాతగారితో తగాదాపడి మా నాన్న మమ్మల్ని హైదరాబాదు తీసుకు వచ్చాడు మళ్ళీ మేము మా తాతగారి ఊరు వెళ్ళలేదు నాన్న చిన్న చిన్న వ్యాపారాలేవో పెట్టి క్షణం తీరికలేకుండా తిరిగి ఆరోగ్యం పాడుచేసుకున్నారు



రాగసంధ్య

నాన్న గుండె పోటుతో మరణించేనాటికి నాకు హైస్కూలు చదువు కూడా పూర్తికాలేదు అమ్మ పట్టుదగా నన్ను చదివించింది మదు నా క్లాస్‌మేట్ అరమరికలు లేకుండా ఎంతో హాయిగా వుండేది మా స్నేహం మధ్య మధ్య మదు చదువుకు డబ్బు లేక ఆగిపోతుండేది డబ్బు లేక కాదు వాళ్ళ పిన్నికి ఇష్టంలేక ఆ రకంగా నా చదువు ముందు పూర్తయింది చదువుకునే రోజుల్లోనే నేను నెమ్మదిగా వ్యాపార రహస్యాలన్నీ తెలుసుకున్నాను ఏ డబ్బు కోసం అగచాట్లపాలయ్యామో ఆ డబ్బు సంపాదించే మార్గం ఎంత తేలికో తెలుసుకున్నాను రాత్రింబగళ్ళు విశ్రాంతి లేకుండా కష్టపడ్డాను అమ్మ దీక్ష దానికి తోడయింది విజయపరంపరకి అమ్మా నేనూ ఉక్కిరిబిక్కిరి అయాం మదు స్నేహం మర్చిపోలేదు నా స్వంత తమ్ముడిలా బావించుకున్నాను మదు కూడా అంతే! ఒక రోజు వాళ్ళింటికెళ్ళాను ముందు గదిలో కూర్చున్నాను మదు ఎయటకు వెళ్ళాడనీ ఇప్పుడే వస్తాడనీ రమణి చెప్పింది – ఆగాను లోపల నుంచి మాటలు వినపడుతున్నయి వద్దనుకున్నా వినబడుతున్నయి

అమ్మాయి మీ దగ్గరకు రావటానికి సిగ్గుపడుతున్నది మీ పాపకి ట్యూషను కోసం చూస్తున్నారని తెలిసింది మీరు ఒప్పుకుంటే మా అమ్మాయి వస్తుంది మాకూ చాలా ఇబ్బందిగా వుంది డబ్బుకి!

బాగా చెప్పగలిగే వాళ్ళయితే ఎవరైతేనేం? రమ్మనండి – ఇంతకీ మీ అమ్మాయి ఏం చదివింది?

ఎస్సెల్సీ పాసయింది ప్రైవేటుగా బి ఏ కూడా అవుతుంది మీ పాపకి బాగానే చెప్పగలదు!

ఏ ఊరు మీది?

మాది గోపాలపేట మా పుట్టింటి వారిది రామనాధపురం!

అట్లాగా! మా వూరికి దగ్గరే! మీ అమ్మాయి పేరేమిటన్నారు? అప్పటికే నేను జాగ్రత్తగా వినసాగాను

అమ్మాయి పేరు సంధ్య! మీ ఇంటికి నాలుగిళ్ళవతలే మా ఇల్లు యింటి ముందు గన్నేరు చెట్టు కొళాయి వుంటయి –

ఆ పైన నేను వినలేను గబ గబా బయటకు వచ్చాను నాలుగంగలలో గన్నేరు చెట్టు యింటి ముందాగి తలుపు కొట్టాను రెండు మూడు క్షణాలకే తలుపు తెరుచుకుంది నువ్వు తలుపు తీశావు ఎవరు కావాలని అడిగావు – నేను చీకట్లో వుండటం మూలంగా నీకు కనపడి వుండను కాని నిన్ను చూసిన వెంటనే గుర్తుపట్టాను సంధ్య అంటే అంటూ ఆగిపోయిన నాతో-

నేనే సంధ్యను – ఎవరు మీరు? అన్నావు నేను గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయాను నేనని నీకు తెలియదు తరువాత నాకు తెలిసింది మదు నిన్ను ప్రేమిస్తున్నాడని – మీరిద్దరూ పెళ్ళి చేసుకోబోతున్నారని! నేనేం చెయ్యను? నిస్సహాయంగా వూరుకున్నాను మధుకేమని చెప్పగలను? ఆ రోజే చెప్పి వుంటే బాగుండేది వ్యాపారరీత్యా మధుని కలుసుకోలేక పోయాను నా అనాలోచిత వ్యవహారానికి శిక్షగా మీరు సన్నిహితులైనారు నాలో నేనే కుమిలిపోయాను హృదయపూర్వకంగా మీ ప్రేమను హర్షించలేక పోయాను! మీరు ఏకాంతంగా కలుసుకుంటే నాకు ఎన్నో వెర్రి ఆలోచనలు వచ్చేవి! అందుకే విధిగా మధుని ఒంటిపెట్టుకుని తిరిగాను నీకు కష్టం కలిగించాను నా స్వార్ధానికి నన్ను తిట్టుకునేవాడ్ని మళ్ళీ అట్లా వెంటపడకుండా మధు కోసం నిన్ను ఏ చెయ్యాలనుకునేవాడ్ని! సాయంత్రం కాగానే మంత్రం వేసి లాగినట్టు మీ దగ్గరకొచ్చేవాడిని ఇన్ని పనుల ఒత్తిడిలో నూ నీ జ్ఞాపకాలు నన్ను వదిలేవి కావు ప్రతి క్షణమూ నీ చుట్టూ నా మనసు పరిభ్రమిస్తుండేది! ఈ బలహీనతకు నేను సిగ్గుపడే వాడ్ని తాగాలనిపించేది తాగితే నిన్ను మర్చిపోయి మైకంలో పడిపోతానేమోననితాగేవాడ్ని కాదు రాత్రుళ్ళు నిద్రలేకుండా నిన్ను గురించి ఆలోచించడంతో నాకో ఆనందం తృప్తి లభించేవి తీరా మదు తన పెళ్ళి మాట



నెస్టమ్ బేబీ సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు సుమారు 4 నెలలవాడయేసరికి, కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయేటు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన- నెస్టమ్ బేబీ సిరియల్‌ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి చల్లార్చిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్‌తో వివిధ వంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-వీటిని నెస్టమ్‌తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో నిత్యం తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
Nestlé
Nestum
baby cereal
Rice
mix with milk
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016, న్యూ ఢిల్లీ-110008.
Nestlé

ధర్మపథం



విశ్వామిత్రుడంటే..

మన పురాణాలలో విశ్వామిత్ర మహర్షి పాత్ర చాలా ముఖ్యమైనది వసిష్ఠ విశ్వామిత్రులకు పరస్పర విరోదం చాలా గాధలనుబట్టి తెలుస్తున్నది హరిశ్చంద్రుని కథ వల్ల అతని క్రూరత్వం వెల్లడి అవుతున్నది ప్రతిజ్ఞ నెరవేర్చుకోడానికే అతడు కారిన్యం వహించి ఉన్న సంగతీ స్పష్టమే! దీనిని బట్టి అతడ్ని చెడ్డవాడుగా అనుకోవడం బావ్యం కాదు

విశ్వామిత్రుడు త్రిశంకునికి సశరీర స్వర్గాన్ని వాగ్దానం చేశాడు అతన్ని స్వర్గానికి పంపాడు దేవత లాతనిని అక్కడికి రానీయక పోగా ప్రత్యేకంగా అతనికై స్వర్గాన్ని సృజింప పూనినాడు తన యాగ రక్షణార్థం రామలక్ష్మణులను తీసుకుని వెళ్ళి అనేకములైన అస్త్రాలు ఉపదేశించాడు సీతారాముల వివాహానికి కారకు డయినాడు ఇట్టి ఉత్తమ కార్యాలకు కారణమైన విశ్వామిత్రుని పట్ల చెడ్డ అభిప్రాయం కలవాళ్ళు అతని పేరే అతని స్వబావానికి నిదర్శనం అంటారు విశ్వానికి అమిత్రుడు కావడం వల్ల విశ్వామిత్రుడనే పేరు కలిగినట్లు శబ్దార్థాన్ని వివరిస్తారు

ఈ విషయమై ఒక కథ చమత్కారమైనది ప్రసిద్ధంగా ఉంటున్నది

సంస్కృత శబ్దాల సాదుత్వా సాదుత్వాలను నిర్ణయించే వ్యాకరణాలు పూర్వం చాలా ఉండేవి కాని, ఇప్పుడు వాటిలో మిగిలి ఉన్నది పాణ పాణినీయ వ్యాకరణం ఒక్కటే! తక్కినవన్నీ అంతరించి పోయాయి దీనికి కారణం ఇలా చెప్పబడుతున్నది

తన్ను గురించి కొందరు చెడ్డగా అనుకుంటున్నట్లు విశ్వామిత్రుడికి తెలిసి ఒక వ్యాకర్త వద్దకు వెళ్ళి నా పేరును ఎలా సాదించావు? అని అడిగాడు విశ్వసా అమిత్ర అని స్పష్టంగానే ఉంది ఆ రెండూ కలిపితే విశ్వామిత్ర అయింది ,అన్నాడు విశ్వామిత్రుడికి కోపం వచ్చింది వ్యాకర గ్రందాలు వ్రాసిన అందరూ ఆ విదంగానే చెప్పారు ఒక్క పాణిని మాత్రం అలా చెప్పలేదు విశ్వ+ మిత్ర అంటే 'లోకానికి మిత్రుడు' అనే అర్థం చెప్పాడు మరి దీర్ఘం ఎలా వచ్చింది? అని ప్రశ్న వచ్చింది ఆ దీర్ఘం కోసం ప్రత్యేకంగా సూత్రం వ్రాశాను మిత్రే చార్షే అని ఋషిని చెప్పేటప్పుడు మిత్ర శబ్దానికి దీర్ఘం వస్తుందని ఆ సూత్రార్థం అని సమాధానం చెప్పాడు విశ్వామిత్రుడు సంతోషించి తక్కిన వ్యాకరణాలు నశించేటట్లు శాపం ఇచ్చాడు పాణిని వ్యాకరణం మాత్రం నిలిచింది మునుల శాపప్రబావం అట్టిది!

–బులుసు వేంకట రమణయ్యా

రాగసంధ్య

ఖాయంగా చెప్పిన తరువాత తట్టుకోలేక పోయాను తల్లడిల్లిపోయాను మధుని మింగెయ్యాలనిపించింది నన్ను నేను చంపుకుంటే బాగుండుననిపించింది ఏవీ చెయ్యలేకపోయాను!

ఏవీ చెయ్యలేక బాగా తాగారు తాగి మీ మనసులో మాటలన్నీ మధుకి చెప్పేశారు – నెమ్మదిగా అంది సంధ్య

సంధ్యా! ఆశ్చర్యంగా అన్నాడతను

అవును! నిజంగానే చెప్పారు ఆ రోజు రాత్రి బాగా తాగి చెప్పేసారట మీకు తెలియదు!

ఎంత పని జరిగింది? బాధగా అన్నాడు శ్రీకాంత్

చెప్పకపోతే ఎంత ఘోరం జరిగేది – జీవితాంతం ఒక సున్నిత హృదయాన్ని బాధపెట్టిన నేరానికి అతను కుమిలిపోయేవాడు!

సంధ్యా!

అవును! నేను మాత్రం! మధు చెప్పిందే నిజం మీరు నీడలా నన్ను వెన్నంటే వున్నారు నేను అహంకారంతో గుర్తించలేదు క్రమంగా తెలుసుకున్నాను – నా మనసులో ఏముందో – నేను ఆరాధిస్తున్నదెవర్నో – మధు నాకు తెలియజెప్పాడు! ఈ మార్పుకి కారణం మధు! మధు నా మనసుని తెరిచి చదివి వినిపించాడు! నెమ్మదిగా అంటున్నది సంధ్య

కారు ఇంటి ముందాగింది లోపలికి రాబోతూ ఆగి శ్రీకాంత్ చెయ్యి పట్టుకున్నది


ఆ రోజు నవ వధువులా మీ ఇంట్లో అడుగు పెట్టలేదు మీ సర్వనాశనం చూడాలని ద్వేషంతో అడుగుపెట్టాను ఈ రోజు హృదయపూర్వకంగా మీ అర్థాంగిగా ఈ ఇంట్లో అడుగుపెడుతున్నాను నన్ను క్షమించి ఆశీర్వదించండి! సంధ్య వంగి నమస్కరించబోయింది

శ్రీకాంత్ ఆమెను భుజం చుట్టూ చెయ్యి వేసి లోపలకు నడిపించుకుపోయాడు

అతనికీ సంతోషంలో భాష మర్చిపోయినట్టుగా వుంది ఆశించని స్వర్గం యిది! అనుకోకుండా తారలు భువికి దిగివచ్చినయి! నందనవన పారిజాతం పరిమళించింది వసంతంలో వికసించిన మల్లెపువ్వులా సంధ్య అతని హృదయంలో నవ్య పరిమళం నింపింది సంధ్య కళ్ళ ముందెన్నో సుందర దృశ్యాలు రమణీయంగా రూపొందుతున్నయి! శబ్దార్థములవలె చంద్రజ్యోత్స్నల వలె తమ దాంపత్యం నిత్య నూతనం కావాలి! సంధ్యను పదిలంగా అపురూపంగా దగ్గరకు తీసుకున్నాడు శ్రీకాంత్! లయబద్ధంగా కొట్టుకుంటున్న అతని గుండెలు సంధ్య చెవిలో ఎన్నో గుసగుసలు పలికినయి! సంధ్య మౌనంగా వింటున్నది అతని హృదయం ఆలపిస్తున్నది గాన మాదుర్యానికి కరగనిదేమున్నదీ సృష్టిలో! అట్లా వింటూ ఎన్ని యుగాలైనా గడపగలదు తను! అతని రాగాలన్నీ ఆమె కళ్ళ ముందు రూపు దిద్దుకుంటున్నయి! ఆమె వూహించిన ప్రతి రమణీయ దృశ్యానికీ రూపాన్నివ్వగల కళాస్వరూపుడతను!

(అయిపోయింది)

కోచింగ్ సెంటర్స్



ఇందులోకూడా పోటీ పెరిగిపోయింది వాళ్ళుమాత్రం ఏం చేస్తారూ
దిగ్విజయ కోచింగ్ సెంటర్ త్వరపడండి! ఇద్దరు చేరితే వారి తాలూకా ఒకరికి కోచింగ్ ఉచితం HURRY UP ప్రిన్సిపాల్
ఔను! ఆయన 'పాపులర్ కోచింగ్ సెంటర్' ప్రిన్సిపాలే ఆయన కూడా బ్యాంక్ టెస్టురాయటానికే వచ్చారు!
కాలేజి
బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్
మావాడికొచ్చిన మార్కులకి ఇంజనీరింగ్ కోర్సులో కోచింగ్ ఇవ్వం డిప్లొమా కోర్సులో ఇస్తాం!
కోచింగ్ సెంటర్
క్లాసురూమ్స్
మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బ్యాంకు కోచింగ్‌లు తీసుకుంటున్నారా ఇన్నిటికి ఒకేసారి ఎలా
పరీక్షకెడదామని కాదండీ బాబు! వచ్చే ఏడాది సొంతంగా కోచింగ్ సెంటర్ పెడదామని
ఇన్నాళ్ళూ కోచింగ్‌లు తీసుకోడం, టెస్టులు రాయడం. విసిగిపోయానోయ్!
ARUN
గోవింద్ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్
స్టూడెంట్లెవరూ చేరట్లేదోయ్! టీచరు పోస్టుల కోసం ప్రతిరోజూ చాలా అప్లికేషన్లు వస్తున్నాయ్!
త్వరపడండి! సీట్లు కొన్నే ఉన్నాయ్! కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్
-ఎమ్వీఆర్

అనసూయమ్మ మనసు అశాంతిగా ఉంది

పెద్ద కొడుకు సంసారం ఎలా ఉందోనన్న ఆందోళన, వాడి దగ్గరకు పోవాలనే ఆరాటం-ఆమె హృదయంలో!

అనసూయమ్మకు ఇద్దరు కొడుకులు

పెద్దవాడు రాజారావు - విజయనగరం దగ్గర రామాపురంలో ఎలిమెంటరీ స్కూల్ టీచర్ చిన్నవాడు రమణమూర్తి - మద్రాసులో డాక్టరు

రమణమూర్తి భార్య కూడా డాక్టరే! రాజారావు భార్య చదువులేని సామాన్యురాలు

రమణమూర్తికి ఇద్దరు మగ పిల్లలు కాన్వెంట్‌లో చదువు ఆ యూనిఫాం డ్రస్‌లో ముచ్చటగా ముత్యాల్లా మెరుస్తూ ఉంటారు - పిల్లలిద్దరూ

రాజారావుకి ఇద్దరు ఆడపిల్లలు ముగ్గురు మగపిల్లలు! అందరికీ పెద్దదైన కూతురు పెళ్ళికి ఎదిగి, గుండెలపై కుంపటైతే, రెండవవాడైన కొడుకు పోలియో వ్యాధిగ్రస్తుడై పనికిరానివాడయ్యాడు మిగతా ముగ్గురు పిల్లలు ఏదో చదువుకుంటున్నారు

చాలీ చాలని జీతం తప్పిస్తే, వేరే ఆస్తి అంటూ లేని రాజారావుకు - ఎన్నో అవసరాలు ఆపైన రోగాలు, రొష్టులూతో కూడుకున్న ఆ సంసారం - మోయలేని బరువు! ఎన్నోపూటలు అర్థాకలితోనే

మాతృహృదయం

రామకృష్ణజీ

గడిపేస్తుంటారు ఆ కుటుంబము రాజారావులోని 'మంచితనము ఆ ఊరివారినుండి సానుభూతిని, సహాయాన్ని పుట్టిస్తుంది ఆ ఆసరాతో గతుకుల దారిలో సంసార శకటాన్ని ఎలాగో లాగుతున్నాడు రాజారావు!

అనసూయమ్మకు బ్లడ్‌ప్రెషర్ షుగర్ వంటి జబ్బులు - వాటిని తట్టుకోలేని వయసు మళ్ళిన శరీరం! బ్లడ్‌ప్రెషర్ ఎక్కువై సరియైన వైద్యంలేక కోమా వచ్చేసింది ఆమెకు పెద్ద కొడుకు యింటిలో రామాపురంలో! ఎందరు చెప్పినా తమ్ముడికి ఉత్తరం వేయడానికి నిరాకరించాడు రాజారావు! అత్తగారి స్థితి రోజు రోజుకీ కృశించిపోవడము, చావు బ్రతుకుల్లో పడడం చూసి రాజారావు భార్య కూతురితో మరిదికి ఉత్తరం వ్రాయించింది!

ఉత్తరం చూసి, హుటా హుటిన రామాపురం వచ్చాడు రమణమూర్తి పద్నాలుగేళ్ళ తర్వాత అన్న ఇంటిలో అడుగు పెట్టాడు! కొడుగ్గా, డాక్టర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వహించాడు రమణమూర్తి ఇరవై రోజులకు అనసూయమ్మకు స్పృహ వచ్చింది ఆతర్వాత పది రోజులకు, వదిన ద్వారా అన్నను ఒప్పించి తల్లిని తీసుకుని మద్రాసు వచ్చేశాడు రమణమూర్తి

నెల రోజులు తన ఇంటిలో ఉన్నా, తమ్ముడితో మాట్లాడలేదు రాజారావు!

★ ★ ★ ★ ★

తండ్రి పోయినప్పటికి, రాజారావు రామాపురం ఎలిమెంటరీ స్కూల్లో టీచర్‌గా పని చేస్తున్నాడు రమణమూర్తి మెట్రిక్ చదువుతున్నాడు రామాపురం స్కూల్లోనే హెడ్‌మాష్టర్‌గా రిటైరైన తండ్రి, ఒక్క పూరి కొంపను తప్పిస్తే, మరే ఆస్తినీ కూడబెట్టలేదు మెట్రిక్ ఫస్ట్ డివిజన్‌లో పాసైన తమ్ముడిని, పెద్ద చదువులు చదివించాలని నిశ్చయించుకున్న రాజారావు, వాడిని కాలేజీలో జాయిన్ చేశాడు విజయనగరంలో కాని ఆ తర్వాత



తను పెళ్ళి చేసుకుని సంసారంలో పడ్డాక - తమ్ముడి కాలేజీ చదువు - స్కూల్ మాష్టర్ జీతంతో బరువనిపించింది! అప్పులు చేసి చదివిద్దామన్నా అప్పు లెవరిస్తారు? ఆలోచించాడు తన భార్యకు పెదనాన్నగారైన సూర్య నారాయణగారు స్థితిపరుడు పార్వతీపురంలో ఉంటున్నారు అతనికి అమ్మాయి ఉంది ఒక నిర్ణయానికి వచ్చిన రాజారావు పెద మామగారితో మాట్లాడాడు రమణమూర్తిని ఎంత ఖర్చయినా, ఏ చదువైనా సరే చదివించడానికి, వారి అమ్మాయి శారదను రమణమూర్తి చదువు పూర్తి కాగానే వివాహం చేసుకోవడానికి ఒప్పందం చేసుకున్నాడు రాజారావు పెద మామ గారితో! తత్ఫలితంగా - ఇంటర్మీడియేట్ డిస్టింక్షన్‌మార్కులతో పాసైన రమణమూర్తి - రాయవెల్లూర్ మెడికల్ కాలేజీలో ప్రవేశించాడు మూడేళ్ళ వరకు రమణమూర్తి సూర్యనారాయణ గారింటికి రాక పోకలుసాగించాడు శారద, రమణమూర్తిని కాబోయే భర్తగా ఊహించుకుంటూ ఎన్నెన్నో కలలు గనేది మెడిసిన్ నాలుగో సంవత్సరంలో ఉండగా, రమణమూర్తి ఇటు రామాపురంగాని, అటు పార్వతీపురంగాని రావడం మానేశాడు ఉత్తరాలకు జవాబు కూడా వ్రాయడం మానేశాడు అనుమానం వచ్చిన సూర్య నారాయణగారు రాయవెల్లూరు వెళ్ళారు రమణమూర్తిని కలసి, పెళ్ళి విషయం అడిగారు శారదను పెళ్ళి చేసుకోడానికి రమణమూర్తి నిరాకరించాడు 'నేను మీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేయలేదు నాతో నే చదువుతున్న ఒక అమ్మాయిని ప్రేమించాను పెళ్ళి చేసుకోబోతున్నాను' అని నిర్మొహ మాటంగా చెప్పేశాడు ఆ మాట విన్న రాజా రావు తమ్ముడి దగ్గరకు వెళ్ళాడు అదే మాటను అన్నకూ చెప్పాడు రమణమూర్తి నచ్చచెప్పడానికి ప్రయత్నించి రాజారావు భంగపడ్డాడు అవమానంతో, అణచుకోలేని కోపంతో తమ్ముడి చెంప 'ఛెళ్ళు' మనిపించి వచ్చేశాడు రాజారావు అన్నట్టుగానే, రెండు నెలల్లో రమణమూర్తి నుండి 'శుభలేఖ' వచ్చింది రాజారావుకి 'ఫలానా తేదీకి లలిత అనే అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నాను అనాటికి అంతా వచ్చి ఆశీర్వదించగలరని ఆశిస్తున్నాను' – అన్న సారాంశంతో ఒక ఉత్తరము జత చేసి ఉంది దానికి

ఆ 'శుభలేఖను' చించిపారేశాడు రాజారావు

తల్లి అన్న ఎవరూ లేకుండానే రమణమూర్తి పెళ్ళి జరిగింది

ఆ రోజు రాజారావు స్కూల్‌కి వెళ్ళలేదు భిమ్మని ఉండిపోయాడు ఇల్లు కదలకుండా తను ఎంతో ప్రేమగా చూసుకున్న, తనను ఎప్పుడూ గౌరవించిన తమ్ముడు యిలా మారిపోతాడని, తనను తీరని అవమానానికి గురిచేస్తాడని కలలో కూడా అనుకోలేదు రాజారావు దేవుడిలాంటి అన్నను తిరస్కరించి పెళ్ళి చేసుకుంటున్న చిన్న కొడుకు తలపు ఎన్నో అగ్ని పర్వతాలను ప్రేల్చింది అనసూయమ్మ గుండెల్లో ఆ యింటిలో, ఆ రోజు వంట వండినట్టుగానే ఉండి పోయింది అగ్నిలో ఆర్ఘ్యంగా– ఆ మూడో రోజున మరో దుర్వార్త ఎన్నో కలలు గన్న శారద అవమానం భరించలేక నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది రాజారావు దహించుకు పోయాడు ఆమె చావుకు తనే కారకుడన్న భావనతో క్రుంగిపోయాడు రమణమూర్తి పరోక్షంగా హంతకుడని దుర్మార్గుడని నిర్ణయించుకున్నాడు అంతే– తమ్ముడితో రాజారావు రక్తసంబంధం లేశ మాత్రంగానైనా మిగలకుండా పోయింది

ఆ తర్వాత రెండు మూడేళ్ళలో నాలుగైదు ఉత్తరాలు వచ్చాయి రమణమూర్తి నుండి, ఒక దానిలో తను మద్రాసులో ఉంటున్నానని, ప్రవేటు క్లినిక్ నడుపుతున్నానని, తన భార్య కూడా తనతో నే డాక్టర్‌గా పని చేస్తోందని, మరోదాంట్లో తనకు కొడుకు పుట్టాడని, నామకరణం ఫలానా రోజునని అందరూ రావలసిందని– వ్రాసేవాడు అన్నింటినీ చింపి పారేశాడు రాజారావు మరోసారి వెయ్యి రూపాయల మనియార్డర్ వచ్చింది రమణమూర్తి నుండి ఆర్థికంగా సహాయ పడాలనే కోరికతో ఆ డబ్బు పంపుతున్నానని, నిరాకరించవద్దని వ్రాశాడు కాని రాజారావు ఆ డబ్బును తిరస్కరించాడు అవసరమైతే అడుక్కునైనా బ్రతుకుతాముగాని, నీవంటి విశ్వాసఘాతకుని దుర్మార్గుని, హంతకుని సహాయాన్ని స్వీకరించను నీకు తల్లి, అన్న, వదిన ఎవరూ లేరు యిక్కడ మా దృష్టిలో నీవేనాడో చచ్చిపోయావు ఇంకెప్పుడూ డబ్బు పంపకు ఉత్తరాలు వ్రాయకు' అని వ్రాసేశాడు సమాధానంగా రాజారావు


ఆ తర్వాత ఎన్నో సంవత్సరాలు దొర్లిపోయాయి

★ ★ ★ ★

రమణమూర్తి పెళ్ళి జరిగిన పన్నెండేళ్ళ తర్వాత ఆ చిన్న కొడుకు ఇంటిలో అడుగు పెట్టింది అనసూయమ్మ! కొడుకుతో సమానంగా డాక్టర్ పని చేస్తున్న చిన్న కోడలు లలితను, ముత్యాల్లాంటి మనమలు శ్యామ్ రవిలను బంగళావంటి అందమైన ఇంటిని ఆ ఇంటికి నిండుతనాన్ని మరింత అందాన్ని కలుగజేస్తున్న కారు, టి వి, ఫోను ఎయిర్ కూలర్లు సోఫాలు మొదలగు ఆధునిక హంగులను చూసింది ఆమె చిన్న కొడుకు ఉన్నతమైన స్థితిని చూసి ఆనందించిన అనసూయమ్మకు అది కళ్యాణ కాలమే నిలిచింది రామాపురంలోని పెద్ద కొడుకు ఆ పూరి కొంప ఆ పిల్లలు ఆ యాతిబాధలు మనసులో మెదిలి హృదయం మూలిగింది వీనిని చూసి ఆనందించాలో, వారిని తలచి దఃఖించాలో అర్థం కాని ఆమె నిర్లిప్తంగా ఉండిపోయింది

★ ★ ★ ★

అనసూయమ్మకు ప్రత్యేకమైన గది అందులో ఎండాకాలం వేడి తెలియనివ్వని ఎయిర్‌కూలర్ చక్కని మంచం, మెత్తని పరుపు ఆమె గురించి టేబిల్‌పై ఎన్నో మందులు, టాబ్లెట్స్ కాప్స్యూల్స్, లిక్విడ్స్, టానిక్స్ ఏపిల్స్, బత్తాయిలు, ద్రాక్షలు గ్లూకోజ్ వగైరాలు ఆమె అవసరాలను అన్ని వేళలా చూడటానికి ఓ పనిపిల్ల ప్రతి దినం ఉదయం లలితవచ్చి ఆరోగ్య పరీక్ష చేస్తుంది అత్తగారిని కావలసిన సూచనలు ఇస్తుంది అత్తగారికి పనిపిల్లకు కూడా ఉదయం ఫలహారం మధ్యాహ్న భోజనం ఏర్పాటులు స్వయంగా చూసి, మందులు ఇంజక్షన్‌లు అవసరమైతేనే యిచ్చి పనిపిల్లకు మరి కొన్ని సూచనలలు యిచ్చి పదకొండు



గంటలకు క్లినిక్‌కి వెళ్తుంది లలిత ఎంతో భక్తి, గౌరవ మిళితమై ఉంటుంది ఆమె ప్రవర్తన అనసూయమ్మయెడ ఉదయాన్నే ఆరు ఏడు గంటలకు వెళ్ళిపోయే రమణమూర్తి మద్యాహ్నము ఇంటికి వచ్చి తల్లిని పలకరించి పరామర్శించిన తర్వాత, భోజనంచేసి మళ్ళీ వెళ్ళిపోతాడు తిరిగి సాయంత్రం వస్తాడు ఒక్కో రోజు తనకు ఇష్టం లేకపోయినా బలవంతంగా కార్లో ఎక్కించి బీచ్‌కని, పార్క్‌కని, మ్యూజియమ్‌కని ఇలా ఎక్కడెక్కడో త్రిప్పుకుని వస్తాడు తల్లిని ఆమెను ఇంటిలో విడిచి, తిరిగి క్లినిక్‌కి వెళ్తాడు లిలిత ఏడింటికి వస్తుంది ఆ తర్వాత రమణమూర్తి పదింటికి వస్తాడు ఇదో దినచర్య క్రమం

అనసూయమ్మ ఆరోగ్యం బాగుంది శరీరం హాయిగా ఉన్నట్లనిపిస్తోంది ఆమెకు కోడలి భక్తి ప్రపత్తులు కొడుకు అభిమానం ఆమెకు ఎంతో సంతోషాన్నిచ్చినా– హృదయాన్ని తాకే మమత, అనురాగం లోపించినట్లుగా భావన ఆమెకు రాజారావు మాటలోని మమకారం పెద్దకోడలి సపర్యలోని అభిమానం– అదో అనుభూతి

పది గంటలకు స్కూలుకు పోతూ 'టాటా నానమ్మా' అని చెయ్యూపుతూ టాక్సీ ఎక్కే మనమలు వాడిపోయిన ముఖాలతో సాయంత్రం వచ్చి పక్కలో చేరి పోతే– ఎంతో ముద్దనిపిస్తుంది అనసూయమ్మకు కాని కొడుకు పిల్లలు జ్ఞాపకం వచ్చి వారికీ వీరికీ మద్యనున్న అంతరాన్ని తలుచుకుని ఆమె మనసు అదోలా అయిపోతుంది ఏదో కలగరాని బాధ కలుగుతుంది అదో అశాంతి ఆమెకు

'నానమ్మా పెదనాన్న యింటిలో టి వి ఉందా?

'అక్కడ అక్కలు, అన్నయ్యలు, తమ్ముళ్ళు

మాతృ హృదయం

ఉన్నారా? వారెప్పుడూ రాలేదే నానమ్మా

'పెదనాన్నను మే మెప్పుడూ చూడలేదు నానమ్మా'

నువ్వు అక్కడికి మమ్మల్ని తీసుకెళతావా నాన్నమ్మా

వంటి ప్రశ్నలు ఊహ తెలియని మనమలు అడుగుతుంటే ఆమె హృదయం కెలుకుతున్నట్లనిపిస్తుంది

భగవంతుడా! నా కెందుకీ శిక్ష! నాకెందుకీ పక్షపాతం? అన్నదమ్ముల మద్య ఈ అగాధ మేమిటి? ఒకే కడుపున పుట్టిన ఇద్దరికీ రెండు విదాల జీవిత మేమిటి? ఒకడు అదృష్టవంతుడు, మరొకడు దురదృష్టవంతుడు ఎందుకవ్వాలి? పూర్వజన్మ పాప పుణ్యాల ఫలితమా? రాజారావు గత జన్మలో పాపాలు చేశాడా? న్యాయం నీతి, మానవతల స్వరూపమైన వాడు ఈ జన్మలోనే గాదు ఏ జన్మలోనూ 'చెడు చేయలేని ఉత్తముడే! మరెందుకీ జన్మలో వాడికీ దుర్భర జీవితం! ఇలా ఆమె మనసును వేదించే ఆలోచనలకు అంతు ఉండదు భగవంతుడు న్యాయమైన వాడు కాదని ఆమెకు అనిపిస్తుంది!

* * * *

మద్రాసువచ్చి రెండు నెలలు గడిచి పోయాయి రామాపురం నుండి ఉత్తరాలు లేవు వాడు వ్రాయడు అక్కడ ఎలా ఉన్నారో తెలియదు అనసూయమ్మకు పెద్ద కొడుకు దగ్గరకు వెళ్ళిపోవాలనే ఆరాటం పెరిగి పోతోంది ఇక్కడ ఈ భోగాన్ని అనుభవించలేదు తను!

సాయంత్రం కొడుకు ఇంటికి రాగానే రమణా నేను రామాపురం వెళ్ళిపోతాను అన్నది అనసూయమ్మ

రమణమూర్తి ఆశ్చర్యంగా చూశాడు

అమ్మా ఏమయింది నీకు? ఇక్కడ ఏమైనా లోపాలు జరిగాయా!

అదేంకాదు రమణా నాకు వెళ్ళి పోవాలని ఉంది

ఎందుకు నీ ఆరోగ్యము ఇపుడిప్పుడే సర్దుకుంటోంది నీకు అక్కడ వైద్య సహాయంలేదు తిరిగి పూర్వ స్థితి వచ్చేస్తుంది అయినా ఇక్కడి నుండి నిన్నెవరు తీసుకెళ్తారు రామాపురం? నువ్వు మూర్ఖంగా పట్టు పట్టకు నువ్విక్కడే ఉంటావు

ఖచ్చితంగా చెప్పేసి, తల్లి సమాధానాన్ని కూడా వినకుండా వెళ్ళిపోయాడు రమణమూర్తి

అనసూయమ్మ నిట్టూర్చింది ఆమె నిర్ణయాన్ని మాత్రం మార్చుకోలేదు

* * * *

ఆదివారం మధ్యాహ్న సమయం రమణమూర్తి లలిత క్లినిక్‌కి వెళ్ళి పోయారు శలవు రోజులయినందున శ్రీను రవి ఇంటిలోనే కేరమ్స్ ఆడుకుంటున్నారు అనసూయమ్మ ఓ నిశ్చయానికి వచ్చింది

బాబూ శ్రీనూ పిలిచింది మనవడుని

ఏం నాన్నమ్మా అంటూ వచ్చాడు శ్రీను

నీ దగ్గర డబ్బులున్నాయిగదూ

ఓ న్నాయి అన్నాడు శ్రీను

ఆమెకు తెలుసు – ప్రతి రోజూ 'సేవింగ్స్ బ్యాంక్ పెట్టిలో' వేసుకుందుకి పిల్లలిద్దరికీ డబ్బు ఇస్తాడు రమణమూర్తి

నాకు ఇస్తావా బాబూ?

ఓ అంటూ 'బాక్సు తెచ్చి, తాళం విప్పి డబ్బంతా మంచంమీద వేశాడు

అనసూయమ్మ తీసి లెక్క పెట్టింది – ఒకట్లూ రెళ్ళూ, ఐదులూ – మొత్తం నూట అరవై ఉన్నాయి!

నాకు నూరు రూపాయలు చాలు మిగతా డబ్బు పెట్టిలో వేసేస్తాను నువ్వు దాచుకో అంటూ నూరు రూపాయిలు తీసుకొని మిగతా అరవై 'బాక్స్'లో వేసేసి , వాడిచేతిలో పెట్టింది

ఎందుకు నానమ్మా నీకు డబ్బులు? అమాయకంగా అడిగాడు రవి

ఊరు వెళ్తాను మీ పెదనాన్న దగ్గరకు

మళ్ళీ వస్తావా నానమ్మా? శ్రీను, రవిలు ఒకేసారి అడిగారు ఒకవైపు నాన్నమ్మ వెళ్ళిపోతుందనే నిరుత్సాహంతో!

వస్తాను బాబూ ఎప్పుడో ఏమో రుద్ధకంఠంతో అన్నది అనసూయమ్మ, కళ్ళల్లో నీళ్ళు తిరగ్గా

ఇద్దరు మనవలను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంది

పెట్టె సర్దుకుంది పనిపిల్ల బజారుకు వెళ్ళింది · అదీ మంచికే అనుకుంది అనసూయమ్మ

మనవలు వెంటరాగా రోడ్డుమీద పోతున్న టాక్సీని పిలిచి, రైల్వే స్టేషన్ వెళ్లాలి'లని చెప్పి.



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఛాయా చిత్రాల పోటీ!

(ఫొటోగ్రఫీ పోటీ)

మొత్తం బహుమతులు రు. 3000

మొదటి బహుమతి రు. 1000


రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

ఒక్కొక్కటి రు. 250 చొప్పున మూడు ప్రత్యేక బహుమతులు

ముగింపు తేది : 15-6-85

నిబంధనలు



కె కె–తుని

★ మా చెల్లెలుకి చాలా దురలవాట్లు ఉన్నాయి బియ్యం తింటుంది సుద్దముక్కలు, వక్కపొడి ఎక్కువగా తింటుంది ఎంత మానుకోమని చెప్పినా వినదు మానేస్తున్నానని 3 రోజులు తినదు మళ్ళీ మొదలు

● దీనిని పైకా అని అంటారు మానసిక వ్యథ, ఇనుప ధాతువు లోపం మొదలయినవన్నీ దీనికి కారణాలవుతాయని అభిప్రాయం ఇదమిత్థంగా దీనికి కారణాలు తెలియవు సైకియాట్రిస్టుల సలహా కొంతవరకూ లాభదాయకం

పి కె–న్యూఢిల్లీ

★ మా అబ్బాయి వయస్సు 19 సం లు ఇంజనీరింగ్ చదువుతున్నాడు రెండు సం లుగా నాలుక మీద పగుళ్ళు ఏర్పడుతున్నాయి బి కాంప్లెక్సు తీసుకుంటే తగ్గుతున్నట్లుంటుంది మానేస్తే మళ్ళీ వస్తుంది మిగతా వారందరికీ రాని నోటిపూత వాడికే ఎందుకు రావాలి

● కొందరికి ఇలా జరగటం సహజం వారి శరీరంలో బి కాంప్లెక్స్ లోపం జీర్ణానికి సంబంధించిన మార్పులు సరిగా జరుగకపోవటం దీనికి కారణం అని ఒక అభిప్రాయం మానసిక ఆందోళన కూడా ఒక కారణం అంటారు ఫలానా కారణం అని ఇంతవరకు కనుగొనబడలేదు

యస్ ఎల్ - బళ్లారి

★ నేను 7 నెలలక్రితం పెద్దమనిషి అయ్యాను కానీ యిప్పుడు 3 నెలలనించి బయటలేను కారణము ఏమిటి?

● బహిస్టు రావటం ప్రారంభమయిన మొదటి కొన్ని సం లు ఇలా జరగటం చాలా సహజం దీనికి మందులు అనవసరం హార్మోనులు ఒక నిలకడకి రాకపోవటమే ఇలా జరగటానికి కారణం

జి వి కె - కర్నూలు

★ నా వయస్సు 19 సంవత్సరములు నేను తలనొప్పికి- 0 25 పవరుగల కళ్ళ జోడు 1 సంవత్సరమునుండి వాడుతున్నాను కాని చదువునపుడు కళ్ళజోడు పెట్టుకున్న 5 నిముషములలోనే ఆపుకోలేనంతగా నిద్ర వచ్చుచున్నది కళ్ళజోడు లేకుండా చదివితే నిద్రరాదు కానీ తలనొప్పి వస్తుంది

● మీరు మీకు కళ్ళజోడు రాసిచ్చిన నేత్ర వైద్యులను సంప్రదించండి మీకు ఉన్నది సైకలజికల్ పీలింగ్ అనే నా అనుమానం

డి యస్ ఆర్ - జమదాళ

★ ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకొన్నవారికి సంతానము కావాలంటే అవకాశమున్నదా? అలాంటి సదుపాయం ఎక్కడఉంది? దానివలన హానికరమా?

● రీకెనలైజేషన్ ఆపరేషన్ ద్వారా శిశువులను మరలా కనే అవకాశం ఉంటుంది పెద్ద మెడికల్ కాలేజీ ఆస్పత్రులలో సర్జన్లు ఈ ఆపరేషన్ చేసే వీలు ఉంటుంది దానివల్ల ఏమాత్రమూ హానిలేదు

ఆర్ కె యస్ ఎ - అనకాపల్లి

★ నా వయసు 26 సంవత్సరములు 13 సంవత్సరములనుండి చుట్టలు కాల్చుట అలవాటు దానివలన ముఖము పీక్కుపోయి, చప్పి దవడలుగా తయారైనది బుగ్గలు రావలెనన్న బీరు త్రాగుటవలన ఉపయోగమున్నదా?

● ఒకదానివల్ల ఒక అవలక్షణం ఏర్పడితే మరొకదానివల్ల మరో అవలక్షణం ఎందుకు ఏర్పడదు బీరుకీ, బుగ్గలకీ సంబంధం ఏమిటి? □

ఎక్కికూర్చుంది

మనవలకు చేతు లూపుతుండగానే టాక్సీ కదిలింది!

★ ★ ★ ★

ఆరుగంటలకు ఇంటికి వచ్చిన రమణమూర్తికి తల్లి కన్పించలేదు

బాబుగారూ నేను బజారు వెళ్లితి అమ్మగారు టేషన్‌కి వెళ్లినారని శ్రీనుబాబు చెప్పినాడు అని చెప్పింది పనిపిల్ల బెదురుతూ

నానమ్మ ఊరికెళ్లింది డాడీ నేనే డబ్బులు ఇచ్చాను టాక్సీలో వెళ్లిపోయింది అని చేతులూపుతూ అమాయకంగా చెప్పాడు శ్రీను

వెంటనే వెనకిల తిరిగి కారు స్టార్ట్ చేశాడు రమణమూర్తి

★ ★ ★ ★

మద్రాస్ – బొకారో ఎక్స్‌ప్రెస్ నిలబడి వుంది ప్లాట్‌ఫాంమీద రమణమూర్తి ఒక్కోపెట్టి వెదుకుతూ వెళ్తున్నాడు

ఓ బోగీలో విండో ప్రక్క సీట్లో కూర్చుని ఉన్న తల్లి కన్పించింది

అమ్మా ఆతృతగా పిలిచాడు రమణమూర్తి

మాతృహృదయం

కొడుకుని చూసి కలవర పడలేదు అనసూయమ్మ!

ఏమిటమ్మా ఈ పని? నువ్వు ఒక్కదానివే ఎలా వెళ్ళగలవు అంతదూరం? ఇంతగా తెగించి ఎందుకు వెళ్లిపోతున్నావు? అన్నయ్య దగ్గర నీకేం సదుపాయం జరుగుతుంది? వాడితో పాటుగా నీవూ కష్టపడాలి అమ్మా బండిదిగు ఇంటికిపోదాం

గార్డు విజిల్ వేశాడు

అనసూయమ్మ దిగే ప్రయత్నం చేయలేదు గాఢంగా నిట్టూర్చింది!

రమణా తగినభార్య, చక్కని పిల్లలు అందమైన ఇల్లు కావలసినవన్నీ ఉన్న అదృష్టవంతుడివి నువ్వు నీవూ కోడలు కూడా ఇన్నాళ్లూ నన్నెంతో ప్రేమగా చూశారు ఎంతకాలమైనా మీరలానే చూడగలరని తెలుసు మీ ఇంటిలో నాకు సుఖానికి లోటులేదు కాని రమణా ఆ సుఖాన్నే నేను భరించలేకపోతున్నాను అది నా దురదృష్టము అక్కడ నీ అన్న చాలీచాలని జీతంతో, రోగాలు రొష్టుల పిల్లలతో ఎన్నో సమస్యలు యీతి బాధలతో ఆనందానికి దూరమైన సంసారాన్ని లాక్కొస్తున్నాడు వాడి కష్టాలు ఎవరు చూస్తారు? వాడు వాడి భార్య పిల్లలు అక్కడ తినీతినక గడుపుతుంటే, నేనిక్కడ ఏపిల్ పళ్లు తినలేనురా! ఇక్కడ నీ దగ్గర సుఖంగా గడపడంకంటె అక్కడ వాడితో బాధల్ని పంచుకుని బ్రతకటమే నాకు శాంతినిస్తుంది అక్కడే నాకు మనశ్శాంతి లభిస్తుంది అందుకే వెళ్లిపోతున్నాను నీవు బాధపడకు కోడలితో చెప్పు

గార్డు పచ్చదీపం ఊపుతున్నాడు ఎక్స్‌ప్రెస్ నెమ్మదిగా కదలి సాగుతోంది

తల్లి చేతిమీద చేయివేసి, ముందుకు నడుస్తున్నాడు రమణమూర్తి అతని మనసు శూన్యమైపోయింది

చేయి తీసుకుని కొంగుతో కళ్ళు తుడుచుకుంది అనసూయమ్మ ట్రైన్ వేగాన్ని పుంజుకుంది

రమణమూర్తి నిల్చుండి పోయాడు – కళ్లల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

చేయి ఊపుతున్న తల్లి మసక మసగ్గాకన్పిస్తోంది రమణమూర్తికి! □

హైదరాబాదు నోట్‌బుక్

నిఘంటు నిర్మాణ సమస్యలపై చర్చాగోష్ఠి :-

భాషప్రవాహిని, ఎప్పటికప్పుడు పెరుగుతూ ఉంటుంది కాలదేశ వర్తమానాలను బట్టి ఎన్నిటినో తనలో చేర్చుకుంటూంటుంది విజ్ఞానం విస్తరించిన కొద్దీ కొత్త పదాలు, పదబంధాలు భాషలో చేరుతాయి వాటిని లిపిబద్ధం చేయకపోతే తర్వాతి తరాలవారికి ప్రాధేయంగా వుండకపోవడమే కాక, లుప్తమై పోతాయి వాటి పరిరక్షణ ప్రయత్నాలలో ఒకటి నిఘంటు నిర్మాణం ప్రపంచ భాషలకన్నిటికీ అత్యాధునిక నిఘంటువులున్నాయి గాని తెలుగుకు లేవు ఉన్నవన్నీ చాల వరకు సాహిత్య నిఘంటువులే ఇటీవల కొన్ని పదకోశాలు, వృత్తిపదకోశాలు వెలువడ్డాయి ఈ పరిస్థితిలో తెలుగు అకాడెమీవారు 'శబ్దసాగరం' అనే సమగ్ర నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు దాని నిర్మాణంలో ఏర్పడుతున్న సమస్యలను చర్చించడానికి ఏప్రిల్ 27, 28 తేదీలలో తెలుగు అకాడెమీ గోష్ఠి హాలులో చర్చాగోష్ఠి జరిగింది నిఘంటు నిర్మాణంలో సిద్ధహస్తులైన హిందీ కన్నడ మలయాళ విద్వాంసులు ఈ గోష్ఠి సమావేశాలకు అధ్యక్షత వహించి అమూల్యమైన సూచనలు చేశారు 27 వ తేదీన జరిగిన ప్రారంభ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ వి పి రామారావు (ఐ ఎ ఎస్) అధ్యక్షత వహించారు తెలుగు అకాడెమీ డైరెక్టర్ శ్రీ టి వెంకారెడ్డి స్వాగతం చెప్పారు అకాడెమీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ ఆహూతులను పరిచయం చేశారు జ్ఞానపీఠ బహుమతి గ్రహీత డాక్టర్ కోట శివరామ కారంత్ అకాడెమీ ప్రచురించిన నాలుగు గ్రంథాలను ఆవిష్కరించారు మొదటిది వాణిజ్య పదకోశం దీనిని డాక్టర్ జి చెన్నకేశవరెడ్డి సంకలనం చేశారు రెండవది మాండలిక పదకోశం దీనిని డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు సిద్ధపరిచారు మూడవది ఆధునికాంధ్ర వచన రచనలో శైలీరీతులు (ఆంగ్లం) దీనిని శ్రీ పి శివానందశర్మ రచించారు నాల్గవది ఆదిలాబాద్ మాండలికాలు దీనిని డాక్టర్ కె ఎల్ ఎన్ శర్మ సిద్ధపరచారు తర్వాత ముఖ్యాతిథి అకాడెమీ అధ్యక్షులు, విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు ధ్రువపత్రాలను పంచి పెట్టారు తర్వాత జరిగిన మొదటి సమావేశానికి డాక్టర్ శివరామ కారంత్ అధ్యక్షత వహించారు కారంత్ 1902 లో జన్మించారు 50 నవలలతో సహా 200 గ్రంథాలు రచించారు తాను వర్ణాంతర వివాహం చేసుకోడమే కాక, వందలకొలది వర్ణాంతర వివాహాలు చేయించారు బాల విజ్ఞాన సర్వస్వం కన్నడంలో రచించారు కారంత్ బాలభవన్ స్వయంగా నిర్మించారు కన్నడంలో సైన్స్ ఎన్‌సైక్లోపీడియా రచించారు జానపదకళలను ప్రోత్సహించారు ఈయన నవల 'కామన దూడి' ఉన్నవ వారి మాలపల్లి వంటిది కన్నడ కన్నడకోశం ప్రచురించారు వసంత అనే పత్రికకు సంపాదకులు జ్ఞానపీఠ బహుమతి, పద్మభూషణ బిరుదు పొందారు స్వీడిష్ అకాడెమీ ఉన్నత బిరుదుతో సన్మానించింది స్వాతంత్ర్యయోధుడు కన్నడ ప్రజలు ఈయనను 'తీర పరశురామ అని ప్రేమగా పిలుస్తారు పదప్రమాణీకరణం గురించి చర్చలు జరిగాయి రెండవ సమావేశానికి డాక్టర్ హరదేవ్ బహరీ అధ్యక్షత వహించారు బహరీ 1907 లో పంజాబ్‌లోని అటక్ జిల్లాలో జన్మించారు ప్రపంచమంతా పర్యటించారు ఐక్యరాజ్య సమితి భారతీయ భాషల సలహాదారు రష్యన్ హిందీ కోశం, జర్మన్ హిందీ కోశం, హిందీ జర్మన్ కోశం, న్యాయశాస్త్ర పదకోశం, సూర్‌శబ్దసాగర్, హిందీ ఇంగ్లీష్ కోశం, హిందీ మాండలికాలయిన భోజ్‌పురీ, అవధీ, చత్తీస్‌గఢీ కోశాలు సిద్ధపరచారు ఇంకా ఎన్నో విమర్శ గ్రంథాలు రచించారు ప్రస్తుతం అలహాబాదులో ఉంటున్నారు ఈ సమావేశంలో పరిభాషా నిర్వచనంపై చర్చ జరిగింది మూడవ సమావేశంలో చారిత్రక నిఘంటువులు–ప్రయోగకల్పన అనే విషయమై చర్చ జరిగింది దీనికి కన్నడ నిఘంటు ప్రధాన సంపాదకులు ప్రొఫెసర్ జి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు మైసూరు మహారాజా కళాశాల మాజీ ప్రిన్సిపాలు ఇంతవరకు కన్నడ నిఘంటువు ఆరు బృహత్సంపుటాలు ప్రచురించింది నిఘంటు నిర్మాణంలో గొప్ప అనుభవం కలవారు ఈ గోష్ఠిలో పాల్గొన్న ప్రముఖులలో మలయాళం లెక్సికన్ సంపాదకులు డాక్టర్ బి సి బాలకృష్ణన్ ఒకరు ఈయన భారత నిఘంటు నిర్మాణ సంఘం కార్యదర్శి ఈయన అపార కృషి వల్లనే మలయాళం లెక్సికన్ కొనసాగుతున్నది తెలుగు శబ్ద సాగరం సమగ్రంగా వుండాలని, తెలుగు పదాలను రోమన్ లిపిలోను ఇచ్చి ఆంగ్లార్థాలు తెలిపితే యావత్ప్రపంచానికి ప్రయోజనకరమవుతుందని శాసనాల పదాలు మాండలికాలు, వాటి ప్రయోగాలు ఆనుపూర్వీగా చేరాలని, ఈలోగా ప్రజాసామాన్యానికి, విద్యార్థులకు ఉపయోపడడానికి 50 వేల ఆరోపాలతో వేయి పుటలకు మించని కోశం సిద్ధపరచాలని, ప్రధాన శబ్దసాగరం ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ పద్ధతిలో వుండాలని ఈ గోష్ఠిలో తీర్మానించారు ఈ పెద్దల సూచనలతో శబ్దసాగరం ఆదర్శప్రాయ పదకోశంగా రూపొందగలదని ఆశిద్దాం



కాశీఖండ పుస్తక ప్రదానం :-

శ్రీ రేకా అంబయ్యశ్రేష్ఠి, ఆయన సతీమణి శ్రీమతి సునందమ్మ సిద్దిపేట వాస్తవ్యులయిన శ్రీమంతులు ప్రస్తుతం వానప్రస్థంగా వారణాసిలో నివసిస్తున్నారు స్కాందపురాణాంతర్గతమైన కాశీఖండాన్ని ప్రచురించి పండితులకు దానం చేస్తే మహాపుణ్యమని ఎవరో ఉపదేశించగా తెలుగు లిపిలో 500 పుటల రెండు సంపుటాలుగా ప్రచురించారు ఈ సంపుటాలను ఏప్రిల్ 30వ తేదీన శ్రీ అంబయ్యశ్రేష్ఠి దిల్‌సుఖ్‌నగర్‌లోని తమ అల్లుడు శ్రీ చీకోటి భిక్షపతి భవనంలో పండితులకు బహూకరించారు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రారంభంలో శ్రీ అంబయ్యశ్రేష్ఠి సదుద్దేశాన్ని వివరించారు మహావిద్వాంసులు శ్రీ ముదిగొండ వెంకటరామశాస్త్రి, మహా పౌరాణికులు శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులు కాశీఖండ ప్రాశస్త్యం గురించి వివరించారు ఆశీర్వాదానంతరం శ్రీ అంబయ్యశ్రేష్ఠి దంపతులు కృతజ్ఞత తెలిపారు

ఉపశ్రుతి :-

నిఘంటు నిర్మాణం చాల కష్టమైన పనండీ – అన్నారు నిఘంటు నిర్మాణ సమస్యాగోష్ఠిలో నాతో ఒకరు హత్యాది మహాపాతకం చేసిన వారికి ఉరిశిక్ష విధించవద్దు కట్టుబానిస వెట్టిచాకిరీ విధించవద్దు నిఘంటు నిర్మాణ కార్యక్రమంలో నియోగించు పొగరు అణుగుతుంది- అని లాటిన్ పదకోశ నిర్మాతలలో అతిప్రాచీనుడైన జె జె స్కాలిగర్ అన్నాడండీ – అని డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ సమాధానమిచ్చారు

—తిరుమల రామచంద్ర

బొంబాయి అడ్వర్‌టైజింగ్ క్లబ్ అధ్యక్షుడిగా హరి కె. మాధూర్

శ్రీ హరి కె మాధూర్ బొంబాయి అడ్వర్‌టైజింగ్ క్లబ్ అధ్యక్షుడిగా ఏప్రిల్ 9న జరిగిన ఒక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు గత రెండేళ్ళుగా ఈయన ఈ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు

శ్రీ పిరోజా బిలిమోరియా (బిజినెస్ ఇండియా), విజయ్‌రేఖి (హెర్‌బర్ట్ సన్స్ లి)లు ఉపాధక్షులుగా ఎన్నికైనారు

సంయుక్త కార్యదర్శులుగా కె ఎల్ బత్రా (ఏషియన్ పేయింట్స్ లి) రంజిత్ బత్రా (రతన్ బత్రా లి)లు గౌరవ కోశాధికారిగా రాజీ ఆనంద్ (ఫైజర్ లి) కమిటీ సభ్యులుగా సుశీల్ బెహల్ (గ్రీవ్స్ కాటన్ అండ్ కో లి) శామ్ బల్సారా (ముద్రా కమ్యూనికేషన్స్ ప్రై లి) దేవేంద్ర చోప్రా (ఈవ్స్ వీక్లీ) ఎ కె దాస్‌గుప్తా (క్రామ్‌టన్‌గ్రీవ్స్ లి), రాజేష్‌పంత్ (లింటాస్ ఇండియా లి), ఆరో సిన్హారాయ్ (కాంటూర్ ఎడ్వర్టైజింగ్ లి) ముకుల్ ఉపాధ్యాయ (బజాజ్ ఎలక్ట్రికల్స్ లి) జి ఆర్ వారియర్ (బెన్నెట్ కాలమెన్ అండ్ కో)లు ఎన్నికైనారు

"నూతలపాటి సాహితీ సత్కారం" అందుకొన్న సంధ్యా భీభత్సం

ఈ సంవత్సరం శ్రీ సౌబాగ్య రచన సంధ్యా బీబత్సం నూతంపాటి సాహితీ సత్కారం అందుకొన్నదని కార్యదర్శి ఎస్ ముని సుందరం తెలియజేస్తున్నారు న్యాయ నిర్ణేతలుగా డా జి బాల సుబ్రహ్మణ్యం డా బి భాస్కరచౌదరి డా కె ఎస్ రమణలు వ్యవహరించారు ఈ సంవత్సరం అవార్డు మొత్తం రు 1500లుగా పెంచబడింది ఈ అవార్డు మే 29వ తేదీన చిత్తూరులో జరిగే శ్రీ నూతలపాటి గంగాదరం పదో వర్ధంతి సభలో కవికి యివ్వబడుతుంది

అవీ ఇవీ అన్నీ

అస్సాంలో ఆంధ్రుల ఉగాది వేడుకలు

అస్సాంలో నాజిరా – శిబ్‌సాగర్ పట్టణాలలోని ప్రవాసాంధ్రులు శ్రీ క్రోధన నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యధికోత్సాహంతో జరుపుకున్నారు

వీరు ఈ సంవత్సరం వసంత గమనాన్నీ ఉగాదినీ మేళవించి వసంతోత్సవం రోజున మార్చినెల ఏడవ తేదీన సాహిత్య సమావేశం జరుపుతున్నారు

బ్లూ స్టార్ టి. వి.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలోని కొన్ని ఎన్నిక చేసిన దుకాణాలలో బ్లూ స్టార్ 20 అంగుళాల కలర్ టెలివిజన్ సెట్లు అమ్మకములు ప్రారంభమైనవి. నలుపు తెలుపు టి వి లు కూడా అమ్మకానికి త్వరలో విడుదల కాగలవని బొంబాయిలో ఆ కంపెనీ నిర్వాహకులు తెలియచేశారు.

మిగతా రాష్ట్రాలలో కూడా త్వరలోనే వీటని విడుదల చేస్తారు. బ్లూ స్టార్ వారు రిఫ్రిజిరేటర్లు, ఎర్ కండిషనర్లు, కుకింగ్ అప్లయన్సస్‌లో యిప్పటికే ప్రసిద్ధులు వి సి ఆర్ లు, స్టీరియో సిస్టమ్స్, టూ యిన్ వన్‌లు కూడా ఈ కంపెనీ త్వరలో విడుదల చేయనున్నది

ఉగాది రోజున – మార్చి 22న – స్థానిక ఓ ఎన్ జి సి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విడి విడిగా గాయనీ గాయకలు చక్కగా వినిపించిన పాటలే గాక ఆభాలగోపాలమూ పాల్గొన్న బృంద గానాలు నాలుగు శ్రోతల్ని బాగా ఆకర్షించాయి వీటిలో కొన్ని గేయాలు స్థానిక రచయితలవే కావడం ఒక విశేషం కుడి ఎడమైతే టేక్–5 అంశములు-ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తితే 'అసతోమా క్రొత్త ప్రయోగం – అందర్నీ ఆలోచింపజేసింది

చి నీలిమ కూచిపూడి నృత్యం ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసింది ఆఖర్న శ్రీ జంధ్యాల రచించిన నాటిక గుండెలు మార్చబడును జనరంజకంగా ప్రదర్శించబడింది

ఆనాటి ఈ కార్యక్రమాలకి శ్రీ యలమంచిలి సూర్య-నారాయణరావు (ఓ ఎన్ జి సి లో డిప్యూటీ జనరల్ మేనేజరు) ముఖ్య అతిదిగా విచ్చేయగా శ్రీమతి శాంతారావు వందన సమర్పణ చేశారు

డా. సుమనశ్రీకి "ఎక్స్‌రే" అవార్డు

అమలాపురం ఎక్స్‌రే పబ్లిషర్స్ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఎక్స్‌రే ఆదునిక సాహిత్య మాసపత్రిక నిర్వహిస్తున్న ఎక్స్‌రే అవార్డు 1984 సం కు హైదరాబాదుకు చెందిన డా సుమనశ్రీగారికి లబించింది వీరి అసలు పేరు చెళ్ళపిళ్ళ కామేశ్వరరావు 1947లో జననం చిన్నతనం నుండి నాన్నగారి ద్వారా కవిత్వంపై మిక్కిలి మక్కువ ఏడేళ్ళు ఆంధ్రా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజిలో ఉపాధ్యాయునిగా పని చేసారు 1976లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పట్టా అందుకున్నాక 1977 నుంచి బి హెచ్ ఇ ఎల్ రిసెర్చి డెవలప్‌మెంట్ విబాగంలో భూకంప సాంకేతిక శాస్త్రంలో కృషి చేస్తున్నారు వీరి మొదటి కవితా సంకలనం 1981లో రక్త నేత్రోదయం పేర విడుదల అయింది 1983లో రెప్పల మధ్య ఆకాశం అనే పేరుతో కవితా సంకలనం వెలువడింది □

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

–సంపాదకుడు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna, Phones P B X 61247, 61248 & 75667



ప్రపంచమంతటా 8 కోట్లకు పైగా టీ.వి. సెట్లు అమ్ముడుపోయాయి.

ఏ మహోన్నతమైన జర్మని దేశంనుండి గ్రండింగ్ టెక్నాలజీతో 8 కోట్ల టీ విలను ప్రపంచవ్యాప్తంగా అందించిందో అదే టెక్నాలజీ నుండి సింక్రోమా కలర్ టీ వి లభ్యమవుతుంది

ఎన్నుకోవడానికి ఎన్నో కలర్ టీ విలు ఉన్నాయి కాని ఉత్తమమైనదానిని ఎలా ఎన్నుకోవాలో ఎక్కువగా తెలియదు మరి ఎలా?

ఈ విషయంలో మమ్మల్ని సహాయ పడనివ్వండి

సింక్రోమా కలర్ టి వి ని పరిశీలించండి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జర్మనీ గ్రండింగ్ టెక్నాలజీపై ఆదారపడిందని తెలుసుకోండి

అంతేకాదు మీకు దగ్గర్లోని సింక్రోమా కలర్ టీ వి డీలర్‌ను కలవండి అన్ని విదాల ప్రశ్నించండి (అతను అన్నింటికి సంతోషంగా ఓపికగా సమాదానం చెబుతారు ఒకసారి టీ వి పెట్టి చూపించమని కూడా అడగండి

రంగులు ఎంత సహజంగా ఉన్నాయో చూడండి శబ్దం కూడా ఎంత స్పష్టంగా ఉంటుందో వినండి


టీ వి ఎంత అందంగా హుందాగా తీర్చిదిద్దబడిందో గమనించండి ఖచ్చితమైన ఎలక్ట్రానిక్ కంట్రోల్స్‌ను పరీక్షించడానికి కూడా ప్రయత్నించండి గ్యారంటీ విషయం కూడా ఆలోచించండి

అంతేకాదు మీ ఇంట్లో ఎలా పనిచేస్తుందో పరీక్షించే పరీక్షే అసలైన పరీక్ష అన్ని విధాల తృప్తి చెందడానికి డీలర్ మీకు సహాయపడతారు

సింక్లైరు వారు మీకు అత్యుత్తమమైన కలర్ టీ విని అందించడానికి దక్షులైన, నిపుణులైన ఇంజనీర్లు, సిద్ధహస్తులైన మేనేజర్లతో కృషి చేయుచున్నారు

అందమైన రంగుల దృశ్యాలు ఆకర్షించగలవు

మీరు కొనేముందు ఎందుకన్నది తెలుసుకోండి!
మీ టీ వినుండి సత్ఫలితాలను ఎలా పొందాలో తెలుసుకొనేందుకు ఉచిత పుస్తకం డీలర్ దగ్గర తీసుకోండి



Sinclaire TV

ADWAVE/H/2507



kiron/apco/85/g14